Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

సంపుటి : 01 సంచిక : 264 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ ఆదివారం19-10-2025 పేజీలు : 12 వెల : 2/-

## జగన్ కుట్రలను తిప్పికొట్టాలి

**పార్టీ నేతలకు సీఎం చంద్రబాబు పిలుపు**



అమరావతి కూటమి ప్రభుత్వంపై జగన్ చేస్తున్న విష ప్రచారాన్ని పార్టీ శ్రేణులన్నీ కలిసికట్టుగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పిలుపునిచ్చారు. మంత్రులు స్పందిస్తున్నారు కదా అని పార్టీ నేతలు మిన్నకుండిపోతే సరిపోదని, ప్రతీ ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. శనివారం అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ ముఖ్య నేతలతో ఆయన సమావేశమై పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై జగన్ చేస్తున్న అసత్య ఆరోపణలను ఎప్పటికప్పుడు ఖండించాలని చంద్రబాబు సూచించారు. "ప్రభుత్వంపై జరుగుతున్న కుట్రలను ఎదుర్కోవడంలో మంత్రులతో పాటు పార్టీ నేతలు కూడా సమాంతరంగా పనిచేయాలి. జగన్ చేస్తున్న అబద్ధాలను మీడియా ముఖంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది" అని

## ఈసారి ధాన్యం కొనుగోలు పండుగలా జరగాలి



**రైతులకు ఎలాంటి కష్టం రాకూడదన్న మంత్రి నాదెండ్ల**

అమరావతి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ ఏడాది ధాన్యం కొనుగోలు కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. విజయవాడలోని హెూటల్ వివాంతలో నేడు మంత్రి నాదెండ్ల అధ్యక్షతన అధికారులకు రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ జరిగింది. ఈ వర్క్‌షాప్‌ను ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్, సివిల్ సప్లై డిపార్ట్ మెంట్ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ, గత ఏడాది ధాన్యం కొనుగోలు సమయంలో క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను

మిగతా 2లో

# సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దు

**- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్**
**-సీఎస్, సీఎంవో కార్యదర్శులతో ముఖ్యమంత్రి సమావేశం**
**-కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై అసంతృప్తి**
**-రెండేళ్లు అయినా కొంత మంది తీరులో మార్పులేదని స్పష్టం**



హైదరాబాద్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలువురు ఐఏఎస్ అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోవాలని అధికారులకు క్లాస్ పీకారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల అమలులో అన్ని శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలు, సెక్రటరీలు, డిపార్ట్‌మెంట్ హెడ్‌లు (హెచ్‌ఓడిలు) తమ నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సున్నితంగా హెచ్చరించారు. సీఎస్ రామకృష్ణారావు, సీఎంవో కార్యదర్శులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

**అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావద్దు**

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా కొందరు అధికారులు పని తీరులో మార్పు రాలేదని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ అధికారి అయినా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వం సహించేది లేదు అని హెచ్చరించారు. అధికారుల అలసత్వం విడనాడి, ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ లక్ష్యాలు, లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నతాధికారులు విధులు నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అధికారులు సొంతంగా



## పాకిస్థాన్ భూభాగమంతా మా రేంజ్‌లోనే ఉంది

**-రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ వార్నింగ్**

న్యూఢిల్లీ భారత రక్షణ రంగం సరికొత్త మైలురాయిని చేరుకుంది. అత్యంత శక్తివంతమైన బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్షిపణి వ్యవస్థ తొలి బ్యాచ్‌ను ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో విజయవంతంగా ఉత్పత్తి చేశారు. వాటిని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భారత సైన్యానికి అప్పగించారు. ఈ సందర్భంగా సైన్యం పరాక్రమం, సంసిద్ధతను ప్రశంసిస్తూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పొరుగుదేశం పాకిస్థాన్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ క్షిపణి రేంజ్‌లోనే ఉందని రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమేనన్న కేంద్ర మంత్రి ప్రత్యర్థులు ఇకపై బ్రహ్మోస్ నుంచి తప్పించుకోలేరని అన్నారు. బ్రహ్మోస్ క్షిపణుల ప్రాముఖ్యతను వివరిస్తూ "ఇది కేవలం ఒక క్షిపణి మాత్రమే కాదు, భారతదేశ సామర్థ్యానికి ప్రతీక. వేగం, కచ్చితత్వం, శక్తి అనే మూడు లక్షణాలతో బ్రహ్మోస్ ప్రపంచంలోనే అత్యుత్తమ క్షిపణుల్లో ఒకటిగా నిలిచింది. బ్రహ్మోస్ మన సైన్యం, నౌకాదళం, వైమానిక దళాలకు వెన్నెముకగా మారింది." అని కొనియాడారు. 'ఆపరేషన్ సిందూర్' భారతదేశ సామర్థ్యానికి నిదర్శనంగా నిలిచిందన్న కేంద్ర మంత్రి.. భారత్‌కు గెలుపు అలవాటుగా మారిందన్నారు. సిందూర్ సమయంలో బ్రహ్మోస్ కేవలం ఒక వ్యవస్థగానే కాకుండా మన దేశ భద్రతకు రుజువుగా నిలిచిందని వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్ కేవలం ట్రైలర్ మాత్రమేనని ఆ ట్రైలర్ చూసే పాకిస్థాన్‌కు భారత శక్తి

మిగతా 2లో



## తెలంగాణ బంద్ సక్సెస్

**-బీసీల జంగ్ సైరన్ దద్దరిల్లిందిగా**

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి దానికి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ 'బంద్ ఫర్ జస్టిస్' పేరిట బీసీ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఇచ్చిన పిలుపు మేరకు ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. ఉదయం నుంచే మంత్రులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, వామపక్షాలు సహా పలు రాజకీయపార్టీల నేతలు రోడ్లపైకి వచ్చి

మిగతా 2లో

## తల్లిదండ్రులను పట్టించుకోకపోతే ఉద్యోగుల వేతనంలో కోత



**-శిల్ప కళావేదికలో జరిగిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి వ్యాఖ్య**
**-తల్లిదండ్రులను పట్టించుకోకపోతే 15 శాతం వరకు కోత విధిస్తామని వెల్లడి**
**-తల్లిదండ్రులు, పుట్టి పెరిగిన ఊరును అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత అన్న సీఎం**



## ప్రశాంత్ కిశోర్ పార్టీ గురించి ఎన్నికల తర్వాత మాట్లాడుకుందాం

**-ప్రతిపక్షాలకు ఓటమి భయం పట్టుకుందన్న అమిత్ షా**

## కష్టాల్లో పద్మశ్రీ మొగులయ్య

**-భరోసా ఇచ్చిన కేటీఆర్**



2లో

## ఆర్థిక వెసులుబాటు వస్తే పీఆర్సీ కూడా ఇస్తాం

**ఉద్యోగ సంఘాల నేతలతో సీఎం చంద్రబాబు**



2లో

## తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కొత్త టీచర్స్ ఫెడరేషన్ ఏర్పాటు

**-తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కొత్త టీచర్స్ ఫెడరేషన్ ఏర్పాటు**



సత్యమేవ జయతే



# సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దు

నిర్ణయాలు తీసుకుని ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావద్దని సీఎం రేవంత్ రెడ్డి క్లాస్ పీకారు.

**ముఖ్యమైన దస్త్రాలు ఆగిపోవడానికి వీల్లేదు**

రాష్ట్రాభివృద్ధితోపాటు రాష్ట్ర ప్రజలందరి సంక్షేమం కోసం అధికారులు కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తేనే పనులు వేగవంతం అవుతాయని ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలి అని దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖల కార్యదర్శుల నుండి ఎప్పటికప్పుడు నివేదికలు తీసుకోవాలని పనుల పురోగతిని సమీక్షించాలని సీఎస్ రామకృష్ణారావును సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. కీలక దస్త్రాలు, పనులు ఎక్కడా ఆగిపోవడానికి వీల్లేదు అని చెప్పుకొచ్చారు. కేంద్రం నుంచి గ్రాంట్లు, నిధులు రాబట్టుకునే కార్యచరణను వెంటనే చేపట్టాలని సీఎం ఆదేశించారు. పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన అమలు చేయడంలో ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలను తన దృష్టికి తీసుకురావాలని సీఎంఓ అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

**పెండింగ్ బకాయిలపై ఫోకస్ పెట్టండి**

మరోవైపు కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పెండింగ్ నిధులపైనా సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న కేంద్ర గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజిత పథకాల కింద వచ్చే నిధులను తక్షణమే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని అన్ని శాఖల కార్యదర్శులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇప్పటికే రాష్ట్ర వాటా చెల్లించి పెండింగ్‌లో ఉన్న కేంద్ర నిధుల విడుదల కోసం ఎదురుచూస్తున్న పథకాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం సూచించారు. తమ పరిధిలోని శాఖలపై ప్రతివారం తనకు నివేదికలు అందజేయాలని ప్రగతిని సమీక్షిస్తానని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సీఎంఓ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# తెలంగాణ బంద్ సక్సెస్

నిరసనలు, ధర్నాలు, మానవహారాలు చేపట్టారు.

**డిపోలకే పరిమితం అయిన ఆర్టీసీ బస్సులు**

రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ డిపోల వద్ద బస్సులను అడ్డుకున్నారు. దీంతో హైదరాబాద్ తో పాటు పలు జిల్లాల్లో ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. రవాణా సౌకర్యం లేక ప్రయాణికులు, ఉద్యోగులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితిని ఆసరాగా తీసుకుని పలు ప్రాంతాల్లో క్యాబ్లు, ప్రైవేటు రవాణా వాహనాల డ్రైవర్లు ప్రయాణికుల నుంచి అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని పలువురు వాపోతున్నారు.

**బీసీ బంద్ లో అన్ని జిల్లాలలో ధర్నాలు, రాస్తారోకోలు**

బంద్ కు మద్దతుగా వ్యాపార, వాణిజ్య సంస్థలు మూతపడగా, విద్యా సంస్థల యాజమాన్యాలు సెలవులు ప్రకటించాయి. అత్యవసర సేవలకు మాత్రం బంద్ నుంచి మినహాయింపు ఇచ్చారు. ఆసిఫాబాద్, సిద్దిపేట, మహబూబాబాద్, కామారెడ్డి, జగిత్యాల, నల్లగొండ, కొత్తగూడెం, సిరిసిల్ల, నిర్మల్, మెదక్,నాగర్ కర్నూల్, వరంగల్ , హన్మకొండ తదితర జిల్లాల కేంద్రాల్లో బీసీ సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నేతలు రోడ్లపైకి వచ్చి ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు.

**తెలంగాణా బంద్ లో పాల్గొన్న కాంగ్రెస్ మంత్రులు**

బీసీ జేఏసీ నాయకులు హైకోర్టు స్టే ఆర్డర్ ను నిరసిస్తూ తమ పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ మంత్రులు సైతం బంద్ లో పాల్గొన్నారు. మంత్రులు కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ తదితరులు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిన దేనిని డిమాండ్ చేశారు బిజెపి, బి ఆర్ ఎస్ తోడు దొంగలని బీసీ ద్రోహులని మండిపడ్డారు.

**బీసీలకు రావాల్సిన న్యాయమైన వాటా ఇవ్వాల్సిందే**

రాష్ట్ర గవర్నర్ ఒక్క సంతకం పెట్టి బిసి బిల్లుకు ఆ సమస్య వచ్చేది కాదని ఈరోజు స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేవని, బిజెపి డ్రామా వల్లనే, బీసీల ఆశలన్నీ అడియాసలయ్యాయి అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు రావలసిన న్యాయమైన వాటా ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు.

**బంద్ లో పాల్గొన్న కవిత**

మరోవైపు కేసీఆర్ తనయ కవిత కూడా బంద్ లో పాల్గొన్నారు. ఖైరతాబాద్లో బంద్ లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పాల్గొన్నారు. ఖైరతాబాద్ చౌరస్తాలో నిర్వహించిన మానవహారం లో పాల్గొన్న కవిత బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు తమ ఆందోళన విరమించేది లేదన్నారు.

# ఈసారి ధాన్యం కొనుగోలు పండుగలా జరగాలి

ఈ ఏడాది ముందస్తు ప్రణాళికలతో పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యంగా గోనె సంచులు, లేబర్, ట్రాన్స్‌పోర్ట్ వంటి సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. గోనె సంచుల సరఫరాలో దళారులను అరికట్టడానికి జాయింట్ కలెక్టర్లు చొరవ తీసుకోవాలని, దీనికి సంబంధించి జిల్లా పోలీసు శాఖ నుంచి ప్రత్యేక విధివిధానాలు విడుదల చేస్తామని తెలిపారు.

పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్‌కు వ్యతిరేకంగా రైస్ మిల్లర్లు ఇచ్చిన హామీని అమలు చేయాలని అధికారులకు మంత్రి నిర్దేశించారు. ఈ అంశాన్ని అగ్రిమెంట్లలో స్పష్టంగా పొందుపరచాలని ఆదేశించారు. ఎఫ్ సీఐకి 60 రోజుల్లో బియ్యం సరఫరా చేసే రైస్ మిల్లులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పర్యవేక్షిస్తామని, ప్రతి అంశం డాష్‌బోర్డులో అందుబాటులో ఉంటుందని చెప్పారు. పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన అధికారులు పిలుపునిచ్చారు. గత ఏడాది అకాల వర్షాల కారణంగా 30,000 టార్పాలను పంపిణీ చేసినట్లు గుర్తు చేస్తూ, ఈసారి కూడా అవసరాన్ని బట్టి ముందస్తుగా టార్పాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వంలో రైతులు ధాన్యం విక్రయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఫార్మర్ ఫ్రెండ్లీ విధానాల ద్వారా రైతులకు స్వేచ్ఛను కల్పించిందని అన్నారు. రైతులు తమకు నచ్చిన మిల్లుకు, నచ్చిన సమయంలో ధాన్యం విక్రయించుకునే అవకాశం కల్పించామని చెప్పారు.

రైతులు సులభంగా వాట్సాప్‌లో "హాయ్" అని సందేశం పంపడం ద్వారా ధాన్యం విక్రయ ప్రక్రియలో చేరే సౌకర్యాన్ని కల్పించామని, విక్రయించిన 24 నుంచి 48 గంటలలోపే రైతు ఖాతాల్లో నగదు జమ చేసిన విషయాలను గుర్తు చేశారు. ఈ వర్క్‌షాప్‌లో పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్, సివిల్ సప్లై కార్పొరేషన్ వీసీ %౦% ఎండీ ఢిల్లీ రావు, వ్యవసాయ శాఖ ఎండి మంజీర్ జిలాని, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ఆర్. గోవిందరావు, ఎఫ్ సీఐ జీఎం విజయ్ కుమార్ యాదవ్, ఆర్టీజీఎస్ సీఈవో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 26 జిల్లాల జాయింట్ కలెక్టర్లు, సివిల్ సప్లై డీఎంలు, డీఎస్‌ఓలు,

# కష్టాల్లో పద్మశ్రీ మొగులయ్య

హైదరాబాద్ పద్మశ్రీ అవార్డు గ్రహీత, దర్శనం మొగులయ్యకు భారత్ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మొగులయ్య కేటీఆర్ నివాసంలో ఆయనను కలిసి తన సమస్యలు చెప్పుకున్నారు. మొగులయ్య ఆరోగ్యం, యోగక్షేమాల గురించి కేటీఆర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా మొగులయ్య తన కంటిచూపు మందగించిందని, చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన కేటీఆర్, మొగులయ్యకు హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్‌లో పూర్తి చికిత్సను అందించే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం తనకు హయత్ నగర్ మండలంలో కేటాయించిన 600 గజాల స్థలం విషయంలో కొంతమంది వ్యక్తుల నుండి ఎదురవుతున్న ఇబ్బందులు, కోర్టు కేసుల వివరాలను కేటీఆర్‌కు వివరించారు. గత ప్రభుత్వం కోట్లాది రూపాయల విలువైన భూమిని తనకు ఉచితంగా అందిస్తే దీన్ని కొంతమంది కబ్జాదారులు కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని మొగులయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తాను కట్టుకున్న గోడలను ఇంటిని కూడా కూలగొట్టారని, కోర్టు కేసులు వేసి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు గత ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని కాపాడాలని కేటీఆర్ కి విజ్ఞప్తి చేశారు. ఈ అంశంలో అనేక సార్లు కలెక్టర్ల దృష్టికి తీసుకువెళ్లిన తనకు పరిష్కారం దొరకలేదని, తనకు అండగా నిలవాలని కోరారు. దీనిపై తక్షణమే స్పందించిన కేటీఆర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఫోన్ చేసి మాట్లాడారు. మొగులయ్యకు గతంలో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం కేటాయించిన భూమి విషయంలో కొందరు వ్యక్తులు కోర్టుల్లో కేసులు వేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని కలెక్టర్‌కు తెలిపారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి, మొగులయ్యకు న్యాయం చేయాలని కోరారు. అలాగే, మొగులయ్య ఆ స్థలంలో కట్టుకున్న గదిని కూడా కొంతమంది కూల్చివేసిన పరిస్థితి ఉందని మొగులయ్య చెప్పారని పేర్కొన్నారు. మొగులయ్య భూమికి, ఆయన కుటుంబానికి తగిన రక్షణ కల్పించాలని కలెక్టర్‌కు కేటీఆర్ సూచించారు. అవసరమైతే, మొగులయ్యకు ఎదురవుతున్న న్యాయపరమైన కేసులను ఎదుర్కొనేందుకు కూడా సహాయం అందిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు.

ఒకప్పుడు లింగాల అడవుల్లో 12 మెట్ల కిన్నెర వాయించుకునే తనకు అప్పటి ముఖ్యమంత్రి కె.సి.ఆర్. ప్రేమతోనే గుర్తింపు దక్కిందని మొగులయ్య అన్నారు. కేసీఆర్ తనను గుర్తించి ఉగాది పురస్కారం ఇచ్చి గౌరవించడం వల్లనే తన కళ ప్రపంచం దృష్టికి చేరిందని, తదనంతరం పద్మశ్రీ అవార్డు కూడా దక్కిందని పేర్కొన్నారు. కేసీఆర్ తమ కుటుంబం కోసం చేసిన సహాయానికి, తమ కష్టాలన్నీ తీర్చినందుకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు.

## తల్లిదండ్రులను పట్టించుకోకపోతే

# ఉద్యోగుల వేతనంలో కోత

హైదరాబాద్ తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగుల వేతనంలో 10 నుంచి 15 శాతం కోత విధించి ఆ మొత్తాన్ని వారి తల్లిదండ్రుల ఖాతా జమ చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ శిల్ప కళావేదికలో జరిగిన కార్యక్రమంలో గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన 783 మంది అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తల్లిదండ్రులు, పుట్టి పెరిగిన ఊరును అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత అని అన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉంటారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే, ఉద్యోగుల జీతం వారి ఖాతాలో జమ అయిన వెంటనే, కొంత మొత్తాన్ని వారి తల్లిదండ్రుల ఖాతాలో వేసేలా చట్టం తీసుకువస్తామని ఆయన స్పష్టం చేశారు. శ్రీకాంతాచారి, వేణుగోపాల్ రెడ్డి, ఈషాన్ రెడ్డి, యాదయ్య లాంటి యువ విద్యార్థులు తమ ప్రాణాలను అర్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. వేలాదిమంది విద్యార్థులు విశ్వవిద్యాలయాల్లో ఉంటూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని చెప్పారు. కానీ నాటి రాజకీయ పార్టీల నాయకులు నీళ్లు, నిధులు, నియామకాలనే నినాదాన్ని, తెలంగాణ ప్రజల బలమైన ఆకాంక్షను ఆయుధంగా మార్చుకుని పదేళ్లు రాష్ట్రంలో అధికారాన్ని చెలాయించారని అన్నారు. నిరుద్యోగ సమస్యను పట్టించుకోలేదని ఆరోపించారు. గత పాలనలో వారి కుటుంబ సభ్యులు, బంధు వర్గాన్ని శ్రీమంతులుగా చేయడం కోసమే పదేళ్ల పరిపాలన సాగిందని అన్నారు. ప్రజల గురించి ఆలోచించి ఉంటే కాళేశ్వరం కూలేశ్వరం అయి ఉండేది కాదని అన్నారు. లక్ష కోట్ల రూపాయలతో కట్టిన ప్రాజెక్టు మూడేళ్లకే కూలిన ఘటన ప్రపంచంలో ఎక్కడా జరగలేదని అన్నారు. తన ఫామ్ హౌస్‌లో ఎకరా పంటపై రూ. 1 కోటి ఆదాయం వస్తుందని ఒక పెద్దాయన చెప్పారని అన్నారు. ఎకరాకు కోటి ఆదాయం వచ్చే విద్యను, యువత, ప్రజలకు ఎందుకు నేర్పించలేదని ప్రశ్నించారు

## పాకిస్థాన్ భూభాగమంతా మా రేంజ్‌లోనే ఉంది

సామర్థ్యాలు అర్థమయ్యాయని చెప్పుకొచ్చారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. ఈ నూతన ఇంటిగ్రేషన్, టెస్ట్ ఫెసిలిటీలో మిస్సైల్ కనెక్షన్, టెస్ట్, క్వాలిటీ కంట్రోల్‌లకు అవసరమైన అత్యాధునిక సౌకర్యాలు ఉన్నాయి. ఈ ఏడాది మే 11న ఈ యూనిట్‌ను ప్రారంభించారు. ఈ యూనిట్ నుంచి విజయవంతంగా క్షిపణులను ఉత్పత్తి చేయడం ద్వారా కీలక మైలురాయిని చేరుకుంది భారత్. ఇక్కడి బ్రహ్మోస్ బృందం ఒక నెలలోనే రెండు దేశాలతో రూ.4 వేల కోట్ల ఒప్పందాలు కుదుర్చుకుంది. రానున్న రోజుల్లో ఇతర దేశాల నుంచి నిపుణులు లక్నోకు తరలివస్తారని, అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఈ యూనిట్ టర్నోవర్ రూ.3 వేల కోట్లు అవుతుందని రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. ప్రతి ఏటా రూ.5 వేల కోట్ల మేర జీఎస్టీ వసూలు అవుతుందని తెలిపారు.

## జగన్ కుట్రలను తిప్పికొట్టాలి

ఆయన నేతలకు ఉద్బోధించారు.

ఇదే సమావేశంలో మాజీ మంత్రి జోగి రమేశ్ పై నమోదైన మద్యం కుంభకోణం కేసు ప్రస్తావనకు వచ్చింది. ఆయనను ఇంకా ఎందుకు అరెస్ట్ చేయలేదని కొందరు సీనియర్ నేతలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన చంద్రబాబు, మద్యం కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ కొనసాగుతోందని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టత ఇచ్చారు. దర్యాప్తులో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండదని ఆయన హామీ ఇచ్చినట్లు సమాచారం. మరోవైపు, విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు మార్గం సుగమం కావడంపై నేతలు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ఇంత పెద్ద ప్రాజెక్టును తీసుకువచ్చినందుకు వారు ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, వర్ల రామయ్య సహా పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంత్ కిశోర్ పార్టీ గురించి ఎన్నికల తర్వాత మాట్లాడుకుందాం

న్యూఢిల్లీ ప్రశాంత్ కిశోర్ స్థాపించిన జన్ సురాజ్ పార్టీ గురించి ఎన్నికల ఫలితాల అనంతరం మాట్లాడుకుందామని కేంద్ర మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓ వార్తా సంస్థతో ఆయన మాట్లాడుతూ, బీహార్‌లో ఎన్డీయే కూటమి మరోసారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు ఓటమి భయం పట్టుకుందని, వారి కూటమికి ఎవరు నాయకత్వం వహిస్తారో, ఎవరు ఎక్కడి నుంచి పోటీ చేస్తారో వారికే తెలియదని ఎద్దేవా చేశారు. మోదీ ప్రధానమంత్రి అయినప్పటి నుంచి బీహార్‌లో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కిడ్నాప్‌లు, కుల ఘర్షణలకు తెరపడిందని అమిత్ షా అన్నారు. గత పాలనలో బీహార్‌లో ఏమాత్రం అభివృద్ధి జరగలేదని, గత ఇరవై ఏళ్ల కాలంలో దానిని పూడ్చామని తెలిపారు. ఇప్పుడు బలమైన పునాదులపై నిర్మాణాలు చేపడతామని ఆయన అన్నారు. కొత్త ముసుగు ధరించి ఆటవిక రాజ్యాన్ని తిరిగి తీసుకురావాలని ఆశిస్తున్న వారిని ఓటర్లు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. బీహార్‌లో పరిశ్రమలకు సరిపడే భూములు లేకపోవచ్చని, కానీ నాణ్యమైన శ్రామిక శక్తి ఉందని అన్నారు. రాష్ట్రాన్ని ఏఐ హబ్‌గా మార్చాలనే ఆలోచనలో ఉన్నట్లు ఆయన వెల్లడించారు.

## ఆర్థిక వెసులుబాటు వస్తే పీఆర్సీ కూడా ఇస్తాం

అమరావతి "రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత క్లిష్టంగా ఉంది, గూడుపుఠాణీలకు తావులేదు. గత పాలకులు చేసిన అప్పులు, అనుత్పాదక వ్యయం రాష్ట్రాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి. ఈ పరిస్థితుల్లో రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెట్టేందుకు ఉద్యోగులు ప్రభుత్వంతో కలిసి రావాలి. ఆర్థిక వెసులుబాటు రాగానే తప్పకుండా పీఆర్సీ ఇస్తాం, దీనికి కొంత సమయం పడుతుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్యోగ సంఘాలను కోరారు. దీపావళి పండుగ సందర్భంగా ఉద్యోగులకు ఒక మంచి వార్త చెప్పాలనే ఉద్దేశంతోనే వారితో సమావేశమైనట్లు ఆయన తెలిపారు. శనివారం అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఏపీఎన్జీవో, ఏపీ జేఏసీ అమరావతి, సచివాలయ ఉద్యోగ సంఘం సహా పలు ఉపాధ్యాయ సంఘాల నేతలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ భేటీలో మంత్రులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం సీఎం చంద్రబాబు మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై పూర్తి స్పష్టత ఇచ్చారు.

రాష్ట్ర మొత్తం వ్యయంలో 91 శాతం, అంటే రూ.51,452 కోట్లు కేవలం ఉద్యోగుల జీతభత్యాలకే వెళ్తోందని సీఎం వివరించారు. "గత ఐదేళ్లలో పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ (38%), తమిళనాడు (42%), కర్ణాటక (39%) తమ వ్యయాన్ని తగ్గించుకుంటే, మన రాష్ట్రంలో మాత్రం భవిష్యత్ ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టి అప్పులు చేశారు. ఈ విధ్వంసాన్ని సరిదిద్దేందుకే ప్రజలు కూటమికి 94 శాతం స్ట్రైక్ రేట్‌తో అఖండ విజయాన్ని అందించారు," అని చంద్రబాబు అన్నారు. ఉద్యోగుల ప్రధాన డిమాండ్ అయిన సీపీఎస్ రద్దు అంశంపై కూడా ఆయన స్పందించారు. ఈ విషయంపై సుప్రీంకోర్టు తీర్పు ఉందని, దానిని పూర్తిగా అధ్యయనం చేసిన తర్వాతే ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే ఒక కేబినెట్ సబ్ కమిటీ ఉందని, ఎప్పటికప్పుడు సమస్యలను చర్చించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్రానికి ఉద్యోగులే ప్రధాన రథచక్రాలని, వారు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని సీఎం పేర్కొన్నారు. "ప్రభుత్వం పాలసీలను తీసుకొస్తుంది, కానీ వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సింది ఉద్యోగులే. సంపద సృష్టిస్తేనే సంక్షేమం సాధ్యమవుతుంది. గూగుల్ వంటి దిగ్గజ సంస్థ విశాఖకు రావడం సుపరిపాలన వల్లే సాధ్యమైంది. అందరం కలిసి 'ప్రభుత్వం మనది' అనే భావనతో పనిచేసి, రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధిలో నంబర్ వన్‌గా నిలుపుదాం" అని ఆయన పిలుపునిచ్చారు. ఆర్టీసీ, ఆప్కాస్ ఉద్యోగులను కూడా ప్రభుత్వ ఉద్యోగులుగానే చూస్తున్నామని, ఎవరినీ కించపరిచే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. ఉద్యోగులందరికీ ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కొత్త టీచర్స్ ఫెడరేషన్ ఏర్పాటు

హైదరాబాద్ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు. పీఆర్సీ అమలు, పెండింగ్ డీఏల చెల్లింపు నుంచి పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ వరకు పలు కీలక డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కొత్తగా ఆవిర్భవించిన 'తెలంగాణ జాగృతి టీచర్స్ ఫెడరేషన్' ప్రారంభోత్సవం ఈ వ్యాఖ్యలకు వేదికైంది. శనివారం బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో పలువురు ఉపాధ్యాయులతో కలిసి కవిత ఈ కొత్త ఫెడరేషన్ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు తక్షణమే పీఆర్సీని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టీచర్లకు ఇప్పటికీ హెల్త్ కార్డులు ఇవ్వకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లుగా రిటైర్డ్ ఉద్యోగులకు ప్రయోజనాలు అందకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు రెండు నెలలుగా జీతాలు నిలిచిపోయాయని, దీపావళి లోపు వాటిని చెల్లించాలని కవిత ప్రభుత్వాన్ని కోరారు. సమాన పనికి సమాన వేతనం సూత్రాన్ని పాటిస్తూ, కేజీబీవీ టీచర్ల జీతాలను పెంచాలని సూచించారు. అదేవిధంగా, గురుకుల టీచర్లపై హాస్టల్ డ్యూటీల భారం వేయకుండా, ప్రత్యేకంగా వార్డెన్లు, కేర్‌టేకర్లను నియమించాలని అన్నారు. న్యూ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని తిరిగి తీసుకురావాలని ఆమె డిమాండ్ చేశారు. ఒలింపిక్ పతకాల గురించి మాట్లాడే ముందు, పాఠశాలల్లో కనీసం పీఈటీ టీచర్లు లేరన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని కవిత చురక అంటించారు. పీఈటీలు లేకుండా క్రీడల్లో పతకాలు ఎలా సాధ్యమని ఆమె ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో టీచర్లు కీలక పాత్ర పోషించారని, కోటి బతుకమ్మ జాతరను విజయవంతం చేశారని గుర్తుచేశారు. తెలంగాణ భావజాల వ్యాప్తిలో ప్రొఫెసర్ జయశంకర్ అందరికీ గురువని, ఆయనే తనకు అత్యంత ఇష్టమైన ఉపాధ్యాయుడని పేర్కొన్నారు. పాత సంఘాలతో కలిసి టీజేటీఎఫ్ ఉపాధ్యాయుల హక్కుల కోసం పనిచేస్తుందని ఆమె స్పష్టం చేశారు.

## బీసీ రిజర్వేషన్ పేరిట కాంగ్రెస్, బిఆర్ఎస్ బీసీలను మోసం చేశాయి

### బీసీ ప్రధానిని చేసిన పార్టీ,బీసీ ముఖ్యమంత్రి అని ప్రకటించిన పార్టీ

### బీజేపీ:సిందోల్ దశరథ్





సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్ బీసీ రిజర్వేషన్ పేరుతో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు బీసీలను మోసం చేశాయని బీజేపీ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పత్రీ రామకృష్ణ బీజేపీ నారాయణఖేడ్ మండల అధ్యక్షులు సిందోల్ దశరథ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. బీసీల పార్టీ బీజేపీ అని దేశ చరిత్రలో మొట్టమొదటి సారి దేశ ప్రధానమంత్రిని చేసిన పార్టీ బీజేపీ అని కాంగ్రెస్, బిఆరెస్ కి బీసీల పై నిజమైన చిత్తశుద్ధి ఉంటే వెంటనే పది మంది మంత్రివర్గ స్థానాలను బీసీలకు కేటాయించాలని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సవాల్ చేశారు. "బీసీలకు న్యాయం చేయాలంటే మాటల్లో కాదు ఆచరణలో చూపించాలి" అని అన్నారు. టీఆర్ఎస్ పార్టీ కూడా బీసీలను ఆకర్షించే నినాదాలతో ముందుకు వచ్చినా. అధికారం లోకి వచ్చిన తర్వాత బీసీలకు తగిన గౌరవం ఇవ్వలేదని అన్నారు. "వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి బీసీ నేతకు ఇవ్వడం ద్వారా బీసీల పట్ల గౌరవాన్ని చాటుకోవాలి" అని ఆయన సూచించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ చేసిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపులో ఎందుకు సమన్యాయం చేయలేదని ఆయన ప్రశ్నించారు. 68 సీట్లు ఓసీలకు ఇచ్చి కేవలం 20 సీట్లు మాత్రమే బీసీలకు కేటాయించడం ఘోర అన్యాయమన్నారు. ఎస్సీ, ఎస్టీలకు వారి వాటా ప్రకారం 31 సీట్లు కేటాయించిన కాంగ్రెస్ పార్టీ, బీసీలకు మాత్రం రాజకీయ అవకాశాలు ఇవ్వడంలో విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీసీల
జనాభా 52 శాతం ఉన్నా, బీసీ ఎమ్మెల్యేల సంఖ్య కేవలం 19 శాతం మాత్రమే ఉండడం సిగ్గుచేటు" అన్నారు. కేసీఆర్ పాలనలో 27 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 18 శాతానికి తగ్గించడమే వెయ్యి సర్పంచ్ పదవులను తగ్గించడం ద్వారా బీసీల గొంతు కోశారని అన్నారు. ఇప్పుడు కవిత బీసీల కోసం ఉద్యమం చేయడం రాజకీయ నాటకమని విమర్శించారు. బీసీలకు నిజమైన న్యాయం చేయాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పది మంత్రి పదవులను బీసీలకు ఇవ్వాలని, లేకపోతే బీసీలను మోసం చేసిన పార్టీలుగా కాంగ్రెస్, టీఆర్ఎస్లను భావిస్తామని హెచ్చరించారు. "రాబోయే ఎన్నికల్లో బీసీలు బీజేపి కి ఓటు వేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని రామకృష్ణ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం జిల్లా కార్యదర్శి అరుణ్ రాజ్, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, జిల్లా నాయకుడు బాయిని శ్రీనివాస్,యువమోర్చ కన్వీనర్ పట్నం మాణిక్,ప్రధాన కార్యదర్శులు సచిన్, శ్రీనివాస్ రెడ్డి,వడ్ల సాయందర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు గౌడ దశరథ్, ఎస్టీ మోర్చా అధ్యక్షులు పవన్,అబ్బేందా సాయి,మోహన్, విష్ణు వర్ధన్ రెడ్డి, విజయ్,సూర్యకాంత పాటిల్,తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ప్రచారం ఖేడ్ బి.ఆర్.ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి







సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భాగంగా ఎర్రగడ డివిజన్ పరిధిలో స్థానిక నాయకులు సంజీవ్ నాయక్ గారు ఇంటికి వెళ్లి వారితో ఎన్నికల గురించి ప్రస్తావించి డివిజన్లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన డివిజన్ ఇంచార్జ్ గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ సర్పంచులు చన్ బసప్ప,ఇంకటేశం,రాజు నాయక్ మాజీ ఎంపీటీసీ భూపాల్ టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజాగౌడ్ నాయకులు మల్గొండ పవన్ పాటిల్, మచ్చేందర్, ప్రశాంత్ సాగర్, ప్రమోద్ గౌడ్ రవి పాటిల్, స్థానిక బూత్ కమిటీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లుకు నేటివ్ ఇండియన్స్ ఫోరమ్ మద్దతు

## - బీసీల హక్కుల పరిరక్షణలో చారిత్రాత్మక అడుగు



**సత్యమేవ జయతే - సంగారెడ్డి**

సంగారెడ్డి : తెలంగాణ రాష్ట్రంలో బీసీ కమిషన్ ఏర్పాటు చేసి, కుల లెక్కలు నిర్వహించి, 42% బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం బీసీల హక్కుల పరిరక్షణలో చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని నేటివ్ ఇండియన్స్ ఫోరమ్ జాతీయ అధ్యక్షుడు బీరయ్య యాదవ్ గారు పేర్కొన్నారు.- ఆయన మాట్లాడుతూ %"ఇప్పుడు ఈ బిల్లుకు ఆమోదం ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర బీజేపీ ప్రభుత్వంపై ఉంది. గవర్నర్ గారు, రాష్ట్రపతి గారు కూడా బీజేపీ నియమితులే కావడంతో ఈ బిల్లుకు ఆమోదం ఇవ్వడంలో ఎటువంటి అడ్డంకులు ఉండకూడదు.

బీజేపీకి నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే వెంటనే బిల్లును ఆమోదించి 9వ షెడ్యూల్లో చేర్చాలి," అని గట్టిగా అన్నారు."ఈడబ్లుఎస్ రిజర్వేషన్కి ఎటువంటి అభ్యంతరం లేకుండా ఆమోదించారు. అయితే బీసీ రిజర్వేషన్కి మాత్రం ఎందుకు అభ్యంతరం?" అని ప్రశ్నిస్తూ, "బీసీ ల హక్కులు ఎవరూ ఇచ్చే దానం కాదు ం ఇవి రాజ్యాంగబద్ధ హక్కులు," అని స్పష్టం చేశారు.

**- బీసీ బంద్ - ఆత్మగౌరవ పోరాటం: బత్తుల విక్రమ్**

- నేటివ్ ఇండియన్స్ ఫోరమ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బత్తుల విక్రమ్ గారు మాట్లాడుతూ "ఈ రోజు మనం ఇక్కడ చేరింది సాధారణ బంద్ కోసం కాదు - మన స్వాభిమానాన్ని, మన హక్కులను, మన సమానత్వాన్ని ప్రతిష్టించడానికి," అన్నారు."డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు రాజ్యాంగంలో స్పష్టంగా చెప్పారు - సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కలగకపోతే ప్రజాస్వామ్యం కేవలం ఒక ఆభాసమే అవుతుంది. ఆ దిశలో మన పోరాటం కొనసాగుతుంది," అని తెలిపారు."మన రైతు చెమట లేకుండా అన్నం రాదు, కూలీ చేతులు లేకుండా పరిశ్రమలు నిలబడవు, కళాకారుల శ్రమ లేకుండా సంస్కృతి నిలబడదు. అయినా సరైన రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వలేదు. ఇది చరిత్రాత్మక అన్యాయం," అని ఆయన పేర్కొన్నారు."ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని, బీసీ వర్గాలకు సమాన ప్రాతినిధ్యం ఇవ్వాలని, ఈ బంద్ బీసీ ల ఆత్మగౌరవ పోరాటానికి చరిత్రలో చిరస్థాయి గుర్తు కావాలని కోరుకుంటున్నాను," అన్నారు.

**బీసీ రిజర్వేషన్ రాజ్యాంగ హక్కు - రాజకీయ వరం కాదు: కృష్ణమూర్తి సిరిగిరి**

- బీసీ యువజన సంగాల తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి సిరిగిరి గారు మాట్లాడుతూ %- "బీసీ రిజర్వేషన్ రాజకీయ దయ కాదు - అది రాజ్యాంగ హక్కు," అని అన్నారు."డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్





గారు రూపొందించిన భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 15(4), 16(4), 340 ద్వారా వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక రక్షణ కల్పించారు. తెలంగాణలో ప్రవేశపెట్టిన 42% బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రజాస్వామ్యానికి శక్తివంతమైన సంకేతం," అని పేర్కొన్నారు.

- ఆయన వివరించారు:
- ఆర్టికల్ 15(4): సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక ప్రణాళికలు
- ఆర్టికల్ 16(4): ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ హక్కు
- ఆర్టికల్ 340: వెనుకబడిన వర్గాల కమిషన్ ఏర్పాటు

"కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లుకు ఆమోదం ఇవ్వడం ద్వారా బీసీ వర్గాలపై న్యాయం చేయాలి. ఇది రాజకీయ నిర్ణయం కాదు రాజ్యాంగ కర్తవ్యము," అని కృష్ణమూర్తి గారు స్పష్టం చేశారు.

"డాక్టర్ అంబేద్కర్ చూపిన దారిలో %-% సమానత్వమే మన మతం, న్యాయమే మన దేవుడు అని మనం కొనసాగాలి," అని అన్నారు.

**ప్రజా స్పందన -ఐక్యతే బలం**

తెలంగాణ వ్యాప్తంగా బీసీ వర్గాలు బంద్ కార్యక్రమంలో విస్తృతంగా పాల్గొని తమ ఐక్యతను చాటుకున్నాయి. పలు జిల్లాల్లో ర్యాలీలు, సమావేశాలు, బీసీ సంఘాల ధరణీలు ఉత్సాహంగా జరిగాయి."ఈ ఉద్యమం కేవలం రిజర్వేషన్ల కోసం కాదు ం ఇది బీసీల గౌరవం, వాటా, హక్కుల కోసం ఆత్మగౌరవ పోరాటం," అని నేటివ్ ఇండియన్స్ ఫోరమ్ నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో నేటివ్ ఇండియన్స్ ఫోరమ్ జాతీయ అధ్యక్షుడు బీరయ్య యాదవ్, బీసీ యువజన సంగాల తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి,నేటివ్ ఇండియన్స్ ఫోరమ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బత్తుల విక్రమ్. ఎన్ఐఇయు సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాహుల్ గారు, అంజాద్, గొల్ల శేకర్, అఖిల్, ఆయ బిసి సంగాల నేతలు మరియు రాజ్యకియ ప్రతినిధులు, కుల సంగాల నాయకులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా కేంద్రంలో బందులో పాల్గొన్న సీపీఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకురాలు వై గీత

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..బిసి రిజర్వేషన్ బిల్లు అమలు కొరకు రాజ్యాంగ సవరణ కై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కృషి చేయాలి.రాష్ట్ర గవర్నర్ కానీ అటు కేంద్ర ప్రభుత్వం కానీ పట్టించుకోకపోవడం వల్ల నోటికాడి ముద్దను లాగేసుకున్నట్లుగా బీసీ ప్రజానీకం పరిస్థితి ఉన్నది.జనాభాలో 60 శాతం ఉన్న బీసీలు వివిధ రాజకీయ పార్టీల జెండాలు మోసే కార్యకర్తలు గానే కొనసాగుతున్నారు కానీ రాజ్యాధికారం వైపు ప్రయాణించడం లేదు.రిజర్వేషన్ల అమలుతో నైనా బీసీలు అభివృద్ధి



చెందే అవకాశం ఉన్నప్పటికీ అధికారంలో ఉన్న పాలకవర్గ పార్టీలు అందుకు కృషి చేయడం లేదు.బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కై రాజ్యాంగ సవరణ చేసి తమ సామాజిక బాధ్యతను నిరూపించుకోవాలి.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధిస్తాం - ఎమ్మెల్యే.

### బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం చేపట్టిన బంద్‌కి మద్దతు తెలిపిన ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి





: సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా:పరిగి పట్టణంలో బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు డిమాండ్ చేస్తూ నిర్వహించిన బంద్‌కు మద్దతు తెలుపుతూ, ర్యాలీ,నిరసన కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే %డ% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..బీసీల హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, బీసీ వర్గాల సామాజిక న్యాయం కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వాలనే బీసీల న్యాయమైన డిమాండ్‌కి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది.బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

లి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించి తీరుతామన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అనేది రాహుల్ గాంధీ కల అని,రిజర్వేషన్లు సాధించేందుకు ఎంతటి పోరాటమైనా చేస్తామని అన్నారు.

లి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అలాగే దేశవ్యాప్తంగా ఉన్న ఎన్డీఏ కూటమికి చెందిన ఎంపీలు పాల్గొన్నారు.

లి రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర ద్వారా ప్రజలను నేరుగా కలుసుకొని వారి ఆర్థిక,సామాజిక పరిస్థితులను పరిశీలించారు.ఈ అనుభవాల ఆధారంగా బీసీలకు రాజకీయ, ఆర్థిక,విద్యాపరంగా రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు.అందుకు తెలంగాణ రాష్ట్రాన్ని రోల్ మోడల్గా చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

లి బిజెపి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుంటే, కేంద్రంలో మోడీని గద్దె దించి, రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రి చేసుకుని ఆ 42% రిజర్వేషన్లను అమలు చేయిస్తాం" అని పేర్కొన్నారు..

### చట్టపరంగా బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పించాలి

### లిబీసీ రిజర్వేషన్లు సాధించేంతవరకు ఎస్ఎఫ్ఐ పోరాటాలు నిర్వహిస్తుంది

**ఎస్ ఎఫ్ ఐ వికారాబాద్ జిల్లా కార్యదర్శి అక్బర్**





సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్‌బిసిలకు 42% రిజర్వేషన్ కల్పించాలని ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లాలోని , పాఠశాలలు కళాశాలలు బంద్ నిర్వహించి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది.జిల్లా కార్యదర్శి అక్బర్ మాట్లాడుతూ బీసీ ల 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసినా గవర్నర్ గారు ఇంతవరకు సంతకం చేయకుండా మరియు కేంద్ర ప్రభుత్వం బిజెపి విధానాలతో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అందకుండా ప్రజలను కేంద్ర ప్రభుత్వం బీసీలను బీజేపీ పార్టీ మభ్య పరుస్తోంది ఒక వైపు బీసీల కు 42 శాతం రిజర్వేషన్ లు కట్టుబడి ఉన్నామని చెబుతూ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తుంది , కాబట్టి కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీ లకు రాజ్యాంగ బద్ధంగా 42 శాతం రిజర్వేషన్ లను 9 షెడ్యూల్ లో చేర్చి బీసీ లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు , లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు తేజ నాయకులు జన్షెద్ రెహాన్, సిద్దు, శిర్యాజ్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు

# రిజర్వేషన్లు బీసీల హక్కు..! తాండూరులో వెలువెత్తిన నిరసనలు.

**42శాతం అమలు చేసి తీరాలి.**

**బంద్ లో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.**

**భారీగా తరలివచ్చిన రాజకీయ, కుల సంఘాల నాయకులు**

**బంద్ తో డీపోకే పరిమితమైన ఆర్టీసీ. బస్సులు..**

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.తాండూరు, : జనాభా ఆధారంగా రిజర్వేషన్లు పొందే హక్కు బీసీలకే ఉందని పలువురు రాజకీయ పార్టీ, సంఘాల, యూనియన్ల నాయకులు ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రంలో బీ సీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన బీసీ బంద్ తాండూరులో సంపూర్ణమైంది.




బీసీ జేఏసీ నాయకులు కందుకూరి రాజ్ కుమార్, ఈడిగి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన బీసీ బంద్ కు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎంతో పాటు పలు రాజకీయ పార్టీల అనుబంధ సంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. బీసీ సంఘంతో పాటు అన్నీ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు రోడ్డుపై బైటాయించి నిరసన వ్యక్తం చస్తారు. ర్యాలీ, నిరసన కార్యక్రమాలలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, పార్టీల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రిజర్వేషన్లు అమలు చేయాలంటూ అనుకూలంగా నినాదాలు చేశారు. పట్టణంలోని పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించి దుకాణాలను మూసివేయించారు. అనంతరం పట్టణంలోని భద్రేశ్వర చౌరస్తా వద్ద సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, బీజేపీ నాయకులు, సంఘాల నాయకులు మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనేది న్యాయమైన హక్కుగా అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఏ పార్టీకి ఆ పార్టీ వారు రిజర్వేషన్లకు మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. బీసీలు కూడా ఐక్యంగా ఉండి రిజర్వేషన్లను సాధించుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి ధారాసింగ్, డీసీసీబీ జిల్లా వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్లు రాజుగౌడ్, నాయకులు డా. సంపత్ కుమార్, బీసీ కమీషన్ మాజీ సభ్యులు నూలి శుభప్రద్ పటేల్, బీఆర్ఎస్ నాయకులు పట్లోళ్ల నర్సింలు, శ్రీనివా స్ చారి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్, నాగారం మల్లేశం. సుదర్శన్ గౌడ్, టీజేఎస్ ఇంచార్జ్ సోమ శేఖర్, మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు, మాజీ ఫ్లోర్



లీడర్ లింగదళి రవికుమార్, మాజీ కౌన్సిలర్లు పట్లోళ్ల నీరజాబాల్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు గాజుల మాధవి, నాయకులు బంటు మల్లప్ప, కావలి సంతోష్ కుమార్, వివిధ సంఘాల నాయకులు, బీసీ యువకులు తదితరులు పాల్గొన్నారు. ఈ బంద్ లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు..

**బంద్ సంపూర్ణం..**

బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ తాండూరులో సంపూర్ణమైంది. బంద్ సందర్భంగా తాండూరులోని ఆర్టీసీ బస్సులు డిపోకే పరిమితం అయ్యాయి. ప్రయాణికులు లేక ఆర్టీసీ బస్టాండ్ బోసి పోయింది. బస్సులు నడవకపోవడంతో పండగ కోసం గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. మరోవైపు బీసీ బంద్ సందర్భంగా పట్టణంలోని పలు వ్యాపార దుకాణాలు మూతపడ్డాయి. పలు పెట్రోల్ బంకులు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. వివిధ వ్యాపార దుకాణాలు తెరుచుకోలేదు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు జరగకుండా బంద్ ప్రశాంతంగా కొనసాగిది..

# రూ. 2వేల కోసం హత్య..!

**రూ. 2వేల కోసం హత్య..!**

**రెండేళ్ల తరువాత దొరికిన నిందితుడు**

**ఆధార్ లేదు, సెల్ ఫోన్ వాడడు.**

**చివరికి పోలీసుల స్కెచ్‌కు చిక్కిన హంతకుడు**

**వివరాలు వెల్లడించిన తాండూరు డీఎస్పీ..**

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా :తాండూరు, : అప్పుగా తీసుకున్న 2వేలు తిరిగి ఇచ్చేయని అడిగినందుకు వ్యక్తిని కత్తితో దాడి చేసి.. అతని మృతికి కారకుడు అయ్యాడు. దాడి తరువాత పారిపోయిన నిందితుడు రెండేళ్ల పాటు పోలీసులకు చిక్కలేదు. నిందితుడికి ఆధార్ కార్డు లేకపోవడం, సెల్ ఫోన్ వాడే అలవాటు లేకపోవడం అతన్ని పట్టుకునేందుకు పోలీసులు ఎంతో సహనంతో వేచి చూడాల్సి వచ్చింది.

చివరకు పోలీసుల వేసిన స్కెచ్‌లో చిక్కిపోయాడు. దీంతో రెండేళ్ల క్రితం జరిగిన హత్య కేసు మిస్టరీ వీడిపోయింది. శనివారం తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి రూరల్ సీఐ నగేష్, పెద్దేముల్ ఎస్ఐతో కలిసి కేసు వివరాలను వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా మద్నూర్ గ్రామానికి చెందిన బాలాజీ అనే వ్యక్తి రెండేళ్ల క్రితం వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండలం మన్‌సాన్ పల్లి సమీపంలోని ఓ వ్యవసాయ పొలంలో పనిచేసేందుకు



వచ్చాడు.

అప్పట్లో బాలాజీకి మన్‌సాన్‌పల్లికి చెందిన ముడావత్ రవితో స్నేహం ఏర్పడింది. రవి వద్ద బాలాజీ అప్పుడప్పుడు డబ్బులు అప్పుగా తీసుకునే వాడు. రవి ఇచ్చిన అప్పులు రూ. 2వేల 50ల వరకు అయ్యాయి. తీసుకున్న డబ్బులు ఇవ్వాలని రవి బాలాజీని కోరేవాడు. బాలాజీ ఇవ్వకుండా తప్పించుకునే వాడు. రవి సహనం కోల్పోయి గ్రామస్తుల ముందు బాలాజీ తిట్టేశాడు. దీంతో కక్ష్య పెంచుకున్న బాలాజీ 2023 ఆగస్టు 12వ తేదిన రవిపై కత్తితో దాడిచేశాడు. దాడిలో గాయపడిన రవిని కుటుంభీకులు హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అదెనెల 18వ తేదిన రవి చికిత్స పొందుతూ మృతి చెందాడు. అప్పటికే బాలాజీ పరారయ్యాడు.

ఎలా చిక్కాడంటే..?

మృతుడు రవి సోదరునికి ఫిర్యాదు మేరకు అప్పట్లో పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. అయితే నిందితుడు ఇక్కడి వాడు కాకపోవడంతో తప్పించుకుని తిరిగేవాడు. పోలీసులు నిందితుని స్వగ్రామంలో విచారించగా బాలాజీకి ఆధార్ కార్డు లేదని, బ్యాంకు ఖాతా లేదని, సెల్ ఫోన్ కూడా వాడడని గుర్తించారు.

దీంతో పోలీసులు కుటుంబ సభ్యుల మీద నిఘా ఉంచారు, కొన్నాళ్ల క్రితం తల్లి చనిపోయినా కూడా బాలాజీ గ్రామానికి రాలేదు. అతని భార్య, పిల్లలు కూడా వదిలేసి వెళ్లిపోయారు. దీంతో రెండేళ్లుగా పోలీసులు నిందితుడిపై నిఘా ఉంచారు. ఇటీవలే సంగారెడ్డిలో ఉన్న సోదరుని ఇంటికి బాలాజీ వచ్చినట్లు పోలీసులకు సమాచారం అందింది. శనివారం నిందితున్ని అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో నిందితుడు నేరం అంగీకరించారు. ఈ మేరకు అతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు, హత్యానేరం కింద కేసు నమోదు చేశారు. నిందితున్ని రిమాండుకు తరలిస్తున్నట్లు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి తెలిపారు. కేసు చేధించిన పోలీసు సిబ్బంది అంజద్, శివ, మున్నయ్యలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఎవరైనా.. పరిచయం లేని వ్యక్తులు తమ వద్ద పనిచేసేందుకు వస్తే వారి పూర్తి వివరాలను తీసుకుని పనిలో పెట్టుకోవాలని సూచించారు..

## వికారాబాద్ లో బీసి బంద్ విజయవంతం



వికారాబాద్ పట్టణంలో 42 శాతం రిజర్వేషన్ కు మద్దతుగా రాష్ట్ర బంద్ పిలుపుకు అన్ని వర్గాల ప్రజలు సంపూర్ణ మద్దతు ఇచ్చారు వ్యాపారులు స్వచ్ఛందగా దుకాణాలు మూసి వేయగా విద్యాసంస్థల ముందస్తుగానే సెలవు ప్రకటించారు శనివారం



ఉదయం నుంచి బస్సు డిపో వద్దకు చేరుకొని బిసి సంఘాల నాయకులు బస్సు స్టాండ్ తాళం వేశారు. బందుకు అన్ని పార్టీల నాయకులు ఆయా సంఘాలు నేతలు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు మాట్లాడుతూ బీసీ ఉద్యమం ప్రారంభం మాత్రమే

వారు అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల చూస్తుందని వారు డిమాండ్ చేశారు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ నాయకులు మరియు అన్ని కుల సంఘాల నాయకులు కలిసి బంద్ చేయడం జరిగింది. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.. మాజీ లైబ్రరీ చైర్మన్ జి లక్ష్మన్. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు యాదగిరి యాదవ్ శ్రీనివాస్ ముదిరాజ్ శివయ్య ఆనంద్ ఎం ఆర్ పి ఎస్ మల్లేష్ మారుతీ గోపాల్ రఘూపతి మాధవ రెడ్డి సంతోష్ తదితరులు పాల్గొన్నారు..వికారాబాద్ లో టైరు ఏ న్టీ ఆర్ చౌరస్తాలో టైర్ దహనం చేశారు. బీసీ ముదిరాజ్ నాయకులు కిరణ్ కుమార్ లాలయ్య. ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రభుత్వం కు వ్యతిరేకగా నినాదం చేశారు. వికారాబాద్ జిల్లా పోలీస్ లు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు..

సత్యమేవ జయతే


## నర్సాపూర్ పట్టణంలోని బీసీ బంద్‌కు పూర్తి మద్దతు






సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ %దీజ%లకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం ఈ రోజు బీసీ జేఏసీ ఇచ్చిన రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు నిరసనగా బి ఆర్ఎస్. ఈ రోజు మన నాయకులు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించి స్కూల్ బందు చేపించడం జరిగింది. అలాగే వ్యాపార సముదాయలు మరియు వైన్స్ షాపులు కళ్ళు దుకాణాలను బందుచేయించటం జరిగింది, చిన్న చిన్న వ్యాపారులు కూడా పెద్ద ఎత్తున నర్సాపూర్ నియోజకవర్గం ప్రజలు కూడా మద్దతు ప్రకటించడం జరిగింది అందుల భాగంగా జరిగింది ఈ కార్యక్రమంలో, నర్సాపూర్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్ గారు పట్టణ అధ్యక్షుడు పంబాల బిక్షపతి ,మండల పార్టీ అధ్యక్షులు భోగ శేఖర్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్ మాజీ జెడ్పిటిసి ,బాబియా నాయక్ నాయకులు సత్యం గౌడ్ రాకేష్ గౌడ్ రింగుల ప్రసాద్ బాల్రెడ్డి కుమ్మరి రమేష్ ,లక్ష్మణ్ యాదవ్ రాములు సైఫ్ అలీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున వివిధ మండల అధ్యక్షులు ఎంపీటీసీలు ,జడ్పిటిసిలు సర్పంచులు అశోక్ సురేష్ గౌడ్ వెంకటేష్ గౌడ్ సేనాపతి రవి పాల్గొన్నారు..

## బీసీ లకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా బీసీ సమాజాని మోసం చేస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వంపై తిరుగబలని కమ్యూనిస్టు సిపిఎం సిపిఐ. సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్...




సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 42శాతం ప్రకటిస్తూ అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి రాష్ట్ర గవర్నర్ లకు ఇచిన నేటికి అమలు చెయ్యకుండా దొంగ నాటకాలు ఆడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిల పక్షం నాయకులను చలో ఢిల్లీ తీసుకోవాలి కేంద్ర ప్రభుత్వం పై పోరాటాలకు సిద్ధం కావాలి. అన్ని పార్టీలు బీసీ బందు మద్దతు తెలుపుతున్నారు. మరి బీసీ లను మోసం చేస్తుంది ఎవ్వరు అన్నారు. బీసీ సమాజం గమనించాలి. బీసీ సమాజం న్యాయమైన హక్కుల కోసం పోరాడేందుకు కమ్యూనిస్టులు ముందు భాగాన ఉంటున్నారు. బీజేపీ 8మంది ఎంపీలు 3 ఎమ్మెల్సీ లు ఏమి చేస్తున్నారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము. రాబోయే కాలంలో పెద్దఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలి చలో ప్రధాని మోదీ కార్యాలయము ముట్టడికి సిద్ధం కావాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నవీన్ , సిపిఐ నాయకులు గోపాల్ రెడ్డి అనంతయ్య .మంగమ్మ తదితరులు పాల్గొన్నారు..

## “ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ హాజరై మోహన్ ముదిరాజ్‌కు జన్మదిన శుభాకాంక్షలు”



సత్యమేవ జయతే – శేరిలింగంపల్లి శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మియాపూర్ డివిజన్ మాజీ కంటెస్టెడ్ కార్పొరేటర్ బండారు మోహన్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, ఆయన బృంద సభ్యులు మోహన్ ముదిరాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మోహన్ ముదిరాజ్‌కు పూలమొక్కను అందించి, సంప్రదాయ శాలువాతో సత్కరించారు. ఆయన ప్రజాసేవలో చూపుతున్న కృషిని, సామాజిక కార్యక్రమాల పట్ల చూపుతున్న ఆసక్తిని ప్రసాద్ ఫౌండేషన్ సభ్యులు ప్రశంసించారు. మోహన్ ముదిరాజ్ తరచుగా ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడంలో ముందుండటం అందరికీ ఆదర్శంగా నిలుస్తోందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో దొప్పలపూడి వినోద్ చౌదరి, ఎం.ఆర్.కె. చౌదరి, భాష, పెద్దబాబు, శ్రీకాంత్, సింహం, మూర్తి, రాజేష్, తులసి చౌదరి, సూదులుగుంట్ల ప్రసాద్, చిన్న, శేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్న నాయకులు మోహన్ ముదిరాజ్ నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని, ఆయనకు ఆరోగ్యం, ఐశ్వర్యం, సుదీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. స్థానిక ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తున్న మోహన్ ముదిరాజ్ నాయకత్వం మరింత బలపడాలని ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ అభిలషించారు. ఈ కార్యక్రమానికి స్థానిక యువత, పార్టీ కార్యకర్తలు, సామాజిక సేవకులు హాజరై వేడుకను ఉత్సాహభరితంగా మార్చారు. మియాపూర్ ప్రాంతంలో మోహన్ ముదిరాజ్ పుట్టినరోజు వేడుకలు పండుగ వాతావరణంలో జరిగి, ప్రజల్లో ఆనందం నింపాయి.

# బీసీ బంద్ విజయవంతం : నవాబ్‌పేటలో అఖిలపక్షాల ఐక్య గళం








### రాజ్యాంగ సవరణతో 42% రిజర్వేషన్ కల్పించాలి: నాయకుల ఏకగ్రీవ డిమాండ్

సత్యమేవ జయతే – వికారాబాద్ జిల్లా / నవాబుపేట్ , అక్టోబర్ 18లి :

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించాలనే లక్ష్యంతో బీసీ జేఏసీ (జాయింట్ యాక్షన్ కమిటీ) ఇచ్చిన రాష్ట్ర బంద్ పిలుపు వికారాబాద్ జిల్లాలోని నవాబ్‌పేట మండలంలో విజయవంతమైంది. శనివారం నాడు మండల కేంద్రంలో బంద్ కార్యక్రమం శాంతియుత వాతావరణంలో, అన్ని రాజకీయ పార్టీల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించబడింది.

**అఖిలపక్షాల మద్దతు:**

బీసీల హక్కుల కోసం జరిగిన ఈ పోరాటంలో అఖిలపక్ష నాయకులు, కార్యకర్తలు ఏకతాటిపైకి వచ్చి గొంతు కలిపారు. బంద్‌లో పాల్గొన్న ముఖ్య నాయకులలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ నాగేందర్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ బండయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, బీసీ సెల్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పురుషోత్తం చారి, బీజేపీ మండల అధ్యక్షులు చంద్రకాంత్, సారా జగన్, మరియు బీసీ జేఏసీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

**మహనీయులకు నివాళి:**

బంద్ కార్యక్రమాన్ని బస్ స్టేషన్ వద్ద మహనీయుల విగ్రహాలకు పూలమాలలు అర్పించి నాయకులు ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ, భారతదేశం సర్వమత సమ్మేళనమని, ఇలాంటి దేశంలో రాజ్యాంగం అందరికీ సమానంగా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

**42 శాతం రిజర్వేషన్ కల్పించకుంటే...**

"బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించకుంటే, విద్య, ఉద్యోగాల్లో సముచిత అవకాశాలు లభించవు. రాజ్యాంగ సవరణ ద్వారా బీసీలకు ఈ రిజర్వేషన్లు కల్పించడమే ప్రభుత్వ కర్తవ్యం" అని నాయకులు స్పష్టం చేశారు. రిజర్వేషన్లు అమలయ్యే వరకు బీసీలు తమ పోరాటాన్ని కొనసాగిస్తారని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మరియు నవాబ్‌పేటలోని వ్యాపారవేత్తలు సైతం స్వచ్ఛందంగా తమ దుకాణాలను మూసివేసి బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలిపారు. అఖిలపక్ష మద్దతుతో బంద్ విజయవంతం కావడాన్ని నేతలు ప్రశంసించారు. ఇది బీసీల ఐక్యతకు నిదర్శనం అని, ఈ ఐక్యతతోనే రిజర్వేషన్ల సాధన సాధ్యమవుతుందని వారు వ్యాఖ్యానించారు.

## పులుమామిడి గ్రామంలో రైతుల సమస్య పరిష్కారానికి రత్నమొల్ల రవీందర్ రెడ్డి ముందుకు

### స్వంత ఖర్చులతో ముండ్లకంపల త ొలగింపు, రైతులు హర్షం వ్యక్తం



సత్యమేవ జయతే – వికారాబాద్ జిల్లా / నవాబుపేట్, అక్టోబర్ 18 : పులుమామిడి గ్రామంలోని నక్క అనంతయ్య ఇంటి నుండి నక్క వెంకటయ్య పొలం దాకా ఉన్న సుమారు 1.5 కిలోమీటర్ల రోడ్డులో ఇరువైపులా పెరిగిన ముండ్లకంపలు, పిచ్చిగడ్డి రైతులకు తీవ్ర అసౌకర్యం కలిగించాయి. రోడ్డు పూర్తిగా దాటి గడ్డి వృద్ధి చెందడంతో వ్యవసాయ భూములకు వెళ్లే మార్గం దాదాపుగా మూసుకుపోయింది. ఈ విషయాన్ని గుర్తించిన గ్రామానికి చెందిన రైతులు రత్నమొల్ల రవీందర్ రెడ్డి గారిని సంప్రదించారు. రైతుల వినతిని గమనించిన రవీందర్ రెడ్డి తక్షణమే స్పందించి, శనివారం నాడు తన స్వంత ఖర్చులతో జేసీబీ తో ముండ్లకంపలు మరియు పిచ్చిగడ్డి తొలగించే చర్యలు చేపట్టారు.

ఈ పనులు పూర్తి అయిన అనంతరం, ఆ మార్గంలో నిత్యం వెళ్తున్న రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ, రవీందర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. “ఇలాంటి మంచి పనులు మరిన్ని చేయాలని, ఆయనకు దేవుడు ఆశీర్వాదం కలిగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం” అని వారు తెలిపారు.

## “బీసీ బంద్ పేరుతో బికానేర్వల్ హెూటల్‌పై గుంపు దాడి - హెూటల్ యాజమాన్యం భయాందోళనలో”



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : బంజారా హిల్స్ రోడ్ నంబర్ 1లోని బికానేర్వల స్వీట్ అండ్ హెూటల్‌లో బీసీ బంద్ పేరుతో జరిగిన ఘర్షణలో హెూటల్ యాజమాన్యం తీవ్రమైన సమస్య ఎదుర్కొంది. వివరాల ప్రకారం, మాజీ %బాజ% కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి, హెూటల్ యాజమాన్యానికి డబ్బులు ఇవ్వమని అడిగి, రెండు గంటల తర్వాత 15 మంది గుండాలతో హెూటల్‌పై దాడి చేశారు. దాడి సమయంలో హెూటల్‌లోని తినుబండారాలను కిందపెట్టి హెూటల్ యాజమాన్యం మరియు హెూటల్‌కు వచ్చిన వారిపై భీతియుత వాడుకనూ చేశారు. హెూటల్ యాజమాన్యం తెలిపిన వివరాల ప్రకారం, గత మూడు నెలల నుంచి పిడమర్తి రవి తరచుగా హెూటల్‌కు వచ్చి, “మీరు మా తెలంగాణలో హెూటల్ నడిపిస్తున్నారని డబ్బులు ఇవ్వాలి, ఇవ్వనట్లయితే హెూటల్ నడిపించకపోవచ్చును” అంటూ వార్నింగ్ ఇచ్చారు. డబ్బులు ఇవ్వని కారణంగా ఈ దాడి జరిగింది. ఈ ఘటనలో హెూటల్ యాజమాన్యం, సమస్య గురించి స్థానిక పోలీసుల ముందు ఫిర్యాదు చేసినప్పటికీ, సంఘటన రాజకీయ రంగంలో కూడా ప్రతిక్రియలకు దారితీస్తుందని భావిస్తున్నారు. బాధితులు, కాంగ్రెస్ పార్టీ పేరుచెప్పుకొని ఇలాంటి దాడులు జరగడం ఆలస్యంగా మాన్యమైన పరిష్కారం అవసరమని, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు స్పందించాలని కోరుతున్నారు.

ఈ ఘటన స్థానిక ప్రజలలో భయాన్ని రేపినట్లు తెలుస్తుంది. భద్రతా సిబ్బంది దాదాపు అన్ని కోణాలను పరిశీలించి, బాధితుల భద్రత కోసం చర్యలు చేపట్టాలని పోలీసులు సూచించారు. హెూటల్ యాజమాన్యం పరిస్థితిని మరింత సురక్షితంగా చేయడానికి, స్థానిక అధికారులు క్రమం తప్పకుండా మానిటరింగ్ చేస్తున్నట్టు తెలిపారు.

సత్యమేవ జయతే

ఆదివారం19 అక్టోబర్ 2025

## తెలంగాణ బంద్ బీసీలకు 42 /శాతం రిజర్వేషన్ కావాలని డిమాండ్....



సత్యమేవ జయతే కొండాపూర్ :తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల తూర్పు ప్రకాష్ రెడ్డి పిలుపుమేరకు... ఈరోజు మండల కేంద్రమైన కొండాపూర్ లో నిర్వహించిన తెలంగాణ బంద్ కార్యక్రమంలో కొండాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ కొండాపూర్ మాజీ ఎంపీటీసీ ఎం నర్సింహా రెడ్డి గారి ఆధ్వర్యంలో మారేపల్లి మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మెన్ సాధకుల కుమార్ గార్ల సమక్షంలో కొండాపూర్ మండల నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు మాజీ ప్రజా ప్రతినిధులు కొండాపూర్ లో ర్యాలీ నిర్వహించారు బస్టాండ్ వద్ద రోడ్డు పై బైఠాయించారు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేశారు నిరసన తెలియజేస్తూ ర్యాలీగా బయలుదేరి బందు కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి కంకణం కట్టుకున్నది. కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం కాలాపన చేస్తూ తెలంగాణ ప్రజలకు మోసం చేస్తున్నది. తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి చెందిన 8 మంది ఎంపీలు ఉన్నప్పటికీ వారి యొక్క వైఖరిని ఏమిటో ప్రజలకు తెలియజేయాలని ఈ సందర్భంగా కోరారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు బీసీ 42% రిజర్వేషన్ ని అడ్డుకోవడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడానికి శాసనసభలో ఏకంగా తీర్మానం చేయడం జరిగింది. తీర్మానం చేసినటువంటి కాపీలను గవర్నర్ వద్దకు పంపడం జరిగింది. ఎట్టి పరిస్థితుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీసీ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని రిజర్వేషన్ పొందే వరకు ఉద్యమించాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం యొక్క మెడలు వంచి బీసీ రిజర్వేషన్ సాధిద్దామని నినాదాలు చేశారు.

తెలంగాణలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గాని కేంద్ర మంత్రులు బండి సంజయ్ గారు గాని, మరో మంత్రి కిషన్ రెడ్డి గారు గాని, దేశ ప్రధాని నరేంద్ర మోడీపై ఒత్తిడి తేవాలి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. పార్లమెంట్లో బిల్లు పెట్టి ఆమోదింప చేయాలి. భారత రాష్ట్రపతి తో, రాష్ట్ర గవర్నర్ ఆమోదింప చేయాలి, రాజ్యాంగబద్ధంగా చట్టపరంగా బీసీలకు 42% రిజర్వేషన్ ఇచ్చే బాధ్యత బిజెపి పార్టీది బిజెపి ప్రభుత్వం పైన ఉన్నది. రాష్ట్ర బిజెపి పార్టీ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మభ్యపెడుతున్నాయి అన్నారు.

బీసీలను మోసం చేస్తూ డ్రామాలాడుతూ ప్రజలను బీసీలను తప్పుతోవ పట్టిస్తున్నారు. ఓటు బ్యాంకు వాడుకుంటూ బిఆర్స్ బిజెపిలు , డ్రామాలాడుతున్నాయి అన్నారు. జనాభాలో 50% ఉన్నటువంటి బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నది.తెలంగాణ బంద్ కార్యక్రమంలో పాల్గొన్న కొండాపూర్ మండలం నాయకులు మాజీ ఎంపిటిసి ఎం నరసింహ రెడ్డి గారు, మారేపల్లి మాజీ సర్పంచ్ వెంకటేశం గౌడ్ గారు, మల్కాపూర్ మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్ గారు, సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సడాకుల కుమార్ గారు, ఎండి మోసిన్, కొండాపూర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్ గారు, అశోక్, దశరథ్, శంకు దుర్గయ్య, మాజీ వార్డు సభ్యులు సారా ల్యాఖత్ అలీ, చోటు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షాబుద్దీన్ మైబలి గారు, సారా మోయిన్, ఏం సంయుద్దీన్, మాచేపల్లి ముజీబ్, నైకోటి అబ్దుల్, తదితరులు పాల్గొన్నారు.

## నవాబుపేట్ లో బీసీలకు 42% రిజర్వేషన్ కోసం బంద్ - ఎం.ఆర్.పి.ఎస్ నేతల సంపూర్ణ మద్దతు





సత్యమేవ జయతే – వికారాబాద్ జిల్లా నవాబుపేట్, అక్టోబర్ 18 :తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం బిసి జేఏసీ (బ్యాక్వర్డ్ క్లాసెస్ జాయింట్ యాక్షన్ కమిటీ) ఇచ్చిన రాష్ట్ర బంద్ పిలుపుకు మద్దతుగా, వికారాబాద్ జిల్లాలోని నవాబుపేట్ మండల కేంద్రంలో శనివారం రోజు ఉదయం నుండి బంద్, ధర్నా కార్యక్రమం విజయవంతంగా జరిగింది. స్థానిక బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం శాంతియుతంగా కొనసాగింది.

ఎం.ఆర్.పి.ఎస్ నేతల సంపూర్ణ మద్దతు

ఈ ధర్నా కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సీనియర్ నాయకులు పాల్గొని బీసీల రిజర్వేషన్ల ఆవశ్యకతపై గళమెత్తారు. ఎం.ఆర్.పి.ఎస్ సీనియర్ నాయకులైన రవి కుమార్, చిట్టిగిద్ద కిష్టయ్య, మాధవ్, మరియు నవాబుపేట్ మండల ఎం.ఆర్.పి.ఎస్ అధ్యక్షులు దాసరి సుధాకర్ మాదిగ ఈ పోరాటానికి తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణలో బీసీ వర్గాలు విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో అణగదొక్కబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. "రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే, వెనుకబడిన వర్గాలైన బీసీలకు న్యాయం జరగడం తప్పనిసరి. అందుకే రాజ్యాంగ సవరణ ద్వారా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉంది. ఎం.ఆర్.పి.ఎస్ ఈ న్యాయమైన పోరాటానికి సంపూర్ణ మద్దతుగా నిలుస్తుంది," అని స్పష్టం చేశారు.

విజయవంతమైన బంద్: ప్రజల స్వచ్ఛంద సహకారం

బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ప్రధాన రహదారిపై నినాదాలు చేస్తూ నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. స్థానిక వ్యాపారులు, వాహనదారులు బంద్‌కు స్వచ్ఛందంగా సహకరించడంతో మండల కేంద్రంలో దుకాణాలు మూసివేయబడ్డాయి, వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.

పోలీసు భద్రత మధ్య ధర్నా కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా శాంతియుతంగా కొనసాగింది.

బీసీ జేఏసీ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, బంద్‌కు అన్ని వర్గాల నుండి మద్దతు లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. "ఇది బీసీల ఐక్యతకు నిదర్శనం. 42% రిజర్వేషన్ల సాధనకై రాష్ట్ర స్థాయిలో తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని," వారు ప్రకటించారు.

## "బీసీ హక్కుల పరిరక్షణకు ప్రతి పౌరుడి బాధ్యత - అంజాద్"

సత్యమేవ జయతే – సంగారెడ్డి సంగారెడ్డి : తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాల సమాన హక్కుల కోసం జరుగుతున్న ఉద్యమం ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తోందని కేసీఆర్ యువసేన సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంజాద్ తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం మనందరికీ సమాన హక్కులు ఇచ్చిందని, ఆ రాజ్యాంగాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ రాజకీయ అనుగ్రహం కాదు, ఇది రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని ఆయన స్పష్టం చేశారు.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4), 16(4), 340 ప్రకారం వెనుకబడిన వర్గాల ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా పేర్కొనబడిందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కమిషన్ ఏర్పాటు చేసి, కుల లెక్కలు నిర్వహించి, 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టడం ప్రజా న్యాయం దిశగా చారిత్రాత్మక నిర్ణయమని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించి 9వ



షెడ్యూల్‌లో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ వర్గాల రిజర్వేషన్ విషయంలో కేంద్రం ఆలస్యం చేయడం ప్రజాస్వామ్య న్యాయ సూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు. %జుబొ% రిజర్వేషన్ విషయంలో ఎటువంటి అభ్యంతరం లేకుండా ఆమోదం ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం, బీసీ రిజర్వేషన్ విషయంలో మాత్రం వివిధ అడ్డంకులు సృష్టించడం దురదృష్టకరమని అన్నారు.

బీసీ వర్గాలు దేశ నిర్మాణంలో వెన్నెముకలుగా ఉన్నారని, రైతు, కూలీ, కళాకారుడు, వ్యాపారి %–% ప్రతి వర్గం బీసీల శ్రమతోనే దేశ ఆర్థిక వ్యవస్థ నడుస్తోందని ఆయన పేర్కొన్నారు. ఆ వర్గాల అభ్యున్నతికి సమాన ప్రాతినిధ్యం ఇవ్వడం రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని ఆయన తెలిపారు. డాక్టర్ అంబేద్కర్ చూపిన దారిలో నడుస్తూ, సమానత్వం కోసం పోరాటం కొనసాగుతుందని, బీసీ వర్గాలకు తగిన హక్కులు దక్కే వరకు ఉద్యమం కొనసాగుతుందని ఆయన హామీ ఇచ్చారు. సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం, రాజకీయ ప్రాతినిధ్యం ఇవన్నీ కలగకపోతే ప్రజాస్వామ్యం అసంపూర్ణమని ఆయన పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి వర్గం సమాన హక్కులు పొందే వరకు పోరాటం ఆగదని, ఈ ఉద్యమం రాజ్యాంగ పరిరక్షణకు సంకేతమని ఆయన తెలిపారు. సమానత్వమే మన ధర్మం, న్యాయమే మన బలం అని అంజాద్ గారు పేర్కొంటూ జై అంబేద్కర్ నినాదాలతో తన ప్రకటనను ముగించారు.

## బీసీ బంద్‌తో ఆర్టీసీకి రూ. కోటి నష్టం





సత్యమేవ జయతే – హనుమకొండ హనుమకొండ : బీసీల బంద్‌తో ఆర్టీసీకి సుమారు కోటి రూపాయాలకు వరకు నష్టం వాటిల్లింది. 42 శాతం రిజర్వేషన్ కోసం బీసీలు నిర్వహించిన బంద్‌తో బస్సులన్నీ హనుమకొండ బస్ స్టేషన్‌కు పరిమితయ్యాయి. సుదూర ప్రాంతాలకు వెళ్లే బస్సులన్ని బస్టాండ్‌ల్లోనే నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పలేదు. తెల్లవారుజాము నుంచే డిపోల నుంచి బస్సులను బయటకు రాకుండా అడ్డుకున్నారు. ఆర్టీసీకి ప్రతిరోజు సుమారు రెండు కోట్లకుపైగా ఆదాయం వచ్చేది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు బస్సులను నడిపించకపోవడంతో ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా ఆర్టీసీకి సుమారు కోటి వరకు నష్టం జరిగినట్లు ఆర్టీసీ రీజినల్ మేనేజింగ్ డైరెక్టర్ డి.విజయభాను తెలిపారు.

## బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నార్నూర్ బంద్ విజయవంతం

సత్యమేవ జయతే – నార్నూర్

నార్నూర్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రాష్ట్ర బంద్ పిలుపులో భాగంగా శనివారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలో బంద్ విజయవంతమయింది. ఆయా పార్టీ శ్రేణులు, సంఘాల నాయకులు బంద్‌కు మద్దతు ప్రకటించారు. విద్య, వ్యాపార, వాణిజ్య, అన్ని వర్గాలు బంద్ కు సంపూర్ణంగా మద్దతు తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ ఆడే సురేష్, సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్, మాజీ జడ్పీటీసీలు హేమలత బ్రిజ్జిలాల్, రూపావంతి జ్ఞానోబా పుష్కర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లోకండే దేవరావ్, బీజేపీ మండల అధ్యక్షుడు రాథోడ్ బిక్షపతి, నాయకులు ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కైలాస్, మాజీ అధ్యక్షుడు ప్రకాష్, సహకార సంఘం డైరెక్టర్ దుర్గే కాంతారావ్, గుంజ చిన్నయ్య, దస్తగిరి, నాసిర్, సంతోష్, అన్నాభావ్ సాటే కమిటీ మండల అధ్యక్షుడు కోరల మహేందర్, మాజీ ఎంపీటీసీ రాథోడ్ రమేష్, హైమద్, ఆడే దిగంబర్, రాథోడ్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో బీసీ బంద్ విజయవంతం

సత్యమేవ జయతే – కోదాడ

కోదాడ : బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల న్యాయమైన వాటా కోసం శనివారం చేపట్టిన బంద్ కోదాడలో విజయవంతమైంది. బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు కోదాడలో సిపిఐ, సిపిఎం, బీసీ సంఘాలతో కలిసి బీఆర్ఎస్. కాంగ్రెస్, బిజెపి, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీలతో పాటు ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, గిరిజన, మైనార్టీ, విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున రోడ్డుపైకి తరలివచ్చి ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బడుగు, బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ ను కాంగ్రెస్, బిజెపి అడ్డుకుంటూ దోఖా చేస్తున్నాయన్నారు. 42 శాతం రిజర్వేషన్ బీసీలకు అమలు చేస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసి బీసీ ఓట్లను దండుకుని ఇప్పుడు రిజర్వేషన్ వ్యతిరేకంగా తమ సామాజిక వర్గం తోటే కోర్టులో కాంగ్రెస్ నేతలు కేసులు వేయించారని విమర్శించారు.

42 శాతం రిజర్వేషన్ తోనే ఎన్నికలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. బిజెపి సైతం మైనార్టీల రిజర్వేషన్‌ను సాకుగా చూపి మోకాలు అడుగుతుందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 42 శాతం రిజర్వేషన్ అమలయ్యే దాకా తమ పార్టీ ఉద్యమిస్తుందన్నారు. బీసీ సంఘాలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ధర్నాలో నాయకులు ఎస్కే నయీమ్, ములకలపల్లి రాములు, ముత్యాలు, ఏపూరి రాజు, మేకల శ్రీనివాసరావు, పచ్చిపాల రామకృష్ణ యాదవ్, సిపిఐ, సిపిఎం, ఎమ్మార్పీఎస్, బీసీ సంఘాలు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, బిజెపి నాయకులు పాల్గొన్నారు.






## ఇల్లెందులో సజావుగా బంద్

సత్యమేవ జయతే – ఇల్లెందుఇల్లెందు : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధంగా కల్పించాలనే డిమాండ్‌తో శనివారం చేపట్టిన బంద్ ఇల్లెందులో సజావుగా కొనసాగుతుంది. ఇల్లెందు పట్టణంలో బీసీ కుల సంఘాలు, అధికార, ప్రతిపక్ష, వామపక్ష పార్టీలు వారి వారి పార్టీల జెండాలతో జగదాంబ సెంటర్‌కు పెద్ద ఎత్తున చేరుకున్నారు. బీసీలకు న్యాయం చేయాలి, రిజర్వేషన్ కల్పించాలంటూ నినాదాలతో జగదాంబ సెంటర్ నుండి పాత బస్టాండ్, బొగ్గు వాగు బ్రిడ్జి మీదుగా కొత్త బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.



# నీటుగా.. స్వర్గానికి దీటుగా!

**చిందరవందరగా ఉన్న గది, డెస్క్, ఆఫీస్.. మనసునూ చిందరవందర చేస్తాయి అంటున్నారు భారతదేశపు మొట్టమొదటి కాన్‌మరీ సర్టిఫైడ్ మాస్టర్ కన్సల్టెంట్ గాయత్రి గాంధీ. ఇంటిని, ఇంటితోపాటు జీవితాన్ని తీర్చిదిద్దుకునే పాశ్చాత్య కళ పేరే.. కాన్‌మరీ. 'ఇష్టమైన పనిని వృత్తిగా ఎంచుకుంటే కష్టపడాల్సిన పనే ఉండదు' అని చెబుతారామె. గాయత్రి జీవన విధానమూ ఇదే. గాయత్రి సకలకళా వల్లభురాలు. జైపూర్‌లో పుట్టిపెరిగారు. మాస్ కమ్యూనికేషన్స్‌లో మాస్టర్స్ చేశారు. థియేటర్ ఆర్ట్స్‌లో నైపుణ్యం ఉంది. ఫిల్మ్ ఎడిటింగ్ మెలకువలు తెలుసు. డిస్కవరీ చానల్‌లో కీలక హోదాలో పనిచేశారు. ఇవేవీ ఆమెకు పెద్దగా సంతృప్తిని ఇవ్వలేదు.**



ఇంటిని, ఆఫీసును, డెస్కును.. ప్రతి వస్తువును, ప్రతి అరను పొందికగా సర్దుకోవడం ఎలాగో చాలామందికి తెలియదు. కొని పడేయడమే వాళ్లకు ఎరుక. దీంతో అప్పటికే కొన్నవి, ఇప్పుడు కొన్నవి, ఎవరో ఇచ్చినవి, ఎవరికోసమో తెచ్చినవి, పాతబడినవి, చిరుగులు పడినవి, శిథిలమైనవి, చెదపురుగుల పాలైనవి, దుమ్ములో మునిగి తేలుతున్నవి, ధూళిలో స్నానం చేస్తున్నవి.. ఇలా రకరకాల పుస్తకాలు, బట్టలు, సామాన్లు గదినంతా ఆక్రమిస్తాయి.

మనం పడుకునేచోటు, కూర్చునేచోటు, పని చేసుకునేచోటు.. ఎంత శుభ్రంగా ఉంటే మనసుకు అంత హాయి. కాబట్టే, 'చక్కగా సర్దిన ఇల్లు స్వర్గంతో సమానం' అంటారు గాయత్రి. ఉదాహరణకు.. లక్షలు పోసి నెక్లెస్ కొంటారు. ఏదో ఫంక్షన్‌లో అలంకరించుకోవాలని అనుకుంటారు. సమయానికి దొరకదు. ఒకవైపు ముహూర్తం మించిపోతూ ఉంటుంది. మరోవైపు ఎవరైనా దొంగిలించారా అనే భయం. దీంతో బీపీ పెరుగుతుంది. జీవిత భాగస్వామి మీద అరిచేస్తారు. ఆ తొందర్లో విలువైన గాజు పాత్ర చేజారి ముక్కలు అవుతుంది. మొత్తానికి నెక్లెస్ దొరికినా..

ఆరోగ్యం దెబ్బతింటుంది, బంధాలకు బీటలుపడతాయి. చక్కగా సర్దుకోవడం తెలిసి ఉంటే.. ఎక్కడ ఉండాల్సిన నెక్లెస్ అక్కడే ఉండేది కదా! ఇటీవల ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్, హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో గాయత్రి గాంధీ 'లెట్స్ స్పార్క్ జాయ్' పేరుతో ఓ సెషన్ నిర్వహించారు. అపరిశుభ్రత ఉన్నచోట నెగెటివ్ శక్తి (భారతీయత ప్రకారం.. అలక్ష్మి) తిష్టవేస్తుంది. శుభ్రంగా, చక్కగా సర్దిన ఇల్లు సాక్షాత్తు లక్ష్మీ నివాసమే. గాయత్రి అభి ప్రాయమూ ఇదే. 'అవసరం లేనివి వదిలించుకుని, అవసరమైనవి దాచుకోండి'.. అనేది కాన్‌మరీ మూల సూత్రం. ఈ జపనీస్ కాన్‌మరీ కళపై గాయత్రి అంతర్జాతీయ నిపుణుల దగ్గర శిక్షణ పొందారు. కార్పొరేట్ కంపెనీలకు, కుబేర కుటుంబాలకు సలహాదారుగానూ ఉన్నారు.

# ఆ నొప్పి ఎందుకు?



నమస్తే డాక్టర్. నా వయసు 41 సంవత్సరాలు. ఇద్దరు పిల్లలు. ఇటీవల నెలసరి ముందు రోజుల్లో రొమ్ములు విపరీతంగా నొప్పి చేస్తున్నాయి. నడిచినా, ఏదైనా తగిలినా తట్టుకోలేకపోతున్నా. రాత్రిపూట కూడా బ్రా వేసుకుని పడుకోవాల్సి వస్తున్నది. నా సమస్య ఏమిటి? ఎందుకిలా జరుగుతున్నది?

నెలసరికి ముందు వక్షోజాల్లో నొప్పి, రొమ్ములు బరువు చేయడంలాంటి సమస్య చాలా మందిలో కనిపిస్తుంది. దీన్ని 'ప్రీ మెన్‌స్ట్రువల్ మాస్టా ల్జియా'గా పిలుస్తారు. ఒక వయసు వచ్చాక అండం విడుదల సమయంలో వెలువడే ప్రొజెస్టిరాన్ హార్మోన్ ఈ నొప్పికి కారణం. ముప్పైలు దాటిన స్త్రీలలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. శరీర తత్వాన్ని బట్టి కొందరిలో నెలసరికి ముందు, మరికొందరిలో తర్వాత, ఇంకొందరిలో రెండు నెలసరుల మధ్య ఈ నొప్పి ఉంటుంది. అయితే ఇది క్యాన్సర్ వ్యాధికి గుర్తేం కాదు. పెద్దగా భయపడనక్కర్లేదు. నొప్పి మరీ ఎక్కువైతే గైనకాలజిస్టును సంప్రదించండి. నలభైలలో ఉన్నారు కాబట్టి, సోనోమామోగ్రామ్ పరీక్ష చేయించుకుంటే ఇంకా మంచిది.

**డాక్టర్ పి. బాలాంబ**
**సీనియర్ గైనకాలజిస్ట్**

# గ్లామర్‌కు.. కృత్రిమ గ్రామర్!

కొందరిది జిడ్డు చర్మం. కొన్ని మొహాలకు బ్లాక్‌స్పాట్స్. అన్నీ బావుంటే సిన్ ఎలర్జీ. వందలాది సమస్యలు. వేలాది సౌందర్య ఉత్పత్తులు. ఆకర్షణీయమైన ప్యాకింగ్, ఊదరగొట్టే మార్కెటింగ్, సెలెబ్రిటీ ఎండార్స్‌మెంట్. దీంతో ఎంపిక ఓ సమస్యగా మారుతున్నది. కొన్నిసార్లు ప్రాణాంతకమూ అవుతున్నది. కృత్రిమ మేధ వంటి ఆధునికటెక్నాలజీతో ఈ సమస్యకు పరిష్కారం కనిపెట్టారు 'అన్‌స్వీటెన్డ్ బ్యూటీ' కో-ఫౌండర్ వైష్ణవీ రెడ్డి. అందం కంటే ఆరోగ్యకరమైన చర్మమే చాలా ముఖ్యమని భావిస్తారు వైష్ణవీ రెడ్డి. తను హైదరాబాద్‌లో పుట్టి పెరిగారు. యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ లండన్‌లో విద్యాభ్యాసం తర్వాత.. డేటా, బిజినెస్ ఎనలిటిక్స్‌కు సంబంధించిన సంస్థల్లో ఉద్యోగం చేశారు. మంచి జీతం. మంచి హోదా. మూడేళ్ల తర్వాత హైదరాబాద్‌లోని ఐఎస్‌బీలో అవకాశం వచ్చింది.. అప్పటికే స్టార్టప్ కంపెనీల్లో ఇంటర్న్‌షిప్, ఉద్యోగాలు చేసిన అనుభవం ఉంది తనకు. కాబట్టే, అకడితో ఆగిపోలేదు. ఆంత్రప్రెన్యూర్‌షిప్‌కే ప్రాధాన్యం ఇచ్చారు. అప్పుడే, సౌందర్య సాధనాల గురించి అచ్చంగా తనలానే ఆలోచించే ఆర్తీ రేణు తారసపడ్డారు. ఐఎస్‌బీ ఆవరణలో మొదలైన స్నేహం.. బ్యూటీకేర్ టెక్ ప్లాట్‌ఫాం రూపకల్పన దిశగా ఆ ఇద్దరితో అడుగులు వేయించింది.

**వినూత్న వేదిక :** బ్యూటీకేర్ వ్యాపారం ఊహించని స్థాయికి చేరింది. దేశీయంగా 28 వేల ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. వచ్చే రెండేళ్లలో మారెట్ రెండింతలు పెరిగి 40 బిలియన్ డాలర్లకు చేరడం ఖాయం. దీనికితోడు అంతర్జాతీయ బ్రాండ్లు చొచ్చుకొస్తున్నాయి. ఆ అపరిమిత అవకాశాలే.. ఆ ఇద్దరినీ ఏఐ ఆధారిత బ్యూటీకేర్ టెక్ సంస్థ 'అన్‌స్వీటెన్డ్ బ్యూటీ' నెలకొల్పేలా చేసింది. 2020లో మొదలైన స్టార్టప్ జర్నీ.. ప్రస్తుతం దేశీయంగా 50వేల మందికి సౌందర్య సాధనాల పట్ల సమాచారాన్ని అందిస్తున్నది. మరో ఆరు నెలలలో లక్ష మందికి చేరువకానుంది. అందరిలా క్రీమ్‌లు, లోషన్‌లు తయారు చేయడమో, డెర్మటాలజీ సేవలు అందించడమో కాకుండా.. సౌందర్య సాధనాలను టెక్నాలజీ ఆధారంగా ఎంపిక చేసుకునే వినూత్న వేదికను ఆవిష్కరించారు. ఏ రకం చర్మానికి ఎలాంటి క్రీమ్స్ వినియోగించాలి? మన్నికైన ఉత్పత్తులను ఎంచుకోవడం ఎలా? వాటి పనితీరుకు కొలమానం ఏమిటి? దుష్ప్రభావాలు ఏమైనా ఉన్నాయా? .. తదితర సందేహాలకు సమాధానాలు అందించే వేదికను సిద్ధం చేశారు. డేటా ఎనలిటిక్స్‌తోనే ఇదంతా సాధ్యం అవుతున్నది.

**ఎలా పనిచేస్తుందంటే...** కృత్రిమ మేధ ఆధారిత టెక్నాలజీతో పనిచేసే.. ద్వారా చర్మ లక్షణాలు, ఆరోగ్య వివరాలు, పేరు, వయసు, దీర్ఘకాలిక రుగ్మతలు తదితర వివరాలను ముందుగా నమోదు చేసుకోవాలి. అకడే, తాము వాడాలనుకుంటున్న ఉత్పత్తులను పేర్కొనాలి. ఆ వివరాలను ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా విశ్లేషించి.. అందుబాటులో ఉన్న అత్యుత్తమమైన ఉత్పత్తులు, వాటి ధరలతోపాటు సమగ్ర



సమాచారాన్ని బ్యూటీకేర్ టెక్ ప్లాట్‌ఫామ్ 'అన్‌స్వీటెన్డ్..' మన ముందు ఉంచుతుంది. దీనివల్ల వాణిజ్య ప్రకటనల వలలో పడిపోయే ప్రమాదం ఉండదు. పారితోషికాల కోసం వీడియోలు, ఫొటోలు షేర్ చేసే ఇన్‌ఫ్లుయెన్సర్ల బెడద తప్పుతుంది. ఎంపిక శాస్త్రీయంగా, సులభంగా ఉంటుంది. డబ్బు వృథాను అరికట్టవచ్చు. దుష్ఫలితాలను దూరంగా ఉంచవచ్చు. చర్మ సౌందర్యానికి సంబంధించి నిపుణుల సలహాలు కూడా పొందవచ్చు. గర్భిణుల విషయంలో మరింత జాగ్రత్తగా సూచనలు ఇస్తారు. స్థానిక వాతావరణ పరిస్థితులను కూడా దృష్టిలో ఉంచుకుం టారు. అదనంగా కస్టమర్స్ రేటింగ్ ఉంటుంది. విదేశీ పెట్టుబడులు'అన్‌స్వీటెన్డ్ బ్యూటీ' ప్రారంభించిన రెండేళ్లలోనే విదేశీ పెట్టుబడులను సైతం ఆకర్షించింది. ఓ సింగపూర్ సంస్థ 5 లక్షల డాలర్లు పెట్టుబడి పెట్టింది. ఇప్పటివరకు సిన్‌కేర్ సేవలను మాత్రమే అందిస్తున్నా.. హెయిర్, బాడీ కేర్, వెల్‌నెస్, సప్లిమెంట్స్‌కు పెరుగుతున్న ఆదరణ కారణంగా ఆ వైపుగానూ అడుగులు పడుతున్నాయి. మెట్రో నగరాలతోపాటు ఓ మోస్తరు పట్టణాలకూ చేరువ కావాలన్నది తక్షణ ప్రణాళిక. రెండేళ్లలో మరింత దూకుడుగా అడుగులు వేస్తామని వైష్ణవి వివరించారు. ఈ వేదిక నైతికతతో కూడిన వ్యాపారానికి ప్రాధాన్యం ఇస్తుంది. జంతువులపై పరీక్షించిన ఉత్పత్తులకు ఇక్కడ చోటు ఉండదు. హానికర రసాయనాల మోతాదు ఎక్కువైనా సిఫారసు చేయదు.

**స్టార్టప్స్‌కుహైదరాబాద్ బెస్ట్...** 'బెంగళూరు తరహా ఇండస్ట్రీ ఎకో సిస్టం ఒక్క హైదరాబాద్‌లోనే ఉంది. ఎన్నో భారతీయ కంపెనీలు, అంతర్జాతీయ దిగ్గజాలు ఈ నగరం వేదికగా కార్యకలాపాలను విస్తరిస్తున్నాయి. టీ హబ్, వీ హబ్ వంటి వేదికలు స్టార్టప్ కల్చర్ పెరిగేందుకు కృషి చేస్తున్నాయి. అదేవిధంగా బ్యూటీ కేర్ రంగంలోనూ హైదరాబాద్ వృద్ధి చెందుతున్నది. అందుకే హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలను విస్తరిస్తున్నాం.

ప్రతి సవాలూ మనకు ఒక అవకాశమే అని నమ్ముతాన్నేను. అందుకే, ఆంత్రప్రెన్యూర్‌షిప్ జర్నీలోని ప్రతి మజిలీ నాకు ఆనందాన్ని ఇస్తున్నది' అంటారు వైష్ణవీ రెడ్డి.

# వావ్.. లాభాల చాకిరేవ్



చాకిరేవులో బట్టలు ఉతికితే మురికి వదులుతుందేమో కానీ, పెద్దగా కాసులు రాలవు. తమ దగ్గర ఫ్రాంచైజీ తీసుకుంటే జీవితం కొత్త బట్టల్లా మెరిసిపోవడం ఖాయమని భరోసా ఇస్తున్నారు గుంజన్ తనేజా. 'ఫ్రాంచైజీలంటే బట్టల కొట్లు, కాఫీ షాపులు, ఎలక్ట్రానిక్ దుకాణాలు మాత్రమే అనుకునేరు. బట్టలు ఉతికేందుకూ ఫ్రాంచైజీ ఉంది. మీరే తీసుకోండి. లాండ్రీ బిజినెస్‌లో అడుగుపెట్టండి' అంటున్నారు తనేజా. ఈ అమ్మాయి స్థాపించిన 'యూక్లీన్ లాండ్రీ సర్వీస్'కు ఇప్పటికే బ్రాండ్ ఇమేజ్ వచ్చింది. ఆతిథ్యరంగంలో అపార అనుభవం ఉన్న అర్ణబ్ సిన్హాతో కలిసి ఈ ప్రయోగం చేశారు తనేజా. యూక్లీన్ మొదలుపెట్టే నాటికి ఈ తరహా ఫ్రాంచైజీ మోడల్ లాండ్రీ బిజినెస్ దేశంలోనే లేదు. కాబట్టే బాలీవుడ్ స్టార్స్ సోహా అలీ ఖాన్, కునాల్ ఖేము యూక్లీన్‌లో పెట్టుబడులు పెట్టారు. టెక్నాలజీ సాయంతో బట్టలు ఉతకడం, సోషల్ మీడియాలో ప్రచారం, పర్యావరణహితమైన పద్ధతులు.. వినియోగదారులను భలేగా ఆకట్టుకున్నాయి. ఇప్పటికే యూక్లీన్ ఫ్రాంచైజీలు నేపాల్, బంగ్లాదేశ్‌లలో ఓ ఉతుకు ఉతుకుతున్నాయి! మరిన్ని దేశాల్లో వ్యాపారాన్ని విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు తనేజా.

# అందంగా కనిపించాలా? ఈ తప్పులు అస్సలే చేయవద్దు, అవేంటంటే..

చర్మ సంరక్షణ పద్ధతులు ఒక్కొక్కరివి ఒక్కోలా ఉంటాయి. అందరి లక్ష్యం అందంగా కనిపించడమే. ముఖ చర్మం అందంగా, కాంతివంతంగా, మెరిసేలా కనిపించాలని, పొడిబారకుండా, మచ్చల్లేని ముఖం కావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. అందుకోసం పాటించే పద్ధతుల్లో తేడాలు ఉండొచ్చు. స్కిన్‌కేర్ రొటీన్ కు సంబంధించి అపోహలు చాలానే ఉన్నాయి. వాటిని చాలా మంది నిజమనే నమ్ముతుంటారు. ఆ అపోహలు ఏంటి, అసలు నిజాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

సెక్స్ సమయంలో వచ్చే సమస్యలివే, వాటిని ఎలా నివారించాలంటే?

యాంటీ ఏజింగ్ ప్రొడక్ట్స్: యాంటీ ఏజింగ్ ప్రొడక్ట్స్ మార్కెట్‌లో చాలానే ఉన్నాయి. వాటి ఉద్దేశం వయస్సు మీద పడుతున్న కొద్దీ చర్మం మారుతూ వస్తుంది. అలా అవ్వకుండా నిత్య యవ్వనంలా ఉంచుతుందని యాడ్స్, ప్రమోషన్స్ చేస్తూ ఆ ఉత్పత్తులను అమ్ముతుంటారు. అయితే ఈ క్రీముల వల్ల పెద్దగా ఫలితం ఉండదని అంటారు నిపుణులు. చర్మ వయస్సును ఏ ప్రొడక్ట్స్ కూడా తగ్గించలేవని చెబుతున్నారు. అయితే చర్మ సమస్యలు తగ్గించడానికి మార్కెట్ లో ఉన్న పలు ప్రొడక్ట్స్ పని చేస్తాయని చెబుతున్నారు. మొటిమలు, చర్మం పొడిబారడం, నల్ల మచ్చలు, కళ్ల కింద డార్క్ సర్కిల్స్ లాంటి వాటి కోసం మార్కెట్ లో చాలానే ఉత్పత్తులు ఉన్నాయి. అవన్నీ బాగానే పని చేస్తాయి. అయితే వయస్సు పెరిగే కొద్దీ చర్మంపై వచ్చే ముడతలు, ఫైన్ లైన్స్, స్మైల్ లైన్స్ ను పూర్తిగా తొలగించడం ఏ ఉత్పత్తుల వల్ల అవ్వదని స్పష్టం చేస్తున్నారు.

లగ్జరీ బ్రాండ్ లు ఉపయోగించే మార్కెటింగ్ జిమ్మిక్ ఇది. మంచి ఫలితాలు రావాలంటే ఖరీదైన ఉత్పత్తులే వాడాలని చెబుతూ వారి ప్రొడక్ట్స్ అమ్ముకుంటారు. ఇక్కడ దాని ఖరీదు, బ్రాండ్ ముఖ్యం కానే కాదు. ఏదైనా చర్మ సంబంధిత ప్రొడక్ట్ లో చూడాల్సింది.. అందులో వాడిన పదార్థాలు, ఎంత మొత్తంలా వాడారు, అవి మన సమస్యను పరిష్కరిస్తాయా అనేది మాత్రమే చూడాలి. అందమైన, మెరిసిపోయే చర్మం కావాలంటే ఖరీదైన ఉత్పత్తులు కొనాల్సిందే అనేది అపోహ మాత్రమే. అన్ని చిట్కాలు అందరికీ పనిచేయవు: సౌందర్య చిట్కాలు చాలా మందే ఇస్తుంటారు. సోషల్ మీడియా ఓపెన్ చేస్తే ఇలాంటి బ్యూటీ టిప్స్ ఇచ్చే ఇన్‌ఫ్లుయెన్సర్లు చాలా మందే ఉంటారు. ఈ చిట్కాలు కొంత వరకు పని చేసినా.. ప్రతి ఒక్కరికీ పని చేస్తాయన్న గ్యారెంటీ ఏమీ లేదు. ఏడాదిలో పొడవైన రోజు జూన్ 21.. ఈ రోజు ఎందుకంత ప్రత్యేకమో తెలుసా? ఒక్కొక్కరి చర్మ తత్వం ఒక్కోలా ఉంటుంది. ప్రతి ఒక్కరి చర్మ రకం భిన్నంగా ఉంటుంది. అందుకే ఒకరి చిట్కాలు మరొకరికి పని చేయకపోవచ్చు. అలాంటప్పుడు సమస్య ఏమిటో తెలుసుకుని ప్రయోగాలు చేసి ఎవరి చర్మానికి సరిపోయే చిట్కాలు వారే తయారు చేసుకోవడం ఉత్తమం.

**మొటిమలను నలిపేయడం:** చాలా మందికి మొటిమలు అంటే చిరాకు. ముఖంపై మొటిమలు వస్తే చాలా ఇబ్బంది పడిపోతుంటారు. కొందరేమో వాటిని నలిపేసి చీము బయటకు తీస్తుంటారు. కానీ ఇలా చేయడం ఏమాత్రం మంచిది కాదని చెబుతున్నారు సౌందర్య నిపుణులు. మొటిమలు చిదిమేయడం వల్ల ఇన్ఫెక్షన్లకు, మరిన్ని మొటిమలకు దారితీయవచ్చు. ఇలా చేయకుండా వైద్యులు సూచించే క్రీములు, జెల్స్ వాడటం మంచి పద్ధతిల. అలాగే తరచూ మంచి నీటితో ముఖాన్ని కడుగుతూ ఉండటం వల్ల మొటిమలను నియంత్రించవచ్చు. సన్‌స్క్రీన్ పెద్దగా అవసరం లేదు!: చర్మ సంరక్షణ ఉత్పత్తులు కోసం చాలా రకాల క్రీములు, జెల్ లు



వాడుతుంటారు. కానీ సన్‌స్క్రీన్ కొనడానికి మాత్రం మనసు రాదు. అయితే ఎండ నుండి, సూర్యకిరణాల నుండి చర్మాన్ని సన్‌స్క్రీన్ రక్షిస్తుంది. సూర్య కిరణాల వల్ల చర్మం అందం కోల్పోతుంది. ఎండ వేడిమికి చర్మం పొడిబారుతుంది. దీని వల్ల ఇతర సమస్యలు కూడా రావొచ్చు. అలాగే ఎక్కువ సేపు ఎండకు బహిర్గతం కావడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా ఉంది. అందుకే ఇంట్లో నుండి బయటకు వెళ్తే తప్పకుండా సన్‌స్క్రీన్ రాసుకోవడం మర్చిపోవద్దు.

# ఈ ఒక్క హోమంతో శత్రువులపై సులభంగా విజయం సాధించొచ్చు... దుష్ట శక్తుల పీడ కూడా తొలగిపోతుంది...!

హిందూ మతంలో హోమానికి ఎంతో విశిష్టత ఉంది. హోమానికి మతపరమైన సంబంధమే కాదు.. శాస్త్రీయ పరంగా కూడా సంబంధం ఉంది. పురాణాల కాలం నుంచి నేటి ఆధునిక యుగం వరకు హోమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. జాతకాలను నమ్మేవారు.. ప్రతికూల ప్రభావాలు తొలగిపోవాలని కోరుకునేవారంతా, సకాలంలో వర్షాలు కురవాలని హోమాలను నిర్వహిస్తుంటారు. హోమాలలో సుదర్శన హోమానికి ఎంతో ప్రత్యేకత ఉంది. ఈ సుదర్శన హోమం అనేది అగ్నితో కూడిన హిందూ ఆచారం. ఈ హోమంలో పాల్గొన్న వారికి ప్రతికూల ప్రభావం నుంచి విముక్తి లభించడమే కాదు.. శత్రువులపైనా విజయం సాధిస్తారని, దుష్ట శక్తుల పీడ నుంచి విరగడవుతుందని పండితులు చెబుతారు.

అంతేకాదు ఈ హోమం వల్ల మన శరీరం శుద్ధీకరణ జరిగి, శక్తిని, ఆరోగ్యాన్ని పునరుద్ధరించడంలో సహాయపడుతుంది. ఇది మన విజయాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ సుదర్శన హోమం మూలం సుదర్శన చక్రానికి రుణపడి ఉంది.అమెజాన్ మొబైల్ ధమాకా ఎ ఇంతకు ముందెప్పుడూ లేనంత తగ్గింపు ధరలతో స్మార్ట్ ఫోన్లు!

పురాణాల ప్రకారం లోకానికి సంరక్షకుడైన విష్ణుమూర్తి చేతిలోని ప్రధాన మానసిక ఆయుధాలలో సుదర్శన చక్రం ఒకటి. లోకంలో ఎదురయ్యే ప్రతికూలతలను తన సుదర్శన చక్రంతో విష్ణువు ముక్కలు చేస్తాడని పెద్దలు చెబుతారు. హిందూ గ్రంథాల ప్రకారం, సుదర్శన చక్రం సూర్య భగవానుడి నుంచి ఉద్భవించింది. ఈ ఆయుధానికి 108 రంపం అంచులు ఉన్నాయని పురాణాల్లో పేర్కొనబడింది. అందుకే సుదర్శన చక్రాన్ని కోటి సూర్యప్రభల శక్తిని కలిగి ఉన్న శక్తింతమైన ఆయుధంగా పేర్కొంటారు.

**సుదర్శన హోమం ఎవరు చేయాలి?**

ఈ సుదర్శన హోమం పురుషులు, స్త్రీలు ఎవరైనా చేయొచ్చు.
ఈ హోమం వల్ల దుష్ట శక్తుల పీడ తొలగిపోతుంది.
బలమైన శత్రువులపై విజయం సాధించొచ్చు.
ఆరోగ్య సమస్యల నుంచి బయటపడొచ్చు.
'ఓం నమో భగవతే మహా సుదర్శనాయ దీప్తే జ్వాలాపరీతాయ సర్వదిగ్శోభనకారాయ బ్రాహ్మణేపర జ్యోతిషే హమ్ పహత్ స్వాహా

**సుదర్శన హోమం వల్ల కలిగే ప్రయోజనాలు..**

ఈ హోమం వల్ల ఐశ్వర్యం, శ్రేయస్సు పొందొచ్చు.

ఇది మనలోని హానికరమైన, విషపూరితమైన శక్తులను శుద్ధి చేయడంలో సహాయపడుతుంది. సుదర్శన హోమం చేయడం వల్ల మీరు కోరిన కోరికలన్నీ నెరవేరుతాయి. ఈ హోమం వల్ల దీర్ఘకాలిక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**సుదర్శన హోమం ఎప్పుడు, ఎక్కడ చేయాలి?**

ఈ సుదర్శన హోమాన్ని ఏకాదశి, ద్వాదశి, పూర్ణిమ రోజున చేయొచ్చు. వారంలోని ఏడు రోజులలో బుధవారం, శనివారాలలో చేయడం వల్ల సుదర్శన హోమం ప్రయోజనాలు పుష్కలంగా లభిస్తాయి. ఈ హోమాన్ని శ్రీ మహా విష్ణు దేవాలయంలో పూజారి ఆధ్వర్యంలో జరగాలి. ఒకవేళ మీ ఇంట్లో జరపాలంటే పండితులను సంప్రదించాలి.

**ఎలా చేయాలంటే..**

సుదర్శన మంత్ర జపం పఠనంతో ఈ హోమం ప్రారంభమవుతుంది.
సుదర్శనాయ నామంతో ప్రారంభమై నారాయణ కృపవ్యూహ తేజశ్చక్రాయ నామంతో ముగిసే సుదర్శన అష్టోత్తరం పారాయణ జరుగుతుంది.
హోమంలో పాల్గొన్న పూజారి మిమ్మల్ని ఆశీర్వదించడానికి దేవతల్ని పిలిచేందుకు సుదర్శన హోమ మహా సంకల్పాన్ని తీసుకుంటాడు.
పూజారి కుంభం, వరుణుడు, లక్ష్మీదేవి, నారాయణుడు, సుదర్శన దేవతలతో సహా అన్ని దేవతలను ఆవాహన చేసి షోడశోపచార ఆరాధన చేస్తారు.
ఆ తర్వాత 108 సార్లు ఆహుతితో చేసిన శ్రీ సుదర్శన షడక్షరితో హోమం ప్రారంభిస్తారు. అన్ని ఆహుతుల తర్వాత హోమం ముగింపు, పూర్ణాహుతి జరుగుతుంది. హోమంలోని భస్మాన్ని నుదుటిపైన ధరించడంతో హోమం ముగుస్తుంది.

**ఈ హోమానికి కావాల్సిన సామాగ్రి..**

సుదర్శన హోమానికి ప్రధానంగా కావాల్సింది సుదర్శన యంత్రం. దీన్ని సుదర్శన మంత్ర జపంతో పూజిస్తారు. హోమం కోసం వెన్న, మూలికలు, కొన్ని చెట్ల కర్రలతో సహా హోమ సామాగ్రి అవసరం. వీటిని శక్తివంతమైన మంత్రోచ్ఛారణలతో పాటు అగ్నిలో సమర్పించాలి. వీటితో పాటు సుదర్శన భగవానుడికి నైవేద్యాలలో పండ్లు, పువ్వులు, అగర్ బత్తీలు, నైవేద్యం ప్రసాదంగా పెట్టాలి. సుదర్శన యజమాని అయిన విష్ణువు పూజలో తులసి ఆకులు ఉండేలా చూసుకోవాలి. ఈ హోమానికి అయ్యే ఖర్చు అర్చకులు, ఇతర వస్తువులతో పాటు కలిపి మొత్తం రూ.10 వేల వరకు అవుతుంది. ఆయా ఆలయాలను బట్టి అదనపు రుసుం కూడా ఉండొచ్చు.



# అమరనాథ్ గుహల్లో ఇప్పటికీ వీడని మిస్టరీలెన్నో...!



**హిమ గిరుల్లో సంవత్సరంలో కేవలం రెండు మాసాలు మాత్రమే దర్శనమిచ్చే అమరనాథ హిమ లింగం సహజంగా వెలుస్తుందా.. అది సాక్షాత్ శివయ్య స్వరూపమేనా? కైలాస నాథుడు కొలువయ్యాడని నమ్మే అమరనాథ్ యాత్ర గురించి ఇప్పటికీ వీడని మిస్టరీలెన్నో ఉన్నాయి.. ఆ విశేషాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం...**

హిందూ మతాన్ని విశ్వసించే వారంతా పరమేశ్వరుడిని ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. శివయ్యను కొలిచే వారిలో ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కనీసం ఒక్కసారైనా అమరనాథ్ యాత్ర చేయాలని.. జమ్మూ కాశ్మీర్ హిమాలయాల్లోని అమరనాథ్ గుహల్లో మంచు రూపంలో కొలువైన కైలాసనాథుడిని దర్శించుకోవాలని శివ భక్తులు తమ ప్రాణాలను పణంగా పెట్టి మరీ వెళ్తారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 17వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. అమరనాథ్ యాత్రకు వెళ్లాలనే ఆసక్తి ఉన్నవారు అమరనాథ్ బోర్డ్ అధికారిక వెబ్‌సైట్‌లో లేదా దేశవ్యాప్తంగా ఉండే పలు బ్యాంకు శాఖల్లో తగిన రుసుము చెల్లించి తమ వివరాలను నమోదు చేసుకోవాలి. దక్షిణ కాశ్మీర్‌లోని హిమాలయాల్లో 3,880 మీటర్ల ఎత్తులో ఉండే అమరనాథ్ క్షేత్రాన్ని దర్శించుకునేందుకు ఈ ఏడాది జులై 1వ తేదీ నుంచి యాత్ర ప్రారంభం కానుంది. ఆగస్టు 31వ తేదీన ఈ యాత్ర ముగియనుంది. అంటే మొత్తం 62 రోజుల పాటు ఈ అమరనాథ్ యాత్ర కొనసాగింది. ఇదిలా ఉండగా అమరనాథ్ యాత్ర గురించి ఇప్పటికీ అంతుచిక్కని రహస్యాలెన్నో అలానే ఉండిపోయాయి. ఎంత టెక్నాలజీ పెరిగినా.. వాటి గురించి తెలుసుకునేందుకు ఎంత ప్రయత్నించినా ఎవ్వరికీ సాధ్యపడలే. ఈ సందర్భంగా అమరనాథ్ యాత్ర గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**అప్పటి పావురాలు ఇప్పటికీ సజీవంగా..**

హిందూ పురాణాల ప్రకారం, కైలాసనాథుడు అమరనాథ్ గుహలోనే పార్వతీ దేవికి 'అమరత్వం' మంత్రాన్ని వివరించాడు. పరమేశ్వరుడు పార్వతీదేవికి అమరత్వం గురించి వివరించే సమయంలో ఆ గుహలో రెండు పావురాలు కూడా ఆ మంత్రాన్ని విన్నాయి. అందుకే ఈ జంట పావురాలు ఇప్పటికీ అదే గుహలో సజీవంగా ఉన్నాయి. శివయ్య చెప్పే 'అమరత్వం' రహస్యం విన్న వారికి మరణం అనేది ఎప్పటికీ సంభవించదు.పరమేశ్వరుడు మూడో కన్ను తెరవడం వల్ల ఏర్పడిన అగ్ని వల్ల ఈ గుహ ఏర్పడిందని పురాణాల ద్వారా తెలుస్తోంది. ఇక్కడ ఉండే శివలింగం సహజంగానే పెరుగుతుంది. అందుకే ఈ లింగాన్ని 'స్వయంభూ లింగం' అని అంటారు. పరమేశ్వరుడు భూమి, నీరు, గాలి, నిప్పు, ఆకాశం అనే పంచ భూతాలను ఇక్కడే వదిలిపెట్టారని, అందుకే ఈ ప్రాంతాన్ని 'పంచతరణి' అని కూడా పిలుస్తారని స్థల పురాణంలో ప్రస్తావించబడింది. పరమశివుడు అమరనాథ్ గుహలో జలరూపంలో దర్శనమిస్తాడని భక్తులు నమ్ముతారు. ఈ హిమ లింగాన్ని దర్శించుకునేందుకు ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు విచ్చేస్తారు.

**ఇప్పటికీ మిస్టరీనే..**

అమరనాథ్ గుహకు చేరుకునే ఆరు కిలోమీటర్ల దూరంలో ఐదు ప్రాంతాలను పంచభూతాల పేర్లతో పిలుస్తారు. అమరనాథ్ వద్ద ప్రవేశించే పంచ(ఐదు) నదులు... శివయ్య జటాజూటం నుంచి ప్రవహించాయని నమ్ముతారు. అమరనాథ్ గుహలోని శివ లింగం దగ్గర నుంచి ఎప్పుడూ నీరు ప్రవహిస్తూనే ఉంటుంది. ఈ నీరు ఎక్కడి నుంచి ప్రారంభమవుతుంది... ఎలా వస్తుందనేది ఇప్పటికీ మిస్టరీగానే మిగిలిపోయింది. ఈ అమరనాథ్ గుహ సుమారు 5 వేల సంవ్సరాల కంటే పురాతనమైనది.

**ఎలా చేరుకోవాలంటే..**

అమరనాథ్ గుహ సాగర మట్టానికి సుమారు 3,800 మీటర్ల ఎత్తులో ఉంటుంది. జమ్మూ నగరానికి 178 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. రైలు లేదా బస్సుల్లో వచ్చేవారు జమ్మూలో దిగి బస్సు లేదా క్యాబ్ ద్వారా 373 కిలోమీటర్ల దూరంలో ఉన్న బల్తాల్ లేదా 260 కిలోమీటర్ల దూరంలో ఉన్న పహల్గామ్‌కు చేరుకోవాలి. బల్తాల్ నుంచి అమరనాథ్ చేరుకునేందుకు ఒకట్రెండు రోజులు ట్రెక్కింగ్ చేయాల్సి ఉంటుంది. పహల్గామ్ వెళ్లాలంటే దాదాపు 36 నుంచి 48 కిలోమీటర్ల వరకు ట్రెక్కింగ్ చేయాలి. ఈ మార్గంలో ట్రెక్కింగుకు సుమారు 3 నుంచి 5 రోజుల సమయం పడుతుంది.

# అక్కడ కొలువైన అమ్మవారికి శిరస్సు ఉండదు.. ఎందుకో తెలుసా...

**సాధారణంగా మనం ఏ గుడికి వెళ్లినా దేవుడి విగ్రహాలు దర్శనమిస్తుంటాయి. ఆ విగ్రహానికి శిరస్సు నుంచి పాదాల వరకు పూర్తి రూపం కనిపిస్తుంది. కానీ విశాఖ జిల్లాలోని ఆ గుడిలో మాత్రం అమ్మవారికి శిరస్సు ఉండదు.. ఇంతకీ అక్కడ అమ్మవారికి శిరస్సు ఎందుకు ఉండదు.. అందుకు గల కారణాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం... మనలో ఎవరైనా గుడికి వెళ్తే ఎవరైనా కొబ్బరికాయ కొట్టడం, పండ్లను, పువ్వులను, చీరలను, పట్టు బట్టలను, నైవేద్యాల వంటి వాటిని సమర్పించడం చూస్తూ ఉంటాం. అలాగే ప్రతి ఆలయంలోనూ విగ్రహానికి శిరస్సు నుంచి పాదాల వరకు పూర్తి రూపం ఉంటుంది. కానీ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ జిల్లాలో మాత్రం కొలువైన అమ్మవారి విగ్రహానికి శిరస్సు అనేదే ఉండదు. ఆ స్థానంలో ఓంకారం అనే రూపంలో దర్శనమిస్తుంది. విచిత్రం ఏంటంటే.. ఈ ఆలయంలో కొలువైన అమ్మవారి పాదాల దగ్గర శిరస్సు ఉంటుంది.**

ఈ అమ్మవారికి కేవలం బిందెడు పసుపు నీళ్లను సమర్పించుకుంటే చాలు.. భక్తుల కోరికలన్నీ తీర్చేస్తుందని చాలా మంది నమ్ముతారు. ఈ సందర్భంగా అంతటి విశిష్టత ఉన్న శ్రీ ఎరుకుమాంబ ఆలయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడుంది.. ఈ అమ్మవారి ప్రత్యేకతలేంటి.. ఇక్కడ అమ్మవారి శిరస్సు ఎందుకని పాదాల దగ్గర ఉంటుంది.. ఈ అమ్మవారికి పసుపు నీళ్లను మాత్రమే ఎందుకు సమర్పిస్తారనే పూర్తి విశేషాలను ఇప్పుడు తెలుసుకుందాం...

హిందూ పురాణాల ప్రకారం, అమ్మలగన్న అమ్మ ఆది పరాశక్తిగా పరిగణిస్తారు. అమ్మవారికి అనేక రూపాలున్నాయి. అమ్మవారు ఒక్కో గ్రామంలో ఒక్కో రూపంలో కొలువై ఉంటారు. అంతేకాదు అమ్మవారు కొన్ని ప్రాంతాల్లో స్వయంభువుగా వెలిసి భక్తుల కోరికలను తీరుస్తూ మనకు దర్శన భాగ్యం కలిగిస్తారు. అలాంటి అమ్మవారిలో ఒకరే విశాఖపట్నం జిల్లా అక్కయ్యపాలెం సమీపంలోని దొండపర్తిలో వెలసిన శ్రీ ఎరుకుమాంబ అమ్మవారు. ఈ అమ్మవారు మూడో శతాబ్దంలో వెలిసినట్లు పెద్దలు చెబుతారు. కేవలం విశాఖ వాసులకే కాకుండా ఉత్తరాంధ్రలోనే ఈ అమ్మవారిని సత్యం చెప్పే తల్లిగా శ్రీ ఎరుకుమాంబను కొలుస్తారు.

**మే నెలలో పుట్టిన వ్యక్తులు మొండిగా ఉంటారా?**
**వీరి లక్షణాలు ఎంత విభిన్నంగా ఉంటాయో చూడండి...**

**గౌరీ స్వరూపంగా..**

ఇక్కడ కొలువై ఉన్న అమ్మవారి వెనుక భాగంలో శ్రీ చక్రం ఉందని భక్తులు చెబుతారు. ఈ అమ్మవారిని గౌరీ స్వరూపంగా భావిస్తారు. ఒకప్పుడు రైల్వేస్టేషన్ పక్కనే ఉన్న వైర్‌లెస్ కాలనీలో ఎరుకుమాంబ అమ్మవారు పూజలందుకునే వారని స్థానికులు చెబుతున్నారు. అయితే రైల్వేస్టేషన్ నిర్మాణ సమయంలో ఆ గ్రామాన్ని వదిలి అందరూ వెళ్లిపోయారు. ఆ సమయంలో అమ్మవారిని గ్రామస్తులందరూ అక్కడే వదిలేసి వచ్చారు. అయితే భక్తులు ఎక్కడ ఉంటారో.. తాను అక్కడే ఉంటానని అమ్మవారికి కొందరికి కలలో కనిపించి చెప్పారని స్థానికులు చెబుతుంటారు.

**శిరస్సు ఎందుకు ఉండదంటే..**

స్థానికులు తెలిపిన వివరాలు, స్థల పురాణం ప్రకారం.. గౌరీ స్వరూపమైన ఈ అమ్మవారి విగ్రహాన్ని ఎద్దులబండి మీద ఉంచి తీసుకొస్తున్నప్పుడు.. అది ఆగిన చోట అమ్మవారికి ఆలయం కట్టాలని అప్పటి పెద్దలు నిర్ణయించుకున్నారట. ఆ సమయంలోనే అమ్మవారి విగ్రహం నుంచి శిరస్సు వేరు పడిందట. అలా వేరు పడిన శిరస్సు అతికించేందుకు ప్రయత్నించినా అస్సలు సాధ్యపడలేదట. ఆ సమయంలో భక్తులు అమ్మవారిని వేడుకొంటుండగా.. తన కాళ్ల దగ్గరే శిరస్సు పెట్టి.. కంఠం దగ్గర పసుపు నీళ్లు పోస్తే చాలు చల్లని దీవెనలు అందిస్తానని ఎరుకుమాంబ అమ్మవారు భక్తులకు చెప్పారట. అప్పటి నుంచి ఆ గుడికి వెళ్లిన ప్రతి ఒక్కరూ బిందెడు నీళ్లను సమర్పించుకుంటూ తమ మొక్కులు తీర్చుకుంటున్నారు. కలియుగంలో ప్రజల సంక్షేమాన్ని కోరుతూ వెలసిన దేవతల్లో ఎరుకుమాంబ ఒకరు. ఈ అమ్మవారికి బుధవారం రోజున పవిత్రమైన పసుపు నీళ్లను ఎవరైతే సమర్పిస్తారో.. వారి కోరిన కోరికలన్నీ కచ్చితంగా తీరుతాయని నమ్ముతారు. అందుకే ఉత్తరాంధ్రతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా ఇక్కడ కొలువై ఉన్న అమ్మవారికి స్నానోత్సవ వేడుకలలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందుతారు. అంతేకాదు వివాహ సమస్యలతో ఇబ్బంది పడే వారు కళ్యాణ యోగం పొందుతారని చాలా మంది నమ్ముతారు.





# గుడిలో తీర్థం ఎలా తీసుకోవాలి...

**తీర్థాన్ని తీసుకునేటప్పుడు ఎలాంటి నియమాలను పాటించాలంటే... తీర్థం తీసుకునే పద్ధతులు..**
**తీర్థాన్ని తీసుకున్నాక తలకు చేత్తో రాయకండి.. తీర్థం తీసుకునే వేళ ఈ తప్పులు చేయకండి..**



హిందూ మత విశ్వాసాల ప్రకారం, భగవంతుడిని ఆరాధించడం పూర్తయిన తర్వాత తీర్థం తీసుకోవడాన్ని పుణ్య కార్యంగా భావిస్తారు. అందుకే ఏ గుడికి వెళ్లినా ప్రతి ఒక్కరూ పండితుల నుంచి పవిత్ర జలాన్నీ స్వీకరిస్తారు. ఈ తీర్థాన్ని హస్త గోకర్ణ ముద్ర వేసి తీసుకుంటూ ఉంటారు. ఈ ముద్రలో బొటనవేలు చూపుడువేలిని నియంత్రిస్తుంది. చివరి మూడు వేళ్లు మాత్రమే ముందుకు సాగుతాయి. ఈ ముద్రలో భక్తులందరూ భగవంతుని పవిత్ర జలాన్ని తీసుకుని నోటిలో వేసుకోవాలి. తీర్థం తీసుకునేటప్పుడు కొద్దిగానే తీసుకోవాలి. ఈ సందర్భంగా తీర్థాన్ని ఇలాగే ఎందుకు తీసుకోవాలి.. ఆలయంలో తీర్థం తీసుకునే విధానాలు.. తీర్థానికి ఉన్న ప్రాముఖ్యతలేంటో ఇప్పుడు తెలుసుకుందాం...

**తీర్థాన్ని ఎన్నిసార్లు తీసుకోవాలి..**

హిందూ గ్రంథాల ప్రకారం, ఇంట్లో అయినా, ఆలయంలో అయినా పూజ చేసిన తర్వాతే తీర్థాన్ని తీసుకోవాలి. ఇంట్లో అన్నం తినే అవకాశం లేనివారు మూడుసార్లు తీర్థం చేసుకోవాలి. అదే గుడికి వెళ్లినప్పుడు ఒకసారి మాత్రమే తీర్థాన్ని తీసుకోవాలి. ఏకాదశి రోజున ఉపవాసం ఉండే భక్తులందరూ, ఉపవాసం తర్వాతి రోజు సూర్యోదయం వేళ మరోసారి తీర్థం తీసుకోవాలి. అప్పుడే మీ ఉపవాసం ముగింపును సూచిస్తుంది. మీ ఇంట్లో సత్యనారాయణ వ్రతం జరుగుతున్న సమయంలో, ఉదయం పూజ చేసిన వెంటనే పవిత్ర జలాన్ని తీసుకోరాదు. అయితే మహాపూజ లేదా శ్రాద్ధం తర్వాత, సత్యనారాయణ కథ వినడానికి ముందు తీర్థ జలాన్ని తీసుకోవాలి.తీర్థాలలో నాలుగు రకాలుంటాయి. అందులో మొదటి జల తీర్థం.. రెండోది కషాయ తీర్థం.. మూడోది పంచామృత తీర్థం, నాలుగో పానక తీర్థం.. వీటితో పాటు తులసి తీర్థం, బిల్వ తీర్థం, పచ్చకర్పూర తీర్థాలను ప్రత్యేక సందర్భాల్లో పంచుతారు. వీటిని సేవించడం వల్ల మానసిక ప్రశాంతత ఏర్పడుతుంది.జల తీర్థం తీసుకుంటే అకస్మాత్తుగా మరణం సంభవించకుండా, అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అంతేకాదు సకల పాపాలన్నీ తొలగిపోతాయి. మీ వ్యక్తిగత జీవితంలో శుభ ఫలితాలొస్తాయి.కషాయ తీర్థాన్ని ఎక్కువగా రాత్రి పూజ పూజ చేసిన తర్వాత భక్తులకు పంచుతారు. ఈ తీర్థాన్ని స్వీకరించిన వారికి ఆరోగ్య పరంగా ఎలాంటి సమస్యలు ఉండవు. పంచామృత అభిషేకం చేసిన తీర్థం స్వీకరించడం వల్ల మనం చేసే ప్రయత్నాలన్నీ విజయవంతంగా పూర్తవుతాయి. చివరగా పానక తీర్థం స్వీకరించడం వల్ల అన్ని రంగాల్లో విజయం సాధిస్తారు. ఈ తీర్థాన్ని నరసింహ స్వామి ఆలయాల్లో ఎక్కువగా పంచుతారు.

మనలో చాలా మంది కుడి చేత్తో తీర్థం తీసుకున్న వెంటనే.. ఆ చేతిని తలపై రాసుకుంటూ ఉంటారు. అయితే అలా ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదు. ఎందుకంటే తలపై బ్రహ్మదేవుడు ఉంటాడు. మన ఎంగిలి చేతిని బ్రహ్మకు అర్పించిన వారవుతాం. అలాగే తీర్థం తాగేటప్పుడు శబ్దం రాకుండా చూసుకోవాలి.

# బాల్యం కోసం.. రోబోటిక్స్!








సాంకేతికత ముద్దుబిడ్డలు రోబోలు. రెస్టారెంట్, సినిమా థియేటర్, ఆఫీస్, ఫ్యాక్టరీ ప్రతిచోటా రోబోలదే రాజ్యం. సరిహద్దులలోనూ వాటిదే పహారా. సాంకేతిక రంగంలో వస్తున్న ఈ పెనుమార్పులను పదేండ్ల క్రితమే గుర్తించారు హైదరాబాద్‌కు చెందిన దేవులపల్లి ప్రసూన. 'టిక్స్ రోబోటిక్స్' అనే సంస్థను స్థాపించి బాల్యానికి సాంకేతిక శిక్షణ అందిస్తున్నారు.

సాంకేతికత ముద్దుబిడ్డలు రోబోలు. రెస్టారెంట్, సినిమా థియేటర్, ఆఫీస్, ఫ్యాక్టరీ ప్రతిచోటా రోబోలదే రాజ్యం. సరిహద్దులలోనూ వాటిదే పహారా. సాంకేతిక రంగంలో వస్తున్న ఈ పెనుమార్పులను పదేండ్ల క్రితమే గుర్తించారు హైదరాబాద్‌కు చెందిన దేవులపల్లి ప్రసూన. 'టిక్స్ రోబోటిక్స్' అనే సంస్థను స్థాపించి బాల్యానికి సాంకేతిక శిక్షణ అందిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులనూ రోబో విద్యలో రాటుదేలుస్తున్నారు.

**ఆ అనుభవాలు ఆమె మాటల్లోనే..**

మాది హనుమకొండ. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి మైక్రో బయాలజీలో పీజీ చేశాను. పెండ్లి తర్వాత మా ఆయన రవికుమార్ అమెరికా వెళ్లారు. ఆయనతోపాటు నేనూ బయల్దేరాను. నాలుగేండ్లపాటు అక్కడే ఉన్నాం. మా పిల్లలు.. సుహాస్, ఆర్ణవ్ చదువుకుంటున్న స్కూల్‌లోనే వలంటీర్‌గా చేశాను. అక్కడి విద్యార్థులు రోబోటిక్స్‌లో చాలా ముందుంటారు. ఆ స్థాయి పరిజ్ఞానాన్ని మన పిల్లలకూ అందించాలనిపించింది. స్వదేశంపై మమకారంతో 2011లో భారత్ తిరిగొచ్చేశాం. హైదరాబాద్‌లోని మియాపూర్‌లో ఉంటున్నాం. అమెరికా నుంచి వస్తూ ఓ రోబో తీసుకొచ్చాను. రోబోటిక్స్ నిపుణుల సహకారంతో ఏడాదిపాటు రోబోల పనితీరు అధ్యయనం చేశాను. నా పిల్లలకు రోబోటిక్స్‌పై అవగాహన కలిగించేందుకు మంచి సంస్థల కోసం చాలా ప్రయత్నించారు. ఎక్కడా కనిపించలేదు. దీంతో ఆ బాధ్యత నేనే తీసుకున్నాను. వాళ్లకు గురువుగా మారాను. కొద్దిరోజులకే ఆ శాస్త్రం మీద వాళ్లు పూర్తి పట్టు సాధించారు. అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటారు. ఓ ఎగ్జిబిషన్‌లో ఐటీ మంత్రి కేటీఆర్ కూడా నన్ను ప్రశంసించారు. రోబోటిక్స్‌ను పదిమందికీ చేరువ చేయమని ప్రోత్సహించారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితో 2016లో 'టిక్స్ రోబోటిక్స్' పేరుతో శిక్షణ సంస్థను ప్రారంభించాను.

**ఇరవై వేలమందికి పైగా..**

ప్రతి చిన్నారిలో నిగూఢంగా ఉన్న ప్రతిభను వెలికితీసి.. రోబోటిక్స్‌పై లోతైన పరిజ్ఞానాన్ని పెంపొందించడమే మా సంస్థ లక్ష్యం. ఇందులో భాగంగా వినూత్నమైన రోబోలకు ప్రాణం పోశాం. ఇక్కడ రూపుదిద్దుకున్న ప్రతి రోబో ప్రత్యేకమైందే. ఆరేండ్లు పైబడిన ఎవరైనా మా దగ్గర శిక్షణ తీసుకోవచ్చు. సొంతంగా రోబోలను ఆవిష్కరించవచ్చు.

ఈ ఏడేండ్లలో 20వేల మందికిపైగా శిక్షణ ఇచ్చాం. స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లోనూ రోబోటిక్స్‌పై అవగాహన పెంచుతున్నాం. వివిధ పోటీల కోసం పిల్లలతో ఇప్పటివరకూ రెండొందలకు పైగా రోబోలను తయారు చేయించాం. 'టిక్స్ రోబోటిక్స్'లో శిక్షణ పొందిన ఎంతోమంది పిల్లలు అంతర్జాతీయ వేదికలపై ప్రతిభ చూపుతున్నారు. అమెరికా, యూకే తదితర దేశాలలో శిక్షణ తీసుకున్న వారితో పోటీపడి మరీ, మనవాళ్లు గెలవడం సంతోషంగా అనిపిస్తున్నది. కార్పొరేట్ స్కూళ్ల పిల్లలను వెనక్కి నెట్టి మియాపూర్, మదీనాగూడ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తున్నారు. ఇది ఎంతో మంచి పరిణామం. ఈ మార్పు గ్రామాల వరకూ విస్తరించాలి. పల్లెలు సైతం రోబోలను ఆవిష్కరించే రోజు రావాలి.

**వీహబ్ మద్దతు ..**

మా ప్రయత్నానికి వీహబ్ పూర్తి మద్దతు పలికింది. నెట్‌వర్కింగ్, మెంటర్‌షిప్ నా వ్యాపార విస్తరణకు దోహదపడ్డాయి. అనేక ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, ఐటీ కంపెనీలలో సెమినార్‌లు నిర్వహించే అవకాశాలనూ కల్పించింది. ఇక్కడితో ఆగకుండా.. విదేశాలకు విస్తరించాలన్నది నా సంకల్పం. మహిళ కెరీర్‌ను, కుటుంబ బాధ్యతలను వేరువేరుగా చూడాలి. రెండిటికీ సమన్యాయం చేయాలి. ఇదే నా సలహా.

## రామ్మా చిలుకమ్మా..





చిలుక పలుకులు, అతివ కులుకులు.. దేనికదే ముచ్చటగా ఉంటాయి. ఆ చిలుకమ్మ అందాలను కలికి ఆభరణాలుగా మారుస్తున్నారు నేటి డిజైనర్లు. అందుకు తగ్గట్టు అమ్మాయిలు కూడా.. రామ్మా చిలుకమ్మా అంటూ ఆ నగల పట్ల ప్రేమ మొలకల్ని మొలిపిస్తున్నారు. చిలుక పలుకులు, అతివ కులుకులు.. దేనికదే ముచ్చటగా ఉంటాయి. ఆ చిలుకమ్మ అందాలను కలికి ఆభరణాలుగా మారుస్తున్నారు నేటి డిజైనర్లు. అందుకు తగ్గట్టు అమ్మాయిలు కూడా.. రామ్మా చిలుకమ్మా అంటూ ఆ నగల పట్ల ప్రేమ మొలకల్ని మొలిపిస్తున్నారు. అంతేకాదు, చిటారుకొమ్మన గుసగుసలాడే గువ్వల జంటలు, చిగురుటాకుల మీద సందడి చేసే చిట్టిపిట్టలు.. ఇప్పుడు సొమ్ముల్లో అమరిపోతున్నాయి. 'బర్డ్ ఇన్‌స్పైర్డ్ జువెలరీ' రామచిలుకంత రమ్యంగా అగుపిస్తున్నాయి.చిలుక జోస్యం.. రేపటిని తెలిపే ఓ నమ్మిక. చిలుక కొరికిన జాంపండు.. ఇష్టమైన వారికి తియ్యని కానుక. ఇక, చిలుకమ్మ నగలు కలికి చిలుకల కొలికికి అందమైన జోడీ. అతివ ముస్తాబులో ఇన్నాళ్లూ అగ్రతాంబూలం అందుకున్న నెమలి సొగసుల్ని తోసిరాజని, చిలుకలూ, గువ్వలూ ఆమె కంఠసీమలో కువకువలాడు తున్నాయి. నాజూకు వేళ్లమీద నాట్యమాడుతున్నాయి. కర్ణాభరణాలుగా కనువిందు చేస్తున్నాయి. రంగురంగుల పక్షిరాజ్యానికి ఇప్పుడామె రారాణి. పంచవన్నెల చిలుకలన్నీ ఆమె చెలికత్తెలు. వాటి చిన్నెలన్నీ చిత్రికబట్టి ఆమెను అలంకరించే పనిలో డిజైనర్లు మునిగిపోయారు.'ప్యారట్ జువెలరీ', 'బర్డ్ ఇన్‌స్పైర్డ్ జువెలరీ' పేరిట వస్తున్న ఆభరణాలన్నీ అలా ఆమె కోసం ఆవిష్కరించినవే. ఈ తరహా నగల్లో నెక్లెస్‌లు, గొలుసులు మొదలు చెవిదుద్దులు, లాకెట్లు, ఉంగరాలు, బ్రూచ్‌లు.. ఇలా ఎన్నో రకాలు ఉంటున్నాయి. బంగారంతో చేసినవీ, వజ్రాలు పొదిగిన వాటితో పాటు రంగురంగుల ఎనామిల్‌తో రూపొందించిన ఫ్యాన్సీ నగలూ, స్వరోవ్‌స్కీలాంటి విల ువైన రాళ్లతో చేసిన ముచ్చటైన సొమ్ములూ తయారవుతున్నాయి. నల్లపూసల్లోనూ విహంగాల సోకు విందుచేస్తున్నది. మొత్తానికి చిటారు కొమ్మన చిలుకమ్మా అమ్మాయి నగలో కులుకమ్మా అన్న చందంగా అందాల నగలు ముస్తాబవుతున్నాయి.



# సాహసమే ఆమె పంథా..



%మహిళలు సైన్యంలో తమను తాము నిరూపించుకునే అవకాశాలను దాదాపు పదేళ్ల న్యాయపోరాటం తర్వాత దక్కించుకున్నారు. ఇటీవల సుప్రీంకోర్టు మహిళలకు పర్మినెంట్ కమిషన్ పొందే అవకాశం కల్పించాలని చరిత్రాత్మక తీర్పును వెలువరించింది. మహిళా అధికారులకు అనుకూలంగా ఈ తీర్పు రావడం వెనుక ఒక ప్రతిభావంతురాలి కృషి ఉంది. ఆమే ఐశ్వర్యా భాటి. న్యాయవిద్యలో బంగారు పతక గ్రహీత కూడా.. న్యాయస్థానంలో మరో లాయర్ మీనాక్షి లేఖితో కలిసి ఆమె ఈ కేసును వాదించారు. తాజాగా వచ్చిన తీర్పుతో మహిళలు ఆయా విభాగాల్లో కమాండ్ హోదా పొందేందుకు పోటీపడే అవకాశం కూడా లభించింది. దాదాపు 2003 నుంచి మొదలైన ఈ న్యాయపోరాటంలో మహిళలు ఎక్కడా తగ్గలేదు. ఫలితంగా వారు సైన్యంలో శాశ్వత ఉద్యోగాలు పొందేందుకు అవకాశం లభించింది. ఒకప్పుడు షార్ట్ సర్వీస్ కమిషన్ ద్వారా 14 సంవత్సరాలు ఉద్యోగం చేసి సైన్యం నుంచి బయటకు వచ్చాక మరో ఉద్యోగం కోసం వెతుక్కోవాల్సిన పరిస్థితి ఉండేది. కానీ తాజాగా వచ్చిన తీరు అమలైతే పర్మినెంట్ కమిషన్ మానసికంగా, శారీరకంగా సిద్ధమై అవకాశాలను అందిపుచ్చుకుని శాశ్వత ఉద్యోగం పొందవచ్చు. మహిళా అధికారుల తరఫున ఆమె వాదనలో దిట్ట..సంప్రదాయ రాజ్‌పుత్ కుటుంబానికి చెందిన ఐశ్వర్యకు వివాహం తర్వాత కూడా అత్తింటి నుంచి ప్రోత్సాహం లభించింది. దీంతో ఆమె ఇద్దరు పిల్లల ఆలనాపాలనా చూసుకుంటూనే ప్రాక్టీస్ కొనసాగిస్తోంది. ఇరవై సంవత్సరాల న్యాయవాద వృత్తిలో ఆమె 'ఆధార్ చట్టబద్ధత', వాయుసేనలో మహిళలకు సమానహక్కులు వంటి ప్రతిష్టాత్మక కేసులను వాదించింది.లక్ష్యశుద్ధి ఉంటేనే.. గమ్యాన్ని చేరుకోగలం.. ఎగరడానికి రెక్కలు ఒక్కటే సరిపోవు.. తగిన సాహసం కూడా ఉండాలి.. అని ప్రముఖ న్యాయవాది ఐశ్వర్యా భాటి సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన తరువాత చెప్పిన మాటలు. ఆమె పేరు సుప్రీం కోర్టులో తరచూ మార్మోగిపోతుంటుంది.

న్యాయవాద వృత్తిలో మహిళలు పెద్దగా రాణించలేరని ఎవరైనా అనుకుంటే గనుక ఈమె వాదించేటప్పుడు చూస్తే ఆ అపోహలు పటాపంచలైపోతాయి.

భాటి మాటల్లోనే ఆత్మవిశ్వాసం తొణికసలాడుతుంది. నిర్మాణాత్మకంగా ఆమె వాదనలకు ఎవరైనా ఫిదా అయిపోతారు. అంతర్జాతీయ న్యాయస్థానంలో కులభూషణ్ జాదవ్ కేసు వాదించే ప్యానల్‌లో కూడా భాటి సభ్యురాలు. సైనిక దళాల ప్రత్యేక అధికారాల చట్టంపై అభ్యంతరం చెబుతూ దాఖలైన కేసులోనూ దళాల తరఫున ఆమే వాదించారు. తాజాగా మహిళా ఎన్ఎస్‌సీ అధికారులకు పర్మినెంట్ కమిషన్ ఇవ్వాలంటే ఢిల్లీ హైకోర్టు 2010లో ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ కేంద్రం దాఖలు చేసిన పిటిషన్‌పై మహిళా అధికారులకు అనుకూలంగా వాదించారు. ఈ కేసులో మహిళా అధికారులకు అనుకూలంగా సుప్రీం తీర్పు వెలువరించింది. దీంతో సైనిక దళాల్లో నిర్దేశించిన విభాగాల్లో 'కమాండ్ హోదా' పోస్టుల్లో నియామకానికి వీలు కల్పించడం వల్ల పురుష అధికారుల తరహాలో మహిళా అధికారులూ కంపెనీ, బెటాలియన్ వంటి విభాగాలకు నాయకత్వం వహించడానికి వీలవుతుంది.

ఐశ్వర్య చిన్న వయస్సుల్లోనే మంచి పేరు తెచ్చుకున్నారు. జోథ్‌పూర్‌లో ఓ న్యాయవాదుల కుటుంబంలో జన్మించింది ఐశ్వర్య. తండ్రి సుప్రీంకోర్టులో న్యాయవాది. ఆమె సోదరుడు పుష్పేందర్ సింగ్ రాజస్థాన్ హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేస్తున్నారు. దీంతో ఐశ్వర్య కూడా న్యాయవిద్య వైపే మళ్లారు. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో క్యాంపస్ లా సెంటర్ నిర్వహించిన 'ఆల్ ఇండియా మూట్ కోర్టు' పోటీలో 'బెస్ట్ స్టూడెంట్ అడ్వకేట్'గా నిలిచింది ఐశ్వర్య. జై నారాని వ్యాస్ విశ్వవిద్యాలయంలో న్యాయవిద్యలో బంగారు పతకం సాధించింది. 1999లో ఢిల్లీ హైకోర్టులో ప్రాక్టీస్ ప్రారంభించింది.గతేడాది మార్చిలో సుప్రీంకోర్టు ఈమెను సీనియర్ అడ్వకేట్‌గా ప్రమోట్ చేసింది. రాజస్థాన్ నుంచి ఈ ఘనత సాధించిన తొలి మహిళ ఈమే కావడం విశేషం. అప్పటికే 2017 నుంచి ఉత్తరప్రదేశ్ అడ్వకేట్ జనరల్‌గా పనిచేస్తున్నారు. అంతేకాదు సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ సెక్రటరీగా కూడా రెండు పర్యాయాలు పనిచేసింది. 'న్యాయవాద వృత్తిలో విజయాన్ని ఎప్పుడూ డబ్బుతో కొలవకూడదు. ప్రజల జీవితాల్లో వారు తెచ్చిన మార్పుతో కొలవాలి' అని చెబుతోంది ఐశ్వర్య.

# పోలీస్ టైలర్స్!




రండి.. వచ్చి చూడండి. చూసి నేర్చుకోండి. కత్తిరించడం కష్టం కాదు. నేర్చుకుంటే రానిది లేదు. కుట్టు మెషీన్ మీద కాలు పెట్టండి. మీ కాళ్ల మీద మీరు నిలబడండి. పైసలు సంపాదించండి. పదింతలు సంతోషంగా జీవించండి.. అంటూ పేదింటి ఆడబిడ్డల్ని ఆహ్వానిస్తున్నారు రాచకొండ పోలీసులు. పోలీస్ స్టేషన్ ఆవరణలో కుట్టుపని నేర్పుతున్నారు.చదువు లేదు. పని నైపుణ్యం తెలియదు. ఇంట్లో ప్రోత్సాహం అంతంతమాత్రమే. స్థానికంగా అవకాశాలూ లేవు. ఇలాంటి పరిస్థితుల్లో నాలుగు గోడల మధ్య బతుకీడ్చే మహిళల జీవితాల్ని అధ్యయనం చేయడానికి రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ (ఆర్‌కేఎస్‌కే) సభ్యులు పహాడీషరీఫ్, బాలాపూర్‌లో ఇల్లిల్లూ తిరిగారు. సర్వే చేశారు. సలీమా (షీ టీమ్స్ డీసీపీ), లతా రామసుబ్రహ్మణ్యం (ఇన్ఫోసిస్), పోలీసు అధికారులు నిఖత్, సావిత్రి, వలంటీర్లు జయప్రకాశ్ రాజు, నందిత, కమల్, అమిత్ మరికొందరు ఆ గణాంకాలను విశ్లేషించారు. ఫలితాలు హృదయాలను కదిలించేలా ఉన్నాయి. దాదాపు 1200 కుటుంబాల్లో దారిద్ర్యం తాండవిస్తున్నది. ఏ ఇంటికి వెళ్లినా నలుగురు, అయిదుగురు పిల్లలు. సంపాదించేది మాత్రం ఒక్కరే. చిన్న గదిలో గంపెడు కుటుంబం. ఆ పేదింటిలో మగ్గే తల్లులకు ఉపాధి చూపిస్తామని రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ భరోసా ఇచ్చింది.

**సంకల్పానికి పరీక్ష**

ఒక అడుగు ముందుకుపడింది. మరో అడుగు ముందుకేస్తే వాళ్ల జీవితాలూ వేగంగా మారిపోతాయని (అప్పటి) రాచకొండ పోలీస్ కమిషనర్ మహేశ్ భగవత్ భావించారు. అందుకు అవసరమైన బడ్జెట్ కేటాయించారు. అమలు బాధ్యత సలీమా (డీసీపీ, షీటీమ్స్), కరుణాకర్ రెడ్డి (షీ టీమ్స్, ఎస్ఐ)కి అప్పగించారు. పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో రేకుల షెడ్డు వెలిసింది. అందులో పది కుట్టు మెషీన్లు, కుర్చీలు, లైట్లు, ఫ్యాన్లతో 'ఉమెన్ ఎంపవరింగ్ రూరల్ యాస్పిరెంట్స్ (షీఎరా)' కుట్టుపని శిక్షణ కేంద్రం సిద్ధమైంది. 4 అక్టోబరు 2022న శిక్షణ మొదలైంది. కుట్టుపని నేర్చుకునేందుకు 36 మంది వచ్చారు.

కానీ ఎవరు బోధిస్తారు? శిక్షణ కోసం ఇద్దరు ఇన్‌స్ట్రక్టర్లను నియమించారు. 'నాలుగు రోజుల్లోనే ఒక రకం దుస్తులు కుట్టడం నేర్పిస్తాం' అని చెబుతారు ఇన్‌స్ట్రక్టర్ అమీనా బేగం.'మొదటి రెండు రోజులు మార్కింగ్ నేర్పిస్తాం. తర్వాత కత్తిరించడం ప్రాక్టీస్ చేయిస్తాం. ఇక కుట్టడం అనేది మెషీన్ తొక్కినంత సులభం! చక్రం ఎంత స్పీడ్‌గా తిరిగితే డ్రెస్ అంత తొందరగా రెడీ అయిపోతుంది! ఆ తర్వాత మరో డ్రెస్ కోసం మార్కింగ్ నేర్పిస్తాం. ఇలా కుర్తా, పైజమా, పటియాలా, అంబ్రెల్లా టాప్, జాకెట్లు, పరికిణీలు, గౌన్లు, ఫ్రాక్‌లు కుట్టడం అలవాటు చేస్తాం. చివర్లో డీఆర్‌డీఏ అధికారులు టైలరింగ్ టెస్ట్ పెట్టారు. అందరూ పాసయ్యారు!' అని మొదటి బ్యాచ్ ముచ్చట్లు చెప్పారు అమీనా బేగం. ఉత్తీర్ణులకు సర్టిఫికెట్‌తోపాటు ప్రభుత్వమే ఉచితంగా కుట్టు మెషీన్లు ఇచ్చింది! వాళ్లంతా ఇప్పుడు ఇంటి దగ్గరే నాలుగు రూపాయలు వెనకేసుకుంటున్నారు.

**చిన్న కుటుంబం..**

కుట్టుపని శిక్షణ కోసం వచ్చే యువతుల కుటుంబాల్లో.. ఆటోడ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు, పెయింటర్లుగా పనిచేస్తున్నవారే ఎక్కువ. కొంతమంది వీధి వ్యాపారులూ ఉన్నారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న 16 మందిలో అఫ్రీన్ బేగం ఒకరు. ఆమె పహాడీ షరీఫ్‌లో ఉంటున్నది. పదో తరగతి పాసైంది. పెళ్లి తర్వాత చదువు ఆగిపోయింది. భర్త సంపాదన కుటుంబ ఖర్చులు, పిల్లల స్కూల్ ఫీజులకే సరిపోతుంది. ఇరుకిరుకు గదిలో ఉంటున్నారు. ఇంటి దగ్గరే టైలరింగ్ పని చేసుకోవడానికి వాళ్లాయన ఒప్పుకొన్నాడు. క్లాసులకూ పంపిస్తున్నాడు. ఇప్పుడామె సంతోషానికి హద్దుల్లేవ్! 'మా బంధువుల్లో ఆడవాళ్లెవరూ సంపాదనా పరులు కాదు. నాతోనే మొదలు. నేను కూడా సంపాదిస్తాను కాబట్టి పిల్లల్ని బాగా చదివించు కుంటా. మంచి ఇల్లు కట్టుకుంటా. నన్ను చూసి మా ఆడబిడ్డ కూడా నేర్చుకోవాలనుకుంటున్నది.

వచ్చే బ్యాచ్‌లో చేరతానని చెప్పింది. మా పిల్లకు టైలర్ పని వచ్చని మా అమ్మ అందరితో సంతోషంగా చెప్పుకొంటున్నది. రేపు నా పిల్లలు కూడా అంతే సంతోషంగా ఉంటారు' అంటూ అఫ్రీన్ బేగం మురిసిపోతున్నది! ఆడవాళ్లూ పని చేస్తే వేడినీళ్లకు చన్నీళ్లు తోడైనట్టు పేదింటి కష్టాలు తీరిపోతాయని మగవాళ్లూ ప్రోత్సహిస్తున్నారు. కారు చీకట్లలో కాంతి రేఖలాంటి 'షీ ఎరా' ప్రభావం మొదలైంది! వేయి మైళ్ల ప్రయాణమైనా ఒక్క అడుగుతో మొదలవుతుందన్నట్టు.. నస్రీన్ బేగం గడప దాటి కుట్టు మెషీన్ మీద కాలుపెట్టింది. 'కుట్టు పని నేర్చుకున్న తర్వాత.. మళ్లీ కాలేజీకి వెళ్తాను. బాగా చదువుకుని డాక్టర్ అవుతా' అంటున్నది. ఇక్కడికి వచ్చినప్పటి నుంచీ జీవితంలో ఎదగాలనిపించిందట. పది పాస్ అయింది. ఆమె అన్నయ్య ఈ మధ్యే దుబాయ్ నుంచి వచ్చాడు. తన సాయంతో కాలేజీకి వెళ్లి చదువుకుంటానని నస్రీన్ చెప్పింది. తొలి బ్యాచ్ కొన్ని జీవితాలను మార్చింది, రెండో బ్యాచ్ కూడా అనేక జీవితాల్లో వెలుగులు నింపింది. ఇక మూడో బ్యాచ్ వంతు. కుట్టుపని, పట్టుదల.. రెండూ ఉంటే ఇక తిరుగేముంది. ఆర్థిక విజయం దిశగా తొలి అడుగే.

# సర్వ విఘ్నోప శాంతమూర్తి!

**‘ఓం గణానాం త్వా గణపతిగ్ం**
**హవామహే కవిం కవీనా ముపమశ్ర వస్తమమ్**
**జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత**
**ఆ నః శృణ్వన్నూతిభిస్సీద సాదనమ్.**
**ఓం మహా గణపతయే నమః.**
**– గణపతి స్తోత్రం**

‘దేవగణాలకు అధిపతివైన గణపతీ! నిన్ను స్తుతిస్తూ ఆహ్వానిస్తున్నాం. మేధావులలో మేధావిగా, ఉన్నతులలో అత్యున్నతమైన వాడివిగా, వేదాలకు ఆద్యునివిగా నిన్ను ఆరాధిస్తున్నాం. మా వినతులను ఆలకించి మమ్ము కటాక్షించ వలసిందిగా ప్రార్థిస్తున్నాం. నీకు నమస్కారం...’

ప్రస్తుత శ్వేత వరాహ కల్పంలో పేర్కొన్న విధంగా వినాయకుని పుట్టుక భాద్రపద శుద్ధ చవితి రోజున జరిగింది. పార్వతీదేవి తను అభ్యంగన స్నానం చేస్తూ, శరీరంపై ఉన్న మట్టితో చేసిన ఆకృతికి ప్రాణం పోసింది. అతనిని ద్వారానికి కాపలా పెట్టడం, అది తెలియక వచ్చిన శంకరుడు, తనను అడ్డగించిన ఆ బాలుని తలను ఖండించడం, తిరిగి పార్వతి ప్రార్థనను అనుసరించి గజముఖాన్ని అమర్చి ప్రాణం పోయడం... వినాయకుని పుట్టుక ఇతివృత్తంగా చెప్పబడింది. అందుకే, భాద్రపద శుద్ధ చవితిని వినాయకుని పుట్టిన రోజుగా జరుపుకుంటున్నాం. అలాగే, భాద్రపద బహుళ చతుర్థిని ఆయనకు గణాధిపత్యం లభించిన రోజుగా జరుపుతున్నాం.

**పుట్టుకలోనే పృథ్వీతత్తం!**

పార్వతీ దేవి శరీరపు మట్టినుండి వినాయకుడు ఆవిర్భవించాడు. ఈ కారణంగా వినాయకుని అర్చన సమయంలో ‘మట్టి విగ్రహాన్ని’ అర్చించడమే ఉత్తమంగా శాస్త్రాలు చెబుతున్నాయి. పార్థివ (మట్టి) గణపతిని పార్వతికూడా శ్రావణ శుద్ధ చతుర్థి నుండి భాద్రపద శుద్ధ చతుర్థి వరకు అర్చించినట్లుగా ‘గణేశ పురాణం’లో పేర్కొన్నది. అంతేకాక, గణపతిది పృథ్వీ తత్త్వం. కాబట్టి, మట్టి విగ్రహాన్నే ఆరాధించాలని పురాణాలు చెపుతున్నాయి. ‘ఆదౌ పూజ్యో గణాధిపః’. ఏ శుభ కార్యం సంకల్పించినా కార్య నిర్వహణలో ఎదురయ్యే విఘ్నాలను తొలగించే వానిగా ముందుగా వినాయకుడిని అర్చిస్తుంటాం. అతడే అగ్రపూజలు అందుకోవడం సంప్రదాయంగా వస్తున్నది. సృష్టి కార్యాన్ని ప్రారంభించే సమయంలో బ్రహ్మ ముందుగా గణపతిని పూజించినట్టు ఋగ్వేదాన్ని ఉదహరిస్తూ చెపుతారు. పురాణాల ప్రకారం విజ్ఞానానికి, తేజస్సుకు ప్రతీకగా గణపతిని చెపుతారు. పంచమ వేదంగా ప్రసిద్ధమైన ‘మహాభారతాన్ని’ వేద వ్యాసుడు చెపుతుండగా గణపతి లిఖించాడని చెప్పబడింది.

**సాక్షాత్ పరబ్రహ్మ స్వరూపం**

గణం అంటే సమూహం. గణాలతో నిండి వున్న ఈ సమస్త విశ్వానికి అధిపతి గణపతి. అలాగే, అహంకారానికి ప్రతీక అయిన ‘ఎలుక‘ను శాసించి వాహనంగా చేసుకున్న గణపతిని, మహా గణపతి, హరిద్రా గణపతి, స్వర్ణ గణపతి, ఉచ్ఛిష్ట గణపతి, సంతాన గణపతి, నవనీత గణపతి అని 6 రూపాల్లో పూజిస్తారు. ‘గణపతి అథర్వ శీర్షం’ ఆయన్ని పరబ్రహ్మగా చెపుతుంది. ‘నమస్తే గణపతయే... నీ ముందు అహంకార రహితమైన నా మనస్సును సమర్పిస్తున్నాను. హే గణపతీ! ఏదైతే సనాతనమో, ఏదైతే ఆది అంత్యాలు లేనిదో, అనిర్వచనీయమో, భావానికీ శబ్దానికీ అతీతమైందో ‘అది‘ నీవే అయి ఉన్నావు. అన్నింటికీ కర్తవు, ధరించే వానివి, లయం చేసుకునే వానివి నీవే. నీవే బ్రహ్మమూ, సత్యానివీ. నీకు నమస్కరిస్తున్నాను. సకల వాక్సంబంధిత శక్తివి, జ్ఞానమూర్తివి, ఆనంద మయునివి నీవే. పరబ్రహ్మం, శాశ్వతమైన వానివి నీవే. ప్రత్యక్ష పరబ్రహ్మవూ నీవే. నీవే జ్ఞానానివి, నీవే విజ్ఞానానివి’ అంటున్నది ‘గణపతి అథర్వ శీర్షోపనిషత్తు’.



ఏకదంతుడు, నాలుగు చేతులలో పాశం, అంకుశం, దంతం (ఇది ఏనుగు దంతం, త్యాగానికి ప్రతీక), అభయ ముద్రను ధరించిన వాడు, ఎలుక వాహనాన్ని కలిగినవాడు, పెద్ద పొట్టను కలిగి వున్నవాడు, చాటల లాంటి చెవులను కలిగిన వాడు, రక్తవర్ణ వస్త్రాలను ధరించినవాడు, ఎర్రనైన సుగంధాలను పులుముకున్న శరీరం కలిగినవాడు, ఎర్రని పుష్పాలతో చక్కగా పూజింపబడేవాడు, భక్త కోటిపై అమితమైన అనుకంప (దయ) కలిగినవాడు ఎవరోకాదు, గణపతియే. ఇంతేకాదు, భగవంతుడైనవాడు, ఈ జగత్తుకు కారణమైనవాడు, అచ్యుతుడు (జారిపోని వాడు), సృష్టి ఆదిలోనే ఆవిర్భూతుడు, ప్రకృతి పురుషులకు కూడా పరమమైనవాడు ఇన్ని రకాలుగా ఎవరైతే ఉన్నాడో... ఆ మహా గణపతిని నిత్యం ఎవరైతే ధ్యానిస్తారో, వారు యోగులలో శ్రేష్ఠులుగా చెప్పబడతారు.

**ధర్మార్థ కామమోక్షాలకు ప్రతీక!**

**శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం**
**ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే?**

తెలుపు స్వచ్ఛతకు, సత్త్వగుణానికి చిహ్నం. ఆకాశమంతటా నిండి వున్నవాడు. సర్వవ్యాపకత కలిగినవాడు. చంద్రుని వంటి లేదా స్వచ్ఛమైన వర్ణం (యశస్సు) కలిగినవాడు, కాలస్వరూపుడు. నాలుగు దిక్కులను భుజాలుగా కలిగినవాడు. అవి శక్తికి నిదర్శనాలు. కాబట్టి, సృష్టిని ధరించి, భరించగలిగిన వాడు గణాధిపతి. నాలుగు భుజాలూ ధర్మార్థ కామమోక్షాలకు ప్రతీక. నిర్మలమైన (సంతుష్టమైన) ముఖం కలవాడు. తనను ధ్యానించడంతోనే అన్ని అడ్డంకులు తొలగిపోతాయి. అతనిని అద్భుత మూర్తిగానే కాక ఆద్యమూ, సర్వవ్యాపితమూ, సర్వజ్ఞానయుతమూ, సర్వశక్తి సమన్వితమూ అయిన అనంత శక్తిని సకల విఘ్నాలు శాంతింపచేయడానికి ప్రార్థించే విధానమిది. ఇది మన సంస్కృతిలోని ఉదాత్తతను తెలుపుతుంది.

**ఆ విజయం వెనుక...**

వినాయకుడు, కుమారస్వామి ఇరువురూ శివపార్వతుల సంతానం. వారిలో ఒకరిని గణాలకు అధిపతిని చేయాలని భావించారు. పిల్లలిరువురూ ఆ పదవి తమకే కావాలని కోరుకున్నారు. అంతర్గతమైన స్పర్ధ వారిమధ్య నెలకొన్నది. అంతర్గత వైరుధ్యాలు, స్పర్ధలు బయటకు రావాలి, వాటిని మూలలలో పరిష్కరించుకోవాలి. దానితో శాంతి అభ్యుదయం కలుగుతుంది. సాధారణంగా తల్లి బలహీనుని ఆదరిస్తుంది. తండ్రి సమర్థుని వైపు చూస్తాడు. పార్వతికి గణపతిలోని లోపాలు తెలుసు కాబట్టి, అతనికి ఈ పదవి రావాలని అనుకున్నది. శివునికి కుమారస్వామి సామర్థ్యం తెలుసు కనుక, అతనికి ఈ పదవిని ఇవ్వాలనుకున్నాడు. ఎవరైనా తమ సత్తా నిరూపించుకొని పొందాల్సిన పదవిని అందుకు విరుద్ధంగా ‘పంచడం’ సమంజసం కాదు. అయాచితంగా వచ్చిన ఏ ఫలితమైనా విలువను పొందదు. స్పర్థతో తమ అర్హతను నిరూపించుకోవడం ద్వారా స్థాయి ఉన్నతీకృతమవుతుంది. శ్రేష్ఠత గుర్తింపును, అంగీకారాన్ని పొందాలి. అందుకే, ఆ ఆదిదంపతులు ఆలోచించారు. వారికి ఒక పరీక్షను పెట్టారు. ముల్లోకాలలో ఉన్న పుణ్యనదులలో మూడుసార్లు స్నానం చేసి ముందుగా ఎవరు వస్తారో వారికే గణాధిపత్యాన్ని ఇస్తామన్నారు. వెంటనే కుమారస్వామి తల్లిదండ్రులకు నమస్కరించి తన నెమలి వాహనంపై తీర్థయాత్రలకు వెళ్ళాడు. వినాయకుడు మాత్రం కండ్లు మూసుకొని ధ్యానించాడు. ఆ స్పురణతో, అంకిత భావంతో, సమర్పణా భావనతో తల్లిదండ్రులకు ముమ్మార్లు భక్తితో ప్రదక్షిణం చేసి సాష్టాంగంగా నమస్కరించాడు. దానితో అతనికి ముల్లోకాలలోని నదులలో స్నానం చేసిన ఫలితం వచ్చింది. అలా గణాధ్యక్షుడయ్యాడు! దీంతో లోకానికి కుమారస్వామి కష్టించి పనిచేసే విధానం, గణపతి బుద్ధి కుశలత, చురుకుదనాలు నిరూపితమైనాయి. ఇవాళ భౌతిక విజయాలకు ఈ రెండూ అవసరమే. అలాగే, ఆధ్యాత్మిక సాధనలో కష్టమైనా సాధన చేయడం తప్పనిసరి. కనుక, అవరోధాలను అన్నింటినీ దూరం చేసుకోవాలి. అందుకు గణపతే శరణ్యం! ఈ పండుగలోని పరమార్థాన్ని, గణపతి తత్తంలోని అంతరార్థాన్ని తెలుసుకొని నిత్య జీవితంలో చురుకుగా ఉండటం, సృజనాత్మకంగా పనిచేయడం, సమర్థతను ప్రదర్శించుకోవడం వంటి వాటివల్ల ఐహిక ఆధ్యాత్మిక మార్గాలలో మనం విజయం సాధించగలుగుతాం. అందుకే, ఎప్పుడూ వచ్చే వినాయక చవితి అయినా, ఎప్పటికపుడు కొత్తగా ఆరాధించడం ద్వారా ఆత్మసంతృప్తిని పొందుతాం.

**సకల విద్యలు, సంపదలు!**

ఐహిక కార్యంలో విజయమైనా, ఆధ్యాత్మిక లక్ష్యం చేరుకోవాలన్నా రెండు ప్రధానాంశాల తోడ్పాటు మనకు కావాలి. ఒకటి బుద్ధి, రెండవది సిద్ధి. విచక్షణ కలిగి, వివేచన చేయగలిగిన ‘బుద్ధి’ని సాధించిన వ్యక్తికి కార్య‘సిద్ధి‘ కలుగుతుంది. ఈ రెంటినీ అనుగ్రహించ గలిగిన దైవమే వినాయకుడు. ఎవరు ఇవ్వగలరు? ఉన్నవాడే ఇవ్వగలుగుతాడు. అందుకే, వినాయకునికి ఇరువురు భార్యలను చూపించారు. వారే బుద్ధి (సరస్వతికి ప్రతీక), సిద్ధి (లక్ష్మికి ప్రతీక). గణేశుడి ఆరాధనవల్ల సాధకునికి కలిగే ప్రయోజనాలు కూడా రెండు. ఒకటి క్షేమం. రెండవది లాభం. ఈ రెంటినే ఆయనకు ఇరువురు కుమారులుగా సూచించారు.

# రాధాకృష్ణుల సేవాభాగ్యం



రాధాకృష్ణులు వేర్వేరు కాదని, శ్రీకృష్ణుని అంతర్గత శక్తియైన ‘హ్లాదినీ శక్తి’ స్వరూపమే ఆమె అని ‘శ్రీ చైతన్య చరితామృతం’ వెల్లడించింది. సుమారు 5,000 సంవత్సరాల కిందట భగవంతుడు భూమ్మీద అవతరించి తన లీలలను ప్రదర్శించినప్పుడు రాధారాణి కూడా ఆవిర్భవించింది. ఒకనాడు వృషభాను మహారాజు యమునా నదీతీరాన స్నానానికి వెళ్లాడు. నదిలో ఒక బంగారు పద్మం తేలియాడుతూ వేయి సూర్యుల కాంతితో ప్రకాశిస్తూ కనిపించింది. వెంటనే నదిలోకి దిగి దాని దగ్గరకు వెళ్లగా, అందులో ఎంతో అందమైన, ప్రకాశవంతమైన ఒక పాపను చూశాడు. ఆ పాపను ఇంటికి తీసుకువచ్చి తన భార్యయైన కీర్తిదకు చూపించగా, ఆమె పరమానందభరితురాలైంది. సంతానం లేని ఆ దంపతులు ఆ పాప ను అల్లారుముద్దుగా పెంచుకోసాగారు. కానీ, ఆ పాప ఎన్ని రోజులైనా కళ్లు తెరువకపోవటంతో వారు చాలా బాధపడ్డారు. నారదముని సలహాతో ఆమె పుట్టినరోజు సంబురాలను ఎంతో ఘనంగా ఏర్పాటుచేశారు. ఆ వేడుకలకు ఆహ్వానం పొందిన నందమహారాజు దంపతులు కూడా కృష్ణబలరాములతో కూడివచ్చారు. అప్పుడు చిన్ని కృష్ణుడు నేల మీద పాకుతూ ఆ ఉయ్యాల దగ్గరికి వెళ్లి రాధారాణిని చూడటంతోనే ఆమె కళ్ళు తెరిచింది. ఆమె తదేకంగా శ్రీ కృష్ణుడినే కొంచెం సేపు చూస్తుండి పోయింది. రాధారాణి కళ్ళు తెరుచుకోవడంతో వృషభాను, కీర్తిద దంపతుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. అక్కడున్న వారంతా అది చూసి ఆనందపరవశులయ్యారు. పద్మపురాణం, పాతాళకాండలో శ్రీమతి రాధారాణి సర్వోన్నత శ్రేష్ఠ స్థానాన్ని గురించిన వివరాలున్నాయి. రాధారాణి శ్రీ కృష్ణునకు అత్యంత ప్రియతమురాలు. ‘రాధాకుండం’ అనే కొలను కూడా అత్యంత ప్రియమైంది. గోపికల్లో రాధయే శ్రీ కృష్ణునకు పరమ ప్రియురాలు. రాధారాణియే శ్రీకృష్ణుని పట్టమహిషి అని కూడా ‘బృహత్ గౌతమీయ తంత్రం’ పేర్కొన్నది. దివ్య దేవతా స్వరూపిణి అయిన రాధారాణి శ్రీకృష్ణుని అర్ధాంగి. లక్ష్ములలో ఆమెయే ప్రధానురాలు. సర్వాకర్షకుడైన భగవానుని ఆకర్షించే సమస్తాకర్షణలూ ఆమెలో ఉన్నాయి. ఆమెయే దేవదేవుని ఆది అంతరంగశక్తి. శ్రీ మద్భాగవతంలో శ్రీ శుక మునీంద్రులవారు ‘రాధ’ అనే నామాన్ని ప్రస్తావించిన వైనం ‘దశమస్కంధం’లో (10.30.28) చూస్తాం. ‘అనయారాధితో నూనం భగవాన్ హరిరీశ్వరః’ అనే ఈ శ్లోకంలోని ‘ఆరాధితః’ అనే మాట రాధారాణిని సూచించేదని శ్రీల విశ్వనాథ చక్రవర్తి ఠాకూరుల వారు తమ భాష్యరచనలో తెలిపారు. శ్రీ కృష్ణుని ఆరాధనకు ప్రతిరూపమే శ్రీమతి రాధారాణి. శ్రీ కృష్ణుని సేవించటంలోనే ఆమె ఎంతో ఆనందాన్ని పొందుతుంది. నిత్యం ఆ దేవదేవుని సేవలో నిమగ్నులై ఉండే లక్ష్మీదేవి, గోపికలకు సైతం రాధారాణియే మూలాధారం. ఈ విషయాన్ని ఆచార్య బలదేవ విద్యాభూషణుల విరచితమైన ‘వేదాంత శ్యమంతకం’ వెల్లడించింది. ‘సమస్త అవతారాల్లో ఏ విధంగా శ్రీకృష్ణుడే స్వయం భగవంతునిగా పరిగణించబడుతాడో, అదేవిధంగా లక్ష్మీదేవి సమస్త అవతారాలకు శ్రీమతి రాధారాణియే ఆదిమూలమై ఉన్నది’ (వేదాంత శ్యమంతక (2.37). కనుక, భక్తిమార్గంలోకి ప్రవేశించిన వారందరికీ రాధారాణి చరణాశ్రయమే సర్వశ్రేయస్కరం. ఆమె కృపలేనిదే శ్రీ కృష్ణుని సమీపించడం అసాధ్యం. అందుకే, భక్తులు ముందుగా రాధారాణి కృపను అర్థిస్తారు. తల్లి అనుగ్రహిస్తే తండ్రి తేలిగ్గా ప్రసన్నుడైనట్లు శ్రీకృష్ణుడు వెంటనే వారిని కరుణిస్తాడు. ‘రాధాకృష్ణుల సేవాభాగ్యాన్ని’ అనుగ్రహించమని ప్రార్థించే సులభమైన మార్గమే ‘హరేకృష్ణ’ మహామంత్రం. ఇందులోని ‘హరే’ అనే నామం సైతం శ్రీకృష్ణుని అంతర్గత శక్తియైన రాధారాణిని సూచిస్తుంది. ‘హరేకృష్ణ’ మంత్రాన్ని నిత్యం జపించడం వల్ల కలి కల్మషాల నుంచి విముక్తులమై, రాధాకృష్ణుల అనుగ్రహాన్ని తప్పక పొందగలం.

# సంసార వృక్షఫలం మోక్షమే!



భగవంతుడు ఈ శరీరాన్ని ఎందుకిచ్చాడనే అసహనంతో ప్రశ్నించేవాళ్లు చాలామంది ఉంటారు. ఈ శరీరం అనేది లేకపోతే ఏ కష్టాలూ ఉండవని వారి తలంపు. అటువంటి వారికి శరీరం విలువ తెలియదనే చెప్పాలి. జన్మలలో మానవజన్మ ఉత్తమమైంది. నిజానికి భగవంతుడు జీవులను ఉద్దేశించి ‘మీకే జన్మ కావాలని’ అడిగితే ఆయనను ‘మానవజన్మ ఇమ్మని’ కోరుతాం. ఆశ్చర్యం ఏమంటే, భగవంతుడు మొదట మానవుడినే సృష్టించినట్లు వేదాది గ్రంథాలు చెబుతున్నాయి. ‘యః ఈశే అస్య ద్విపదః చతుష్పదః (23-3)’ అన్నది యజుర్వేదం. రెండు పాదాలుగల ఉత్తమజన్మ మానవజన్మే. ఆ తర్వాతనే నాలుగు పాదాలు, అంతకంటే ఎక్కువ పాదాలుగల జన్మలు కలిగాయి. జీవకోటికి సుఖదుఃఖాలు అనుభవించడానికే సృష్టి ఉద్దేశితమైంది. మానవ శరీరం సృష్ట్యాదిలో భగవంతుని కరుణతో అయాచితంగా లభించిందే. బుద్ధిమంతులైన మానవులు సృష్టిగతమైన ఈ రహస్యాన్ని తెలుసుకొని వ్యవహరిస్తారు. మానవ శరీరం ఎంతో పుణ్యం చేస్తేగాని లభించదని మనందరికీ తెలుసు. కానీ, మొదట అయాచితంగా భగవంతుడు దాన్ని మనకు ఇచ్చిన విషయమే మన గ్రహింపులోకి రాదు. భగవంతుడే సృష్టికర్త. అతడు యజుర్వేదంలో (స ఓతశ్చ ప్రోతశ్చ విభూః ప్రజాసు. 32-8) చెప్పినట్లు అన్నింటిలోను ఓత ప్రోతమై ఉన్నాడు. ఇక్కడ ‘అన్ని’ అంటే సర్వ పదార్థాలని భావించాలి. మరి, సృష్టికంటే ముందు ‘అతడొక్కడే ఉన్నాడా? అతనిలో ఏమీ లేవా?’ అనే ప్రశ్న కలుగుతుంది. దానికి సమాధానం ‘ఛాందోగ్యోపనిషత్తు’లో ఉంది. ‘సదేవ సౌమ్యేదం అగ్ర ఆసీదేక మేవా ద్వితీయమ్’ (6-2-1). సృష్టికంటే ముందు భగవంతుడు ఒక్కడే ఉన్నాడు. అతడు అద్వితీయుడు అనే విషయం ‘సత్’ పదం వల్ల తెలుస్తున్నది. భగవంతుడు సూక్ష్మ పదార్థాలలోకెల్లా సూక్ష్మమైనవాడు. కనుకనే అంతటా వ్యాపించి ఉన్నాడు. పరమాణువులు సూక్ష్మమైనవి. అవి జ్ఞానం లేనివి. జీవులు వాటికంటే సూక్ష్మమైనవి. అవి జానం కలిగినవి. పరమాణువులకంటే, జీవులకంటేకూడ సూక్ష్మమైనవాడు భగవంతుడు. ‘ముండకోపనిషత్తు’ దీనిని ధ్రువపరుస్తున్నది. ‘సూక్ష్మాచ్చ సూక్ష్మాతరం విభాతి’ (3-1-7). సూక్ష్మమైన ప్రకృతిని నామరూప జగత్తుగా మార్చినవాడు భగవంతుడే. శరీరధారియైన జీవునికే రూపం, నామం లభిస్తాయి. నిజానికి జీవుడు అణువుకంటే సూక్ష్మమైనవాడు కనుక, అతనికి రూపం లేదు. శరీరంలోకి ప్రవేశించేంత వరకు పేరుకూడా లేదు. ఆత్మజ్ఞానం లేకపోవడం వల్ల తానే శరీరంగా భావించినప్పుడు, శరీరసుఖం కోసం కర్మలు చేస్తూ జన్మలు ఎత్తుతుంటాడు మానవుడు. కానీ, ఈ పాంచభౌతికమైన శరీరంలో తాను ఉన్నట్లు, దానికంటే భిన్నమైనట్లు, దాన్ని వదులుకోవడమే శ్రేయస్కరమైనట్లు ఎప్పుడైతే భావిస్తాడో అప్పుడు మానవుడు పురుషార్థాలపట్ల దృష్టి పెడతాడు. ‘శరీరమాద్యం ఖలు ధర్మసాధనమ్’ అనే సూక్తిని ఆకళింపు చేసుకొని ధర్మకార్యాలే తలపెడతాడు. పరోపకార కర్మలకే ప్రాధాన్యమిస్తూ, యథోచితంగా లభించిన సంపదతో జీవితాన్ని కొనసాగిస్తూ, సుఖాలను అనుభవిస్తూ పరమ పురుషార్థమైన మోక్షం వైపు సాగుతాడు. మనం ఎప్పుడైతే నిష్కామబుద్ధితో కర్మలు చేస్తామో అప్పుడే ప్రకృతి బంధనాలనుంచి బయటపడగలుగుతాం. కర్మనే మనల్ని బంధిస్తుంది. అదే తిరిగి మనలను మోక్షం వైపు మళ్లిస్తుంది. ‘కర్మ వై చిత్ర్యాత్ సృష్టి వైచిత్ర్యమ్’ (సాంఖ్యం? 6-46). కర్మ వైచిత్రివల్లే ఈ విచిత్రమైన సృష్టి రచన జరిగింది. ఎప్పుడైతే కర్మబంధనాల నుంచి మనకు విముక్తి లభిస్తుందో, అప్పుడే విశ్రాంతి లభిస్తుంది. నదులు ప్రవహిస్తూ సముద్రాన్ని చేరి నామరూపాలు విడిచి కనిపించకుండా పోయినట్లుగా, జ్ఞానికూడా నామరూపాలను విడిచి, పరాత్పరుడైన భగవంతున్ని చేరుకొంటాడు. ఇది నిష్కామకర్మ యోగం వల్ల మాత్రమే సాధ్యమవుతుంది. అటువంటి యోగి తన యోగాగ్నిలో కర్మలను దగ్ధం చేసుకోగలుగుతాడు. సంసార బంధనాలనుంచి బయటపడి మోక్షస్థితిని చేరుకొంటాడు.



# కైకేయిలో అంత స్వార్థమా?

**రామాయణంలో కైకేయి తన భర్త (దశరథుడు)ను కోరరాని వరాలు కోరడం న్యాయమేనా? తన కొడుకు (భరతుడు) మనసు తెలుసుకోకుండా స్వార్థబుద్ధిని చూపడం ఎంతవరకు ధర్మం?**

రామాయణం ఆత్మ ప్రధాన కావ్యం. రాముడు సాక్షాత్తు శ్రీమహా విష్ణువు. ఈ అప్రమేయ తత్త్వాన్ని మానవులు తెలుసుకునేందుకే ‘కైకేయి పాత్ర’ చక్కగా ఉపయోగపడింది. కైకేయి చేసిన ‘రామ పట్టాభిషేక భంగం’ అనేది పైకి తప్పు వలె కనిపించినా అది లోక శ్రేయస్సుకు జరిగిన మహోపకారంగానే భావించాలి. ఈ విషయం శ్రీరామునికీ తెలుసు కనుకనే చిన్నమ్మను తప్పు పట్టలేదు. ఇంకా, ఎక్కువగానే గౌరవించాడు. మంథరకూడా దేవతలతో ప్రేరేపితమైందే. దీని వెనుక ‘రావణాసుర వధ’ అనే ఒక బృహత్ కార్యం దాగి వుంది. ఇది జరగాలంటే, రాముడు అయోధ్యను విడిచి వెళ్లక తప్పదు. ఇంతేకాదు, దట్టమైన అడవులున్న అయోధ్య పరిసర ప్రాంత ప్రజలు ఆటు క్రూరమృగాలతోనూ, ఇటు రాక్షసులతోనూ పీడింపబడుతూ వున్నారు. ‘దుష్ట శిక్షణ– శిష్ట రక్షణ’కు రామ వనవాసం అనివార్యం. అసలు, ‘కైకేయి వరాలు’ కోరక పోతే రామాయణ కావ్యమే లేదు. అయోధ్య నుండి రాముడు బయటకు వెళ్లడానికి బలమైన కారణంగా ‘కైకేయి ఉదంతాన్ని’ పేర్కొనాలి. ఆమెకూ తెలుసు ‘రాముడు తన తండ్రి మాట కాదనడని’. అందుకే, అలాంటి కోరరాని వరాలనే కోరింది. దాని వెనుక ఒక మాతృహృదయాన్ని చూపించడం గ్రంథకర్త గొప్పతనం. ఎంతమంది చెప్పినా కైకేయి తన పట్టుదల వదలలేదు. ‘నువ్వు వరాన్ని ఇవ్వకుంటే ఆత్మహత్య చేసుకుంటానని’ దశరథుడిని బెదిరించింది కూడా. తల్లిని వారించే శక్తి ఒక్క భరతుడికి మాత్రమే ఉంది. కానీ, ఆ సమయంలో అతను మేనమామల దగ్గర ఉన్నాడు. వరాలు, శాపాలు మానవ ప్రవృత్తికి సంబంధించినవే. అవి అన్నీ కర్మ సిద్ధాంతాన్ని అనుసరించే పుట్టాయన్నదీ గమనార్హం.

సత్యమేవ జయతే

ఆదివారం19 అక్టోబర్ 2025

# బీపీ ఉన్నట్టు ఎలా తెలుస్తుంది..?




ఆరోగ్యవంతులకు రక్తపోటు 120/80కి మించి ఉండరాదు. కానీ, నేడు మధ్య వయసు దాటిన చాలా మందిలో బీపీ ఈ లెవల్స్ కు పైనే ఉంటోంది. అది కొంత కాలానికి హైపర్ టెన్షన్ గా మారుతోంది. జీవన విధానం మారిపోయింది. ఉద్యోగం, ఇంట్లోనూ రకరకాల ఒత్తిళ్ల కారణంగా బీపీ నియంత్రణ దాటుతోంది. రక్తపోటు నియంత్రణలో ఉంచుకోకపోతే ధమనులను దెబ్బతీస్తుంది. శరీరంలోని కీలక అవయవాలపై ప్రభావం చూపెడుతుంది. అందుకే వైద్యుడి సూచనల మేరకు బీపీ నియంత్రణలో ఉంచుకోవడానికి మందులు వాడాల్సి ఉంటుంది. బీపీ ఎంతుంటుందో క్రమం తప్పకుండా పరీక్షించుకోవాల్సి ఉంటుంది.

**ఏందుకు ఈ రక్తపోటు...?**

గుండె నుంచి రక్తాన్ని ధమనులు శరీరంలోని అన్ని భాగాలకు తీసుకెళతాయి. గుండె రక్తాన్ని చాలా ఒత్తిడితో పంప్ చేస్తుంది. దాంతో అది వేగంగా ధమనుల ద్వారా ప్రయాణం చేస్తుంది. ఈ ఒత్తిడినే రక్తపోటు అంటారు. బ్లడ్ ప్రజర్ అందరిలోనూ ఉంటుంది. 120/80కు తక్కువగా ఉన్నంత వరకూ ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బందులు రావు. కానీ ఈ ఒత్తిడి పెరిగిపోతేనే ఎన్నో రకాల సమస్యలు మొదలవుతాయి. 120/80కు మించి 140/90 లోపు ఉంటే దాన్ని ప్రీ హైపర్ టెన్షన్ గా చెబుతారు. అదే 140/90 అంతకంటే ఎక్కువ ఉంటే స్టేజ్ 1 హైపర్ టెన్షన్ (అధిక రక్తపోటు) గా చెబుతారు. 160/100 కంటే ఎక్కువ ఉంటే స్టేజ్ 2 హైపర్ టెన్షన్ గా, అంతకంటే అధికంగా ఉంటే తీవ్ర సమస్యగా పరిగణించాలి. 60 ఏళ్లు దాటిన వారికి 150/90 ఉంటేనే హైపర్ టెన్షన్ ఉన్నట్టు అర్థం చేసుకోవాలి. అదే విధంగా ఈ రక్తపోటు 85/55 వరకు తగ్గినా ఇతరత్రా ఎలాంటి లక్షణాలు లేకుంటే కంగారు పడక్కర్లేదు. తక్కువగా ఉండి కళ్లు తిరుగుతున్నా, తల తిరుగుతున్నా, మూర్ఛిల్లుతున్నా, ఏకాగ్రత లేకపోయినా, కళ్లు బైర్లు కమ్ముతున్నా, వెంటనే వైద్యుడి వద్దకు వెళ్లాలి. హైపర్ టెన్షన్ ఉన్న సమయంలో తలపోటు, తల వెనుక మెడపై భాగంలో బాగా లాగినట్టు ఉండడం, చిరాకు, కోపం తదితర లక్షణాలు కొందరిలో కనిపించవచ్చు. కొంత మందిలో పైకి ఎలాంటి లక్షణాలు కనిపించవు.

**హైపర్ టెన్షన్ ఉంటే వైద్యుడి చెకప్ అవసరం**

హైపర్ టెన్షన్ ఉన్నవారు ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్ ను సంప్రదించాలి. అప్పుడు మీ వైద్య చరిత్ర, ఏవైనా గుండె జబ్బులు ఉన్నాయా, పొగ తాగే అలవాటు ఉందా తదితర సమాచారం తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. కొలెస్ట్రాల్, డయాబెటిస్ ఉందేమోనన్న అనుమానంతో రక్త పరీక్షలకు సిఫారసు చేస్తారు. దీనికితోడు వైద్యులు స్టెతస్కోప్ తో హృదయ స్పందనలను పరిశీలిస్తారు. వేగంగా కొట్టుకుంటుంటే ధమనుల పరిస్థితిని తెలుసుకునేందుకు ఈసీజీ, ఎకో, అల్ట్రాసౌండ్ పరీక్షలను సూచించవచ్చు. దీంతో ముందస్తుగా గుండె సంబంధిత సమస్యల బారిన పడకుండా జాగ్రత్తపడవచ్చు.



**ఇంట్లో బీపీ మానిటర్ ఉంటే సేఫ్**

ప్రీ హైపర్ టెన్షన్ లేదా హైపర్ టెన్షన్ సమస్య ఉంటేనే బీపీ మానిటర్ అవసరం అన్న భావన ఉంటే దాన్ని చెరిపేయండి. ఇంట్లో బీపీ మానిటర్ ఉంటే రక్తపోటు నియంత్రణ తప్పకుండా ముందుగానే కట్టడి చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. 25 ఏళ్ల వయసు దాటిన వారందరూ నెలకోసారి అయినా బీపీ చూసుకోవడం ద్వారా అది నియంత్రణలో ఉన్నదీ, లేనిదీ తెలుస్తుంది. ప్రారంభంలోనే డాక్టర్ ను సంప్రదించి సూచనల మేరకు జీవన విధానాన్ని మార్చుకోవడం ద్వారా హైపర్ టెన్షన్ గా మారకుండా జాగ్రత్త పడవచ్చు.

సిస్టోలిక్ ప్రజర్ 180 నుంచి 200 పాయింట్లు దాటితే వారి శరీర ధర్మాన్ని బట్టి పక్షవాతం బారిన పడే ప్రమాదానికి చేరువ అవుతున్నట్టు గుర్తించాలి. శరీరంలో తీవ్ర సమస్య ఉందని తెలుసుకోవాలి. హైపర్ టెన్షన్ ఉన్నవారు ఉదయం వేళ బీపీ మానిటర్ తో రోజుకు ఒక్కసారి అయినా చెక్ చేసుకోవడం ద్వారా ఈ ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చు. స్ట్రోక్ కు గురయ్యే ప్రమాదం ఉన్నవారికి ఉదయం బీపీ ఎక్కువగా ఉంటుందట. వీలుంటే హైపర్ టెన్షన్ బాధితులు ఉదయం, సాయంత్రం కూడా పరీక్షించుకోవడం క్షేమదాయకం.

**బీపీ మానిటర్లలో రకాలు...**

డిజిటల్, మాన్యువల్ అని రెండు రకాల బీపీ పరీక్షా యంత్రాలు అందు బాటులో ఉన్నాయి. మాన్యువల్ అయితే అందులో పాదరసంతో కూడిన స్కేల్ కు ఓ ఎయిర్ బ్యాగ్ (కఫ్) ను పైపు ద్వారా అనుసంధానించి దాన్ని చేతి భుజం కింద కట్టుకోవాలి. 180 పాయింట్ల వరకు గాలి పంప్ చేసి నిదానంగా విడిచిపెట్టాలి. ఆ తర్వాత చేయి మడత భాగంలో కఫ్ కింద స్టెతస్కోప్ ను ఉంచడం ద్వారా బీపీ ఎంతుందో తెలుసుకోవచ్చు. అదే డిజిటల్ అయితే, ఇంత శ్రమ ఉండదు. చేతి పై భాగంలో కఫ్ కట్టేసి బటన్ నొక్కేస్తే చాలు. దానంతట అదే పౌచ్ లోకి గాలిని పంపిస్తుంది. వెంటనే బీపీ ఎంతుందో మానిటర్ లో అంకెల రూపంలో కనిపిస్తుంది. డిజిటల్ లో కూడా మూడు రకాలు ఉన్నాయి. అప్పర్ ఆర్మ్, రిస్ట్, ఫింగర్ బీపీ మానిటర్లు. అప్పర్ ఆర్మ్ అంటే భుజం కింద చేతికి పై భాగంలో కట్టుకునేది. రిస్ట్ కు కట్టుకుని పరీక్షించుకునే దానిని రిస్ట్ మానిటర్ గా పేర్కొంటారు. వేలుకి కట్టుకునే మానిటర్ ఫింగర్ మానిటర్.

**వైర్ లెస్**

వైర్ లెస్ గా పనిచేసేవి కూడా ఉన్నాయి. కఫ్ ను చేతికి కట్టుకోవాలి. బ్లూటూత్ ద్వారా యాండ్రాయిడ్ లేదా ఐఫోన్ లో బీపీ ఎంతుందో చూసుకోవచ్చు. క్వార్డియో, ఐ హెల్త్ తదితర బ్రాండ్లు ఈ రకం మానిటర్లను విక్రయిస్తున్నాయి. ఇందులో ఐ హెల్త్ మానిటర్ ధర ఫ్లిప్ కార్ట్ లో రూ. 5వేలు.

> సైలెంట్ కిల్లర్. రక్తపోటు (బ్లడ్ ప్రజర్/బీపీ)కి మరోపేరు. బీపీని నియంత్రణలో ఉంచుకోకపోతే అది ఎన్నో సమస్యలకు కారణమవుతుంది. హార్ట్ ఎటాక్, పక్షవాతం, కిడ్నీ ఫెయిల్యూర్ బారిన పడే ప్రమాదం ఉంటుంది. మరి బీపీ నియంత్రణలో ఉందా? లేదా? అన్నది ఎలా తెలుస్తుంది...? బీపీ మానిటర్ ద్వారా క్రమం తప్పకుండా పరీక్షించుకుంటే సరి. అందుకోసం ఆస్పత్రి చుట్టూ తిరగడం కంటే ఓ మంచి బీపీ మానిటర్ ను ఇంట్లో ఉంచుకోవడం ఉపయోగకరం. మరి కొనే ముందు పరిశీలించాల్సిన విషయాలు ఉన్నాయి. అలాగే, బీపీ గురించి చాలా విషయాలు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

**ఫలితాల్లో కచ్చితత్వం**

వైద్యులు నాణ్యమైన, ప్రమాణాలతో కూడిన బీపీ మానిటర్లను ఉపయోగిస్తుంటారు. మరి ఇంట్లో పరీక్షించుకోవడానికి సౌకర్యంతో పాటు ఫలితాల కచ్చితత్వం కూడా అవసరం. డిజిటల్ లో రిస్ట్ మానిటర్లు కంటే హృదయానికి దగ్గరగా చేతికి కట్టే అప్పర్ ఆర్మ్ మానిటర్లలో ఫలితాల కచ్చితత్వం ఎక్కువ.

అమెరికన్ హార్ట్ అసోసియేషన్ కూడా అప్పర్ ఆర్మ్ డిజిటల్ మానిటర్లను మాత్రమే సిఫారసు చేస్తోంది. రిస్ట్, వేలికి ధరించే బీపీ మానిటర్లలో ఫలితాల కచ్చితత్వం తక్కువ కనుక వాటిని సూచించలేదు. ఇక సంప్రదాయ బీపీ మానిటర్ లోనూ ఫలితాలు కచ్చితంగానే ఉంటాయి. డిజిటల్ బీపీ మానిటర్లలో బీపీ ఎక్కువగా ఉంటే రెడ్ కలర్, సాధారణంగా ఉంటే గ్రీన్ కలర్ లో ఫలితాలు కనిపించే సౌకర్యం ఉంది. హైపర్ టెన్షన్ రేంజ్ లో ఉంటే హెచ్చరించే మెషిన్లు కూడా ఉన్నాయి. గతంలో చూసుకున్న రీడింగ్స్ ను భద్రపరిచే సౌలభ్యం కూడా అన్నింటిలో ఉంటోంది. సుమారు 100 నుంచి 200 వరకు రీడింగ్స్ స్టోర్ అయి ఉంటాయి. వైద్యుడు దగ్గరకు వెళ్లినప్పుడు చూపించేందుకు ఈ డేటా ఉపయోగకరంగా ఉంటుంది.

**కఫ్ సైజు**

కఫ్ సైజు చేతికి సరిపోయే విధంగా ఉండాలి. అలాగే సరిగా ధరించాలి. అప్పుడే కచ్చితమైన రీడింగ్ వస్తుంది. పిల్లలకు, పెద్దలకు ఒకే సైజు కఫ్ సరిపోదు. అందుకే వాడే కఫ్ సరిపోకపోతే పెద్దల కోసం మరొకటి కొనుగోలు చేసుకుంటే సరి. కఫ్ లలో స్మాల్, మీడియం, లార్జ్ సైజులు ఉంటాయి. స్మాల్ అంటే 7.1నుంచి 8.7 అంగుళాల మేర కఫ్ పొడవు ఉంటుంది. మీడియంలో 8.8 నుంచి 12,8 అంగుళాలు, లార్జ్ లో 12.8 నుంచి 18 అంగుళాల మేర ఉంటుంది. ఎక్కువ శాతం బీపీ మానిటర్లు మీడియం సైజు కఫ్ తో విక్రయానికి వస్తుంటాయి.

**అడాప్టర్లు ఉన్నవి అయితే బెటర్**

డిజిటల్ మానిటర్లు బ్యాటరీల సాయంతో పనిచేస్తాయి. బ్యాటరీలతోపాటు అడాప్టర్లతో పనిచేసేవి కూడా ఉన్నాయి. అడాప్టర్ అయితే నేరుగా కరెంట్ ప్లగ్ పిన్ కు అనుసంధానించుకుని పరీక్షించుకోవచ్చు.

# గుడ్డెందుకు తినాలి?

**గుడ్డు పోషకాల నిలయం. ఇందులో మాంసకృత్తులు (ప్రోటీన్), అత్యవసరమైన 9 అమైనో ఆమ్లాలు, బి కాంప్లెక్స్ విటమిన్లు, డి విటమిన్, ఖనిజాలు దండిగా ఉంటాయి. గుడ్డు తింటే బరువు పెరుగుతుందని చాలామంది భావిస్తుంటారు. దీనికి కారణం పచ్చసొనలోని కొలెస్ట్రాలే.**



అయితే గుడ్డులో కొలెస్ట్రాల్ స్థాయులు ఎక్కువగా ఉన్నప్పటికీ.. దీంతో రక్తంలో కొలెస్ట్రాల్ మోతాదులు అంత ఎక్కువగా ఏమీ పెరగటం లేదని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందులో కేలరీలు తక్కువ. పైగా చాలాసేపటి వరకు కడుపు నిండిన భావన కలిగిస్తుంది. ఫలితంగా త్వరగా ఆకలి వేయదు. ఇలా ఇది పరోక్షంగా బరువు తగ్గటానికీ తోడ్పడుతుందన్నమాట.

కణాల పనితీరు, వాటి ఎదుగుదల, శక్తిని అందించటంతో పాటు శరీరంలో జరిగే పలు జీవక్రియలకు అవసరమైన పోషకాలు గుడ్డుతో లభిస్తాయి.

దీని పచ్చసొనలోని ఐరన్ మన శరీరం తేలికగా గ్రహించటానికి అనువుగానూ ఉంటుంది.

గుడ్డులోని ల్యూటీన్ అనే యాంటీ ఆక్సిడెంటు కంటి జబ్బుల ముప్పు తగ్గటానికి తోడ్పడుతుంది. వృద్ధాప్యంలో మెదడు ఆరోగ్యంగా ఉండటానికీ ఇది దోహదం చేస్తుంది.

రోజుకు ఒక గుడ్డు తినేవారిలో పక్షవాతం ముప్పు 12 శాతం వరకు తగ్గుతున్నట్టు ఒక పరిశోధనలో వెల్లడైంది.

# పొటాషియం తగ్గితే..



ఖనిజ లవణాల్లో ఒకటైన పొటాషియం మనకు ఎంతగానో తోడ్పడుతుంది. నాడులను, కండరాలను నియంత్రించటం దగ్గర్నుంచి.. ఆహారం జీర్ణం కావటం వరకూ ఎన్నో పనుల్లో పాలు పంచుకుంటుంది. అందుకే పొటాషియం లోపిస్తే కండరాలు పట్టేయటం, గుండె కొట్టుకునే వేగం మారిపోవటం, చర్మం పొడిబారటం, మొటిమలు, అజీర్ణం వంటి సమస్యలెన్నో ముంచుకొస్తాయి. పొట్టుతీయని ధాన్యాలు, మాంసం, చిక్కుళ్లు, పండ్లు, కూరగాయల్లో పొటాషియం దండిగా ఉంటుంది. ముఖ్యంగా అరటిపండు, చిలగడదుంపలతో పుష్కలంగా లభిస్తుంది. అందుకే పండ్లు, కూరగాయలు అంతగా తినకుండా చిప్స్ వంటి చిరుతిళ్లు ఎక్కువగా తినేవారిలో దీని లోపం ఎక్కువగా చూస్తుంటాం.

# బ్యాక్టీరియా 'ఆయుష్షు'!



మన ఆరోగ్యం విషయంలో పేగుల్లోని బ్యాక్టీరియా చాలా కీలక పాత్ర పోషిస్తుంది. సంక్లిష్ట పిండి పదార్థాలను జీర్ణం చేయటం దగ్గర్నుంచి రోగనిరోధకవ్యవస్థకు తర్ఫీదు ఇవ్వటం వరకూ ఎన్నెన్నో పనులు నిర్వర్తిస్తుంది. అంతేనా? ఇది ఆయుష్షు పెరగటానికీ తోడ్పడుతున్నట్టు తాజాగా బయటపడింది. వృద్ధుల ఆరోగ్యం మెరుగ్గా ఉండటానికీ పేగుల్లోని బ్యాక్టీరియాకూ గణనీయమైన సంబంధం కనబడుతుండటమే దీనికి నిదర్శనం. మంచి ఆరోగ్యంగా ఉన్న 90 ఏళ్ల వృద్ధుల్లో కూడా యువ ఆరోగ్యవంతుల పేగుల్లో మాదిరిగానే బ్యాక్టీరియా రకాలు కనబడుతున్నట్టు తేలింది మరి. వృద్ధుల ఆరోగ్యానికి బ్యాక్టీరియా దోహదం చేస్తోందా? ఆరోగ్యవంతుల పేగుల్లో మంచి బ్యాక్టీరియా ఉంటోందా? అనేది స్పష్టంగా తెలియనప్పటికీ.. ఈ రెండింటికీ లంకె ఉండటం మాత్రం నిజమని పరిశోధకులు పేర్కొంటున్నారు. అంటే రక్తనాళాల ఆరోగ్యానికి కొలెస్ట్రాల్ మాదిరిగానే వృద్ధుల ఆరోగ్యానికీ పేగుల బ్యాక్టీరియాను జీవసూచికగా భావించవచ్చన్నమాట. అందువల్ల పెరుగు, పులియబెట్టిన పదార్థాల వంటి ప్రొబయోటిక్స్ తీసుకోవటం మంచిది. ఇవి పేగుల్లో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందటానికి తోడ్పడతాయి. ప్రొబయోటిక్స్ కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తాయి, కొన్నిరకాల క్యాన్సర్ల బారినపడకుండా చూస్తాయి. అందువల్ల ఇవి ఆరోగ్యంగా ఉండటానికి, ఆయుష్షు పెరగటానికి దోహదం చేసే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు.

# ముందస్తు నెలసరికి పాల రక్ష!



కొందరికి కాస్త త్వరగా నెలసరి నిలిచిపోతుంటుంది (మెనోపాజ్). దీంతో ఎముకలు గుల్లబారటం, గుండెజబ్బుల వంటి సమస్యల ముప్పు మరింత పెరుగుతుంది. అయితే క్యాల్షియం, విటమిన్ డి ఎక్కువగా తీసుకోవటం ద్వారా ఇలా త్వరగా మెనోపాజ్ ముంచుకొచ్చే ముప్పును తగ్గించుకోవచ్చని అధ్యయనాలు సూచిస్తున్నాయి. గుర్తించాల్సిన విషయం ఏంటంటే– మాత్రల కన్నా క్యాల్షియం, విటమిన్ డి దండిగా గల ఆహారం తీసుకోవటం మూలంగానే ఈ ఫలితం కనబడుతుండటం. ముఖ్యంగా పాలు, పెరుగు వంటి పాల ఉత్పత్తులతో ఇంకాస్త ఎక్కువ ప్రయోజనం చేకూరటం. పాలు, పెరుగు, మజ్జిగ వంటి వాటితో లభించే విటమిన్లు, కొవ్వులు, హార్మోన్లు (ప్రొజెస్టిరాన్, ఈస్ట్రోజెన్ వంటివి) మాత్రల్లో ఉండకపోవటమే దీనికి కారణమని పరిశోధకులు భావిస్తున్నారు.

# బీమాతో వెళ్లి.. ధీమాగా రండి

**విదేశీ విహారానికి ఖాతాలో డబ్బులు, వాలెట్‌లో క్రెడిట్ కార్డులు ఉంటే సరిపోదు. అనుక్షణం రక్షణనిచ్చే ప్రయాణ బీమా ఉండాలి. క్లయిమ్ చేయాల్సి రాకపోతే మంచిదే! కానీ, అవసరానికి బీమా లేకపోతేనే అసలు సమస్య. ఏ చిక్కులు లేకుండా విహారం చక్కగా సాగాలంటే బీమా ఉండాలి. చాలామంది ప్రయాణ బీమాను తేలికగా తీసుకుంటారు. కానీ, అత్యవసర పరిస్థితిల్లో ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. విదేశాల్లో వైద్యం చాలా ఖరీదు. బీమా తోడుగా ఉంటే తప్ప ఆ ఖర్చులు భరించలేం. అందుకే కొన్ని షెంజన్ దేశాలు ట్రావెల్ ఇన్సూరెన్స్ తప్పనిసరి చేశాయి.**

ఎవరు తీసుకోవచ్చు?
ఆరేళ్ల చిన్నారుల నుంచి 70 ఏళ్ల పెద్దలూ ప్రయాణ బీమా తీసుకోవచ్చు.
బీమాల్లో సిల్వర్, గోల్డ్, ప్లాటినమ్ రకాలు ఉంటాయి. వేటి ప్రత్యేకతలు వాటివి.

పరిశీలించాల్సినవి
ఒకసారికే కాదు అనేకసార్లు ప్రయాణానికీ కవరేజీ లభించే పాలసీలూ ఉంటాయి.
ప్రయాణ బీమా పాలసీల గడువు ఒక రోజు నుంచి రెండేళ్ల వరకు ఉంటుంది.
పర్యటిస్తున్న దేశం, అక్కడ వైద్యానికయ్యే ఖర్చు వివరాలు తెలుసుకొని బీమా చేయాలి. బీమా మొత్తాన్ని బట్టి ప్రీమియం ఉంటుంది.
సాధారణ ప్రయాణ బీమా ప్రీమియం ప్రయాణ ఖర్చులో 5 నుంచి 8 శాతంగా ఉంటుంది. సాహస క్రీడల్లో పాల్గొనే పనైతే.. ప్రత్యేక పాలసీ తీసుకోవాలి. ఇలాంటి బీమాలకు ప్రీమియం కూడా ఎక్కువే.

**ప్రయోజనాలు**
అనారోగ్యంతో ఆస్పత్రి పాలైతే.. చికిత్సకయ్యే ఖర్చంతా బీమా కంపెనీ భరిస్తుంది.
బ్యాగులు, బ్యాంక్ కార్డులు అపహరణకు గురైనా, పోగొట్టుకున్నా పరిహారం ఇస్తుంది.
పాస్‌పోర్ట్ పోతే.. కొత్త/ డూప్లికేట్ పాస్‌పోర్ట్ తీసుకునేందుకు అయ్యే ఖర్చు చెల్లిస్తుంది.
అనివార్య పరిస్థితుల్లో ప్రయాణం వాయిదా పడినా,



విమానాన్ని అందుకోలేకపోయినా.. ఇలాంటి సమయాల్లో హొటల్‌లో బస, భోజనం, మళ్లీ టికెట్ కొనుగోలుకు అవసరమయ్యే డబ్బును బీమా కంపెనీలు అందజేస్తాయి.
పాలసీదారు విదేశాల్లో మరణిస్తే.. మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి అయ్యే ఖర్చులు బీమా సంస్థే భరిస్తుంది.

వీటికి వర్తించవు
ముందస్తు వ్యాధులకు పరిహారాన్ని ఇవ్వవు.
ఉగ్రవాదుల దాడి, భూకంపాలు, ప్రకృతి విపత్తులు కలిగినప్పుడు పరిహారం రాదు.
పాలసీదారు ఆత్మహత్యకు పాల్పడితే పరిహారం లభించదు.
పాలసీ తీసుకునే ముందు వేటికి పరిహారం ఇస్తారు.. వేటికి ఇవ్వరు అనే విషయాలను స్పష్టంగా తెలుసుకోవాలి.

పాలసీ రద్దు
వివరాలు తప్పుగా నమోదు చేయడం, దాచి పెట్టినపుడు.
అంతర్జాతీయ నేరాలకు పాల్పడినపుడు.
క్రూయిజ్ లైనర్స్ బుకింగ్స్ ఆరు నెలల ముందు నుంచే మొదలవుతాయి. తీరా సమయానికి ప్రయాణించే పరిస్థితులు ఉండకపోవచ్చు..
టికెట్లు రద్దు చేస్తే నష్టం తప్పదు. ప్రయాణ బీమా ఉంటే నష్టం పూడ్చుకోవచ్చు.
గతంలో ప్రయాణ బీమాలు దంత వైద్యానికయ్యే ఖర్చులు ఇచ్చేవి కావు. ఇప్పుడు పోటీ పెరగడంతో పలు కంపెనీలు దంత సమస్యలకూ ఇన్సూరెన్స్ అందిస్తున్నాయి.
విదేశీ విహారాల్లోనే కాదు.. స్వదేశీ ప్రయాణాల్లోనూ ప్రయాణ బీమాలు ఉన్నాయి.

# బ్రహ్మాండమాన్ అద్భుత ద్వీపాలు.. ఆహ్లాద తీరాలు

ఒకప్పుడు స్వతంత్ర సమరయోధులు బందీలక్కడ. ఇప్పుడు ప్రకృతి ఆరాధకులంతా బందీలే! సుందర తీరాల్లో కాలం కరిగిపోతుంది. అలల జడిలో మేను పరవశిస్తుంది. పచ్చదనంతో మనసు పులకరిస్తుంది. కొత్త జంటలు.. పాత స్నేహితులు.. విదేశీయులు.. ఎవరైనా ఒకటే! అక్కడ అడుగు పెట్టాక అండమాన్ అందాల్లో అందరూ చిక్కుకుపోవాల్సిందే! ఆ జాబితాలో మీరూ చేరాలనుకుంటున్నారా..? ఈ సుందర ద్వీపాల సమూహం గురించి తెలుసుకోండి. భారతదేశానికి పక్కగా.. బంగాళాఖాతంలో ఉన్న 572 ద్వీపాల సముదాయమే అండమాన్ అండ్ నికోబార్. ఇందులో జనాలు ఉన్న దీవులు సుమారు 32. పర్యాటకులను అలరిస్తున్నవి ఓ తొమ్మిది వరకూ ఉంటాయి. ఈ కేంద్రపాలిత ప్రాంతం మినీ ఇండియాను తలపిస్తుంది. ఎందుకంటే ఇక్కడ తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, బెంగాలీ తదితర భాషలు మాట్లాడేవాళ్లు కనిపిస్తారు. శతాబ్దాల కిందటే కొందరు రాజులు అండమాన్‌ను విడిది కేంద్రంగా మలుచుకున్నారు. చోళులు, మరాఠాలు ఈ దీవుల్లో కార్యకలాపాలు కొనసాగించారు. ఆంగ్లేయులు ఒక అడుగు ముందుకేసి ఈ దీవులను తమకు అనుకూలంగా ఉపయోగించుకున్నారు. స్వతంత్ర సమరయోధులను బందీలు చేసి ఇక్కడికి తరలించేవారు. కాలాపాని జైలు నిర్మించడానికి ముందు.. రాస్, వైపర్ ద్వీపాల్లో బందీలను ఉంచేవారు. పరదేశీయుల పాలనలో భయాందోళనలు కలిగించిన ప్రాంతాలు ఇప్పుడు పర్యాటక కేంద్రాలుగా అలరిస్తున్నాయి.





**ఉదయం.. సాయంత్రం..**
అండమాన్ అనగానే ముందుగా గుర్తొచ్చేది కాలాపాని జైలే! భారత స్వతంత్ర సమరయోధులకు ఈ జైలులోనే కఠిన శిక్షలు విధించేవారు. 1906లో నిర్మించిన ఈ జైలు ఏడు విభాగాలతో నక్షత్రాకారంలో ఉండేది. ప్రస్తుతం మూడు మాత్రమే ఉన్నాయి. మ్యూజియంగా రూపుదిద్దుకున్న సెల్యులార్ జైలులో నాటి చరిత్రను కళ్లముందుంచే ఏర్పాట్లు చేశారు. స్వతంత్ర సమరయోధులను ఉంచిన గదులు, వారికి విధించిన శిక్షలు, ఉరి కొయ్యలు.. ఇలా అన్నీ చూడొచ్చు. ప్రతి రోజూ సాయంత్రం సౌండ్ అండ్ లైట్ షో నిర్వహిస్తున్నారు. జైలు గురించి, అక్కడ శిక్షను అనుభవించిన సమరయోధుల త్యాగాల గురించి వ్యాఖ్యానం సహా లైట్‌షో జరుగుతుంది. ఉదయం కాలాపానిలో కలియ తిరిగిన పర్యాటకులు.. సాయంత్రం ప్రత్యేక షోను తిలకించేందుకు మళ్లీ వస్తుంటారు.

**ఇలా చేరుకోవచ్చు**
విశాఖపట్టణం నుంచి అండమాన్ రాజధాని పోర్ట్‌బ్లెయిర్‌కు నాన్‌స్టాప్ విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. హైదరాబాద్ నుంచి సింగిల్ స్టాప్ సర్వీసులు ఉన్నాయి. చెన్నై నుంచి నాన్‌స్టాప్ సర్వీసులు నడుస్తున్నాయి.
విశాఖపట్టణం, చెన్నై నుంచి పోర్ట్‌బ్లెయిర్‌కు నౌకలు కూడా నడుస్తాయి. అయితే ప్రయాణానికే మూడు, నాలుగు రోజుల సమయం పడుతుంది. అందుకే చాలామంది ప్రయాణికులు విమానయానానికే ఎక్కువ ప్రాధాన్యమిస్తారు.



**కడలి లోతుల్లో..**
సముద్ర క్రీడలకు అండమాన్ పెట్టింది పేరు. సర్ఫింగ్, స్కూబాడైవింగ్, స్నోర్కెలింగ్, బోటింగ్ తదితర క్రీడలు జోరుగా సాగుతాయి. స్కూబా డైవింగ్‌లో శిక్షణ ఇచ్చే సంస్థలూ ఉన్నాయి. పోర్ట్‌బ్లెయిర్, హేవ్‌లాక్ ద్వీపాల్లో జలక్రీడలు ఎక్కువ. స్కూబాడైవింగ్‌కు రూ.3000 నుంచి రూ.5000 వరకు ఛార్జి చేస్తారు. 45 నిమిషాల ప్రత్యేక శిక్షణ తర్వాత సముద్ర గర్భంలోకి తీసుకెళ్తారు. ఇక్కడ ఫిషింగ్ భలేగా ఉంటుంది. పర్యాటకులు సముద్రంలోకి వెళ్లి పట్టిన చేపలను మళ్లీ అందులోనే వదిలేయాలి. సముద్రంలో పది అడుగుల లోతులో నడుస్తూ వెళ్లడం విచిత్రమైన అనుభూతిని కలిగిస్తుంది. పోర్ట్‌బ్లెయిర్, హేవలాక్ తీరాల్లో సీ-వాకింగ్ అవకాశం ఉంది.



**ఏ సంబంధం లేకుండా..**
అండమాన్‌కు వెళ్లిన పర్యాటకులకు మిగతా లోకంతో సంబంధం ఉండదు. కొత్త జంటలకైతే మరీనూ. వానాకాలం మరింత మంచి తరుణం. నిమిషాల వ్యవధిలో మేఘాలు కమ్ముకొస్తాయి. గంటల తరబడి ముసురు పట్టేస్తుంది. చలి గిలిగింతలు పెడుతుంది. ఇవేవీ లెక్క చేయకుండా తీరానికి తరలిపోతారు ప్రేమికులు. అలలొచ్చి పాదముద్రలను తీసుకెళ్లిపోతాయి. ఇక వారి లోకం వారిదే! పరుపుల్లాంటి ఇసుక తిన్నెలపై వాలిపోతారు. నిమిషాలు, గంటలు.. గడిచిపోతుంటాయి. ఊసులు పంచుకోవడానికి ఇంతకన్నా అనువైన చోటు ఏముంటుంది చెప్పండి. అందుకే హనీమూన్ అనగానే ఈ దీవి పేరు వినిపిస్తుంది. అండమాన్ రాజధాని పోర్ట్‌బ్లెయిర్, నీల్ ద్వీపం, హేవ్‌లాక్ ఐలాండ్‌లు ప్రేమయాత్రలకు చిరునామాగా నిలుస్తున్నాయి. భారీ రిసార్ట్‌లు హనీమూన్ జంటల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాయి. టూర్ ఆపరేటర్లు ప్రత్యేక హనీమూన్ ప్యాకేజీలు కూడా నిర్వహిస్తున్నారు.

**సొంతంగా తిరిగేద్దాం**
అండమాన్‌లో ఒక ద్వీపం నుంచి మరో ద్వీపానికి ఫెర్రీలు, బోట్లలో ఎక్కువగా వెళ్తుంటారు. సీప్లేన్‌లోనూ విహరించవచ్చు. హెలికాప్టర్ సౌకర్యమూ ఉంది. అయితే ఇవి ఖర్చుతో కూడుకున్నవి. అందుకే చాలామంది ఫెర్రీలపై ప్రయాణానికే ఓటేస్తారు. దీవుల్లో విహారానికి రిక్షాలు, ట్యాక్సీలు ఉంటాయి. మోటర్‌బైక్‌లు అద్దెకు తీసుకోవచ్చు. వీటి అద్దె రూ.500 నుంచి రూ.1,000 వరకు ఉంటుంది. పోర్ట్‌బ్లెయిర్, నీల్, హేవ్‌లాక్ వంటి ద్వీపాల్లో అద్దెబైక్‌లు లభిస్తాయి.

**సుందర తీరాలు**
అండమాన్ అందమైన తీరాలకు పెట్టింది పేరు. ఒక బీచ్ నుంచి మరో బీచ్‌కు గంటల వ్యవధిలో బోట్లలో వెళ్లిపోవచ్చు. అండమాన్‌లో ప్రధాన బీచ్‌లివి..
భరత్‌పూర్ బీచ్
రాధానగర్ బీచ్
ఎలిఫెంట్ బీచ్
లక్ష్మణ్‌పూర్ బీచ్
కాలాపత్తర్ బీచ్
డిగ్లిపూర్ బీచ్

**ఎన్నెన్నో అద్భుతాలు**
**లైమ్‌స్టోన్ గుహలు :** బరతంగ్ దీవిలో లైమ్‌స్టోన్ గుహలు ప్రత్యేకమైనవి. ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన ఈ గుహల్లో విచిత్రాకృతులు కళాఖండాల్లా కనువిందు చేస్తాయి. పోర్ట్‌బ్లెయిర్ నుంచి స్పీడు బోటులో బరతంగ్ చేరుకోవచ్చు. ఈ ప్రయాణంలో దట్టమైన అడవి, అక్కడ నివసించే జార్వా ఆదివాసీలు కనిపిస్తారు. వారితో మాట్లాడటం, ఫొటోలు తీయడం నిషేధం.
**మెరీనా పార్క్ అక్వేరియం:** పోర్ట్‌బ్లెయిర్‌లోని మెరీనా పార్క్ అద్భుతంగా ఉంటుంది. ఐదు భాగాలున్న పార్క్‌లో భౌగోళిక సమాచారం, పురావస్తు, స్థానిక ప్రజల జీవన విధానం, సముద్ర జీవుల విశేషాలు, అండమాన్-నికోబార్ చరిత్ర గురించి చెబుతారు. భారతీయ నౌకాదళం మెరైన్ పార్క్‌ను నిర్వహిస్తోంది. పోర్ట్‌బ్లెయిర్‌లోనే రాజీవ్‌గాంధీ వాటర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఉంటుంది. ఇందులోని ఆటలు చిన్నారులకు కావాల్సినంత వినోదాన్ని అందిస్తాయి.
**లిటిల్ అండమాన్:** ఈ చిట్టి దీవి సర్ఫింగ్‌కు కేరాఫ్‌గా నిలుస్తోంది.
ఇది పోర్ట్‌బ్లెయిర్‌కు 120 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఇక్కడి బీచ్‌లో ఏనుగుపై విహారం భలేగా ఉంటుంది.

# గ్లౌవ్స్ వేసుకున్నా.. బ్రౌజ్ చేయొచ్చు



చలికాలంలో విహారయాత్రలకు ఎక్కువగానే వెళ్తుంటాం. ఎముకలు కొరికే చలిని తట్టుకోవడానికి ఆపాద మస్తకం రక్షణ కవచాలు ధరిస్తుంటాం! అందులో చేతులకు వేసుకునే గ్లౌవ్స్ కూడా ఉంటాయి. ఇవే పెద్ద చిక్కు తెచ్చిపెడతాయి. గ్లౌవ్స్ ఉన్న చేతులతో చరవాణి తాకేతెరను ఎంత తడిమినా అది తెరుచుకోదు. పోనీ.. ఫోన్ వాడిన ప్రతిసారీ గ్లౌవ్స్ తొలగిద్దామా అంటే అదీ కుదరదు. టచ్ స్క్రీన్ వింటర్ గ్లౌవ్స్ వేసుకుంటే ఈ ఇబ్బందులు ఉండవు. వీటికి ఉండే గ్రిప్‌తో సులువుగా ఫోన్ ఆపరేట్ చేయొచ్చు. ఇంటర్నెట్ బ్రౌజ్ కూడా చేయొచ్చు. వేలిముద్ర లాక్ పెట్టుకుంటే మాత్రం.. గ్లౌవ్స్ తీసేయాల్సిందే! ఆన్‌లైన్ అంగట్లో టచ్ స్క్రీన్ గ్లౌవ్స్ అందుబాటులో ఉన్నాయి. వీటి ధర రూ.500 నుంచి రూ.2,000 వరకూ ఉంది.

# కీటకాలకు షర్ట్‌సర్ట్యూకేట్



విహారమన్నాక ఏ తీరానికో వెళ్లిపోతుంటాం. అడవిలో ఉండిపోతాం. పుణ్యక్షేత్రానికి చేరుకుంటాం. ఎక్కడికి వెళ్లినా.. అంతటా ఎదురయ్యే ఇబ్బంది దోమల బెడద. ఈ షర్ట్ వేసుకుంటే.. దోమలు మీ దగ్గరికి రావు. ఇందులోని ప్రత్యేకమైన ఫ్యాబ్రిక్ దోమలను మీ దరికి రానీయదు. దోమలే కాదు.. ఏ కీటకాలూ దగ్గరకు రావు. ఆన్‌లైన్ మార్కెట్‌లో మస్కిటో రిపెలెంట్ దుస్తుల డిజైన్లు అందుబాటులో ఉన్నాయి. వీటి ధర రూ.2,500 నుంచి మొదలవుతోంది. దుస్తులే కాదు.. మస్కిటో రిపెలెంట్ బాండ్లు, కీచెయిన్లు కూడా లభిస్తున్నాయి. వీటిని దగ్గరుంచుకున్నా.. కీటకాల ఆటలు సాగవిక.

# విహారంలో ఆహారం

విహార యాత్రలో తినే వేళలు.. తినే పదార్థాల విషయంలో నిర్లక్ష్యం చేస్తుంటారు. ఎక్కడపడితే అక్కడ, ఏది పడితే అది తినేస్తుంటారు. దీనివల్ల మీ ప్రయాణం భారంగా మారే ప్రమాదం ఉంది. ఆహారం విషయంలో ఈ సూచనలు పాటిస్తే మీ ప్రయాణం ఆద్యంతం ఆనందంగా సాగిపోతుంది.



- ప్రయాణంలో ఉన్నప్పుడు ప్రతి రెండు గంటలకోసారి తేలికపాటి ఆహారం తీసుకోవాలి. దీనివల్ల జీవక్రియలు సాఫీగా సాగుతాయి.
- అన్ని ప్రదేశాల్లో మనకు నచ్చిన ఆహారం దొరకదు. అందుకే పళ్లు, డ్రైఫ్రూట్స్, చాక్లెట్లు, బిస్కెట్లు దగ్గరుంచుకోవాలి.

సోడా, కూల్‌డ్రింక్స్‌కు సాధ్యమైనంత వరకు దూరంగా ఉండాలి. కొబ్బరి నీళ్లు, పళ్ల రసాలు తాగండి.
తరచూ నీళ్లు తాగుతుండాలి. దీనివల్ల శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటుంది.
ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల జోలికి వెళ్లకపోవడం మంచిది.
ప్రయాణంలో ఫలానా ఆహారమే కావాలంటే కుదరదు. పట్టువిడుపులు ఉండాలి. ఏది తిన్నా.. మితంగా తినడం ఉత్తమమైన మార్గం. మసాలాలు లేని పదార్థాలను ఎంచుకోండి.